మన్యేశమణికర్ణేశౌ ద్వౌకరౌదక్షిణేతరౌ॥
3 కాలేశ్వరకపర్దీశౌ చరణావతినిర్మలౌ।
జ్యేష్ఠేశ్వరోనితంబశ్చ నాభిర్వైమధ్యమేశ్వరః॥
౪ కపర్దోస్యమహాదేవ శిరోభూషాశ్రుతీశ్వరః।
చండేశోహృదయంతస్య ఆత్మావీరేశ్వరఃపరం॥
౫ లింగంతస్యతుకేదార శ్శుక్రంశుక్రేశ్వరంవిదుః।
అన్యానియానిలింగాని పరఃకోటిశతానిచ॥

౬ క్షేత్రాణినఖిలోమాని వపుషాభూషణాన్యపి।
ద్వావేతౌదక్షిణౌహస్తౌ నిత్యనిర్వాణదాహితౌ॥

౭ జంతూనామభయందత్వా పతతాంమోహసాగరే॥

కాశీమృతిమోక్ష ప్రమాణవచనము

కాశీఖండమునందు.

౧ బ్రహ్మజ్ఞానేనముచ్యంతే నాన్యథాజంతవఃక్వచిత్।
బ్రహ్మజ్ఞానంతదేవాహం కాశీసంస్థితిభాగినాం॥
దిశామితారకంప్రాంతే ముచ్యంతేతేనతత్క్షణాత్॥

మత్స్యపురాణమునందు.

౨ ఏకఏవప్రభావోస్తి క్షేత్రస్యాస్యవరాననే।
ఏకేనజన్మనాచేవ మోక్షంప్రాప్స్యంత్యనుత్తమం॥

పద్మపురాణమునందు.

౩ తీర్థాంతరాణిక్షేత్రాణి ముక్తిపుర్యశ్చనారద।
అంతఃకరణసంశుద్ధిం జనయంతివశంసయః॥

౪ వారాణస్యపిదేవర్షే తాద్వక్త్యేవ పరంతుసా।
ప్రకాశయతిబ్రహ్మైక్యం తారకస్యోపదేశతః॥

తారకమనగా ప్రణవమనేయేర్పడినది.

౪ భూమావాజలేంతరిక్షేవా యత్రక్వపిమృతోద్విజ।
బ్రహ్మాత్మైకత్వమాప్నోతి కాశీశక్తిరుదాహృతా॥

౫ సూచ్యగ్రమాత్రమపినాస్తిమమాస్పదేస్మిన్।
స్థానేసురేశ్వరిమృతస్యనయత్రముక్తిః।
భూమౌజలేపియతివాసునిమధ్యతోవా।
సర్వాసుదస్యుపవిభిన్నహతస్యజంతోః॥

కాశీఖండమందు.

౬ అస్యాం మృగనాభిరేణుగంధై రధికాశి ప్రణవోపదేశకాలే।
హృతే సురాణ శ్రమంనరాణాం హారవామార్ధకుచోత్తరీయజాన్యా॥

౭ ఉత్తరం దక్షిణంవాపి అయనంనవిచారయేత్।
సర్వోప్యస్యశుభః కాలో హ్యవిముక్తే మిదేశయః।

౮ కాశీప్రాప్తిరయం యోగః కాశీప్రాప్తిదివంతపః।
కాశీప్రాప్తిరిదం దానం కాశీప్రాప్తిశ్శివైకతా॥

సనత్కుమార సంహితయందు.

౯ రథ్యాంతరే మూత్రపురీషయోర్వా
చండాలవేశ్మన్యథవాస్మశానే।
కృతప్రయత్నో ప్యకృతప్రయత్నో
దేహావసానే లభతేచ మోక్షం॥

చతుర్విధమైన కాశిలో స్థలభేదములవల ముక్తిభేదముగల్గునని
పద్మపురాణమందున్నయట్లున్నను.

౧౦ చతుర్విధేత్ర క్షేత్రేస్మిన్ ప్రమితో గచ్ఛయాతనాం।
సప్రాప్నోతిమునిశ్రేష్టా విశేషోయం బ్రవీమివః॥

౧౧ కాశ్యాం మృతస్తు సాలోక్యం సాక్షాత్ప్రాప్నోతి మానవః।
తతస్సరూపతాం యాతి తతస్సాన్నిధ్య మేవచ।
తతో బ్రహ్మైక్యతాం యాతి నపరావర్తతే పునః॥

౧౨ వారాణస్యాం మృతో జంతుస్సాక్షాత్సామీప్యమశ్నుతే।
తతస్సాన్నిధ్యమాయాతి తతో బ్రహ్మైకతామియాత్॥

౧౩ అవిముక్తే విపన్నస్తు సాక్షాత్సాన్నిధ్యమాప్నుయాత్।
తతశ్చిదానందమయే బ్రహ్మణ్యేక్యం ప్రపద్యతే।

౧౪ అంతర్గేహ విపన్నస్తు సాక్షాద్బ్రహ్మైక్యభాగ్భవేత్।
సలోకతాంచ సారూప్యం సాన్నిధ్యం వాపి సత్తమాః।
కల్పంకల్ప మవాప్నోతి తతో బ్రహ్మైక్యభాగ్భవేత్॥

అని యిట్లు బహుగా నిరూపింపబడియున్నది యిందును గురించి శ్రుతి
వాక్యంబులును పెక్కుగలవుగాని యిది తెలుగుగావున నుదహరించబడలేదు.

కలియుగంబున గంగాతీర్థమేతీర్థమని

కూర్మపురాణమందున్నది.

౧ కృతేసర్వత్రతీర్థాని త్రేతాయాం పుష్కరంపరం।
ద్వాపరేతుకురుక్షేత్రం కలౌగంగైవ కేవలమ్॥

౨ జ్ఞానంకృతేమోక్షహేతుస్త్రేతాయాంతచ్చవైతపః।
ద్వాపరేతేచయజ్ఞాశ్చ కలౌగంగైవ కేవలమ్॥

అన్యోద్దేశకర్తవ్య గంగాదిస్నానవిధి.

౧ మాతరంపితరంజాయాం భ్రాతరంసుహృదంగురుం।
యముద్దిశ్యనిమజ్జేత సోష్టమాంశంలభేతవై॥

ప్రకారాంతరము.

౧ కుశప్రతికృతింకృత్వా తీర్థవారిణిమజ్జయేత్।
మజ్జయేచ్చయముద్దిశ్య సోష్టమాంశంలభేతవై॥

ఇందునుగురించిన పురాణమంత్రము.

౧ కుశోసికుశపుత్రోసి బ్రహ్మణానిర్మితఃపురా
త్వయిస్నాతేసజస్నాతో యస్యేదంగ్రథిబంధనం॥

అహోరాత్ర త్రిరాత్ర నిత్యనివాసఫలములు

స్కాంధపురాణమందు.

౧ అహోరాత్రంస్థిరత్వాభవతిసుకృతీపాపరహితః।
త్రిరాత్రంయస్తిష్ఠేత్సఖలు సుఖిమోక్షైకనిలయః॥
నివాసంయేకుర్యుర్విగతమధికారానుగుణితం।
నతేధర్మాత్మానః పునరపిభవభ్రాంతిసజుషః॥

౨ మాసమేకంవసేద్యస్తుల ఘ్వాహారోజితేంద్రియః।
సమ్యక్తేనవ్రతంచీర్ణం।దివ్యంపాశుపతంమహత్।
మృత్యుభయంతీర్త్వాజన్మ సయాతిపరమాంగతిం॥

౩ బహుకాలముషిత్వాపి నియతేంద్రియమానసః।
యదన్యత్రవిపద్యేత దైవయోగాచ్ఛుచిస్మితే।
సోపిస్వర్గసుఖంభుక్త్వా భూత్వాక్షితిపతీశ్వరః।
పునఃకాశీమవాప్యార్యే విందేన్నిశ్రేయసంపరమ్॥

౪ లతాకాపితరుఃకోపి కాశ్యామైశ్వర్యదంపతీ।
సాచాపర్ణాసచస్థాణుర్దదాతేవాంఛితంఫలమ్॥

౫ యస్తువిశ్వేశ్వరందృష్ట్వా హ్యన్యత్రాపివిద్యతే।
తస్యజన్మాంతరేమోక్షో భవత్యేవనసంశయః॥

౬ అన్యానిముక్తిక్షేత్రాణి కాశీప్రాప్తికరాణిహి।
కాశీంప్రాప్యవిముచ్యంతే నాన్యథాతీర్థకోటిభిః॥

౭ ప్రయాగాదప్యవిముక్తం తీర్థరాజాద్విశిష్యతే।
యథావిముక్తేనిర్వాణం నతథాక్వాప్యసంశయమ్॥

౮ తీర్థానిసర్వాణిపురశ్చసర్వా స్తథాశివస్యాయతనానిషష్టిః।
నద్యోనదాస్సరస్సాగరాశ్చ దేవాస్సవస్త్వామునయశ్చసర్వే।
వసంతికాశ్యాంసతతంస్వశుద్ధయే।
విశ్వేశ్వరస్యాద్భుతముక్తిజన్మనః॥

౯ ప్రసంగతోపియస్యాత్రపథమానందకాననం।
జాతంచేత్రనజాయంతే నేక్షేరక్షపితృకాననం॥

అనియిత్యాదిమహిమలు పెక్కుగలవు.

శ్రీవ్యాసులవారినిధ్యానించి సేవించుటశిష్టాచారమైయున్నది॥
శ్రీకాశీమహారాజావారికోటలోనికి గంగచెంతనున్న పడమరదర్వాజా
సోయిలింగాకారముగానున్న శ్రీవ్యాసమూర్తిపూజింపవలయును.

౧ వ్యాసంవసిష్ఠనప్తారం శక్తేఃపౌత్రమకల్మషమ్।
పరాశరాత్మజంవందే శుకతాతంతపోనిధిమ్॥

౨ వ్యాసాయవిష్ణురూపాయ వ్యాసరూపాయవిష్ణవే
నమోవైబ్రహ్మనిధయేవాసిష్ఠాయనమోనమః॥

3 అచతుర్వదనోబ్రహ్మా ద్విబాహురపరోహరిః।
అఫాలలోచనశ్శంభుర్భగవాన్బాదరాయణః॥

ఇటుల ధ్యానింపవలయును.

శ్రీకాశీలోనిగంగయు శివనిర్మాల్యము। భస్మము మృత్తిక బిల్వము శివ। ఇతరదేశములకు తీసుకునిపోగూడదని పెద్దలచే। ప్రసిద్ధిగను చెప్పబడినది॥

తురుష్కులు వగ్గురాకొందరుతప్ప । తక్కినయావద్వర్ణముల వారు శ్రీవిశ్వేశ్వర । కేదారేశ్వరాదిలింగములనుస్పృశించి । యభిషేకించి పూజింపుచుందురు॥

బ్రహ్మవైవర్తపురాణమందున్న ప్రమాణవచనము.

శ్లో॥ బ్రహ్మేశ మహాతేజా మణికర్ణికాయాం।
స్నాత్వా సమారాధయతస్స్వమేవ।
అస్పృశ్యసంస్పర్శవిశోధనాయ।
కలీనరాణాం కృపయాహితాయ॥

ఇదిగాక.

శ్లో॥ స్నాపయిత్వావిధానేన యోలింగస్నపనోదకం।
త్రిఃపిబేత్త్రివిధంపాపం తస్యేహాసునశ్యతి॥
అనికాశీఖండములోనున్నది.

గావున శ్రీవిశ్వేశ్వరాభిషేకగంగాతీర్థము ముమ్మారు గ్రోలినయడల కాయిక వాచిక। మానసిక దోషశాంతియగునని నిమ్మశిష్టులు సైతము । మెల్ల నేగావింపుచుందురు॥

మఱియును

శ్లో॥ శ్రుత్వైతత్తు్స్వతమరుజం హిసార్వభౌమం।
భౌమాహేడినదయితే షటీ ప్రయాతే।
వస్వబ్ధి గ్రహశశిభిః ప్రమాణవర్షె।
విశ్వేశోన్నృపథనిభిస్సమర్చితోభూత్॥

అని శ్రీవిశ్వేశ్వరాలయబహిర్ద్వారవామభిత్తికయందు। శిలాక్షరములుగా వ్రాయబడియున్న శ్లోకము। కరీటాబ్ది కాలము నెఱింగింపుచున్నది॥

శ్లో॥ వస్వైదహేమలంబ్యాఖ్యే మాసేశ్రీమతికార్తికే।
శుక్లపక్షేచతుర్దశ్యా మరుణాభ్యుదయం ప్రతి।

మహాదేవతిథౌ బ్రాహ్మే ముహూర్తే మణికర్ణికే।
నివాసస్థానతో భృత్య సార్ధంపశ్వగణేశ్వరః।
స్నాత్వా విశ్వేశ్వరో దేవ్యా విశ్వేశ్వరమపూజయత్।
తతః ప్రభాతే విమలే స్నాత్వా పూజాంమహాద్భుతాం।
దండపాణేమహాధామ్ని వనేసిక్తకృపారణః॥

అనిసనత్కుమార సంహితయందున్న శ్లోకములను బట్టిచూచినచో విక్రమశకము తెలియదుగాని హేమలంబి సంవత్సర కార్తీకశు౧౮ సోమవారమునాడు శ్రీవిశ్వేశ్వరప్రతిష్ఠజరిగినట్టికనంబడుచున్నది కాబట్టియే ప్రతికార్తీకను ౧౮ కని. శివరాత్రియందువలెనే విశేషోత్సవములుజరుగుచుండును॥

పాల్గుణశు ౧౧ కి మహాపూజయనియొకవిశేషోత్సవము జరుగునువేన వేలప్రజమేళా గూడుదురునాడు విశ్వేశ్వరునకునవరత్నభ చితకవచముపంచ ముఖములు కోటిరూపాయీలవిలువగలకిరీటము అలంకరించిసన్నిధియందువిశేషాభరణములుంచెదరు॥

శ్లో॥ విప్రైశ్చస్థాపితః కాశ్యాం త్రైలోక్యేస్థాపితంభవేత్।
త్రైలోక్యేస్థాపితేవిప్రాః ప్రీయేహంసచరాచరః॥
తస్మాత్కించిద్యథాశక్త్యా కుర్యాద్విప్రోయథావసేత్।
క్షేత్రేకృతానాంపాపానాం ప్రాయశ్చిత్తమిదంస్మృతం॥

అని బ్రహ్మవైవర్త పురాణమందును.

శ్లో॥ శివాయతనలక్షాణి విష్ణోరాయతనానిచ।
కృతానితేనవిప్రేంద్రా స్థాపితోబ్రాహ్మణోయది
వర్షాశనంతుయోదద్యా త్కాశ్యాంసీదత్కుటుంబినే।
యావంత్యబ్దానితావంతి యుగానిదివమోదితే॥

అనికాశీరహస్యమందును.

శ్లో॥ వస్తుఃకోటిగుణంపుణ్యం కాశ్యాంవాసయితుర్ధ్రువం।
ఆత్మానంతారయేద్యస్తు తాదావాసయితాయతః॥

అని సనత్కుమార సంహితయందును.

శ్లో॥ బ్రాహ్మణంతు క్షత్రియంవాపి వైశ్యంశూద్రమధాపివా।
యంవాకంవాపివాబ్రహ్మన్ శివభక్తిపరాయణం।
యోగక్షేమావదేశాద్యైర్వాసయేదతియత్నతః।
యావత్సవసతేతత్ర తావత్తత్ఫలమశ్నువే॥

అని కాశీదర్పణ గ్రంథమందును.

ఉన్నదిగావున నేకొందరు పుణ్యశీలురు ముముక్షువులైనవారికి। తగినజీవనముగలిగించి శ్రీకాశిలోనివసింపజేయుచున్నవారు॥

ఇదిగాక॥ జీర్ణోద్ధారము శివలింగాదిప్రతిష్ఠ శ్రీకాశిలో జేయువారిసుకృతమింతంతయని చెప్పనలవికాదు॥

పిపీలకాదిసమస్తప్రాణులకు శ్రీకాశిలో ప్రాణోత్క్రమణవేళను శ్రీవిశ్వేశ్వరుడు కుడిచెవిలో తారకోపదేశంబొనర్చుననియు అట్టియేప్రాణియును ముక్తినొందుననియు శ్రుతిస్మృతీతిహాసపురాణాదులయందున్నది నప్రమాణాములతో ఇందునుగురించి శ్రీసురేశ్వరాచార్యులవారు శ్రీకాశీమృతిమోక్షనిర్ణయపత్రికనువ్రాశియుండిరి వలయువారలందేచూచిసంతసించెదరు॥

౧ సానందమానందవనేవసంతమానందకందంహతపాపబృందమ్।
వారాణసీనాదమనాథనాథంశ్రీవిశ్వనాదం సరణంప్రపద్యే॥


౨ ఆత్మాత్వంగిరిజామతిఃసహచరాఃప్రాణాఃశరీరంగృహం।
పూజాతేవిషయోపభోగరచనానిద్రాసమాధిస్థితిః।
సంచారఃపదయోఃప్రదక్షిణవిధిఃస్తోత్రాణిసర్వాగిరోయద్య।
త్కర్మకరోమితత్తదఖిలంశంభోతవారాధనమ్॥

3 కరచరణకృతంవాకాయజంకర్మజంవాశ్రవణన।
యనజంవామానసంవా పరాధమ్।
విహితమవిహితంవాసర్వమేతత్క్షమస్వజయ।
జయకరుణాబ్ధేశ్రీమహాదేవశంభో॥

౧ క్షత్రత్రాణకరీమహా భయకరీమాతాకృపాసాగరీ।
సాక్షాన్మోక్షకరీసదాశివకరీవిశ్వేశ్వరశ్రీధరీ।
దక్షాక్రందకరీనిరామయకరీకాశీపురాధీశ్వరీభిక్షాందేహి।
కృపావలంబనకరీమాతాన్నపూర్ణేశ్వరీ॥

కాశీ క్షేత్ర మహిమ

సంపూర్ణం.



శ్రీగయా గదాధరమహాక్షేత్రము.

గయాఫల్గునీనదికిపశ్చిమతీరమందున్నది సదరునదిఅంతర్వాహినియైయున్నది శ్రీరాములవారుగయకువచ్చినప్పుడు ఋతుమతియైనసీతాదేవిఫల్గునీతీరమందుకూర్చుండి యిసుకయుండలుజేసిపిండ ప్రాయముగానుంచినందున క్షేత్రప్రభావముచేత దశరథాదిపితృదేవతలకుతృప్తియైపిండదానముచేయునప్పుడు నాటిసదాచారమునుబట్టిదశరథుడుప్రత్యక్షముకాకుండెనట కారణమేమని శ్రీరాములుచింతించిప్రార్థింపగా యిసుకపిండములతోదశరథుడుప్రత్యక్షమయ్యెనని అందుకుశ్రీరాములువిచారించి యీపనియపరిష్కృతముగా జరిగెననసీతనడుగగానే నెరుంగననిసీతయనెనట తర్వాతఫల్గునియొద్దకువచ్చి సీతయిసుకపిండములు పెట్టినావేదా నిజముచెప్పమని శ్రీరాములడుగగా ఫల్గుని జరిగినదిరుజువుపడెనట అప్పుడు శ్రీరాములుక్షమాపణపూర్వకముగా ప్రార్థింపగా దశరథుడుశ్రీరామదత్తపిండములు ప్రత్యక్షముగా స్వీకరించితృప్తిజెందెనట ఇప్పటికిఫల్గునీపూర్వతీరమందుసీతావిగ్రహంబును సికతాపిండయుక్తమైనదశరథహస్తంబునుతగుపాటిమందిరములోనున్నవి॥

నీవుస్త్రీప్రాయుండియును స్త్రీమర్మమునుదాచకబయటపెట్టితివిగనుక అంతర్వాహినికాదువుగాకయనిసీతాదేవి శపింపగాసదరుఫల్గుని నదినాటబట్టి అంతర్వాహినియయ్యెనని॥

అంతర్వాహినియనగా వృకేసుగదిబ్బగానేయుండిలోవునుంచినీరు ప్రవహింపుచుండును వర్షాకాలములోవర్షములయొక్కయ తర్క్షాపకర్షములను బట్టితత్తృత్యముగా[illegible] దినములే ప్రవహింపుచుండును దీనికి పెక్కుఘట్టములు న్నవిగాని యతుచారముగానున్నందునను వానివినియోగములేనందునను పేళ్లు వ్రాయలేదు॥

యాత్రికులుతమశక్తిననుసరించియీగయయందు అష్టగయాలు పంచగయలు ఏకోద్దిష్టము చటకముమాత్రృగయ జరిగింపుచుందురు ఇన్నిటిలోనూ శ్రీవిష్ణుపాదముముఖ్యతమమైయున్నది అదిగొప్పమందిరములో చదరమైనకుండములో నునువుగా మూరెడుపొడవుగాకుడిపాదమునున్నది దీనినే శ్రీవిష్ణుపాదమందురు దీనిమీదపిండముగడనిదినము నేటివరకువుండలేదట ఈగుడియావరణమంతయుగయునిశిరస్సనిచెప్పుదురు భూమికన్న రెండునిల్వులుయెత్తుగానున్నది శ్రీవిష్ణుపాదమున్నగుడియొక్కసన్నిది మంటపములో ప్రాగ్దక్షిణాంతరాళకోణమందుఈశానాద్యష్టాదశపాదములున్నవి అవి శ్రీవిష్ణుపాదమువలె స్ఫుటముగా కనంబడలేదు ఎరిగినవారుగురుతులుకనపరచివానిపైని పిండదానముచేయింపుచుందురు॥

౧ ఈశానపాదము
౨ విష్ణుపాదము
౩ బ్రహ్మపాదము
౪ కుమారస్వామిపాదము
౫ త్రేతాగ్నిపాదములుమూడు
౬ సూర్యపాదము
౭ చంద్రపాదము
౮ గణపతిపాదము
౯ క్రౌంచపాదము
౧౦ ఇంద్రపాదము
౧౧ దధిపాదము
౧౨ కణ్వపాదము
౧౩ మతంగపాదము
౧౪ సభ్యాపసభ్యపాదము
౧౫ అగస్త్యపాదము
౧౬ కశ్యపపాదము

అనియెడుపేళ్ళుగలయీయష్టాదశపాదములు గయునిశిరస్సునందుండిన కారణము గయామహాత్మ్యాదిగ్రంథములవలననే తెలిసికొనవలయును॥

ఆర్యావర్తాంతర్గతమగధదేశే చంపకారణ్యే । మధువనే కోలాహల పర్వతే। గయాగదాధరక్షేత్రే విక్రమశకే। బౌద్ధావతారే స్త్రీం శత్కోటిదేవతా। బ్రాహ్మణహరిహరగురుచరణసన్నిధౌ।

అనియచ్చట సంకల్పముచెప్పుచున్నారు॥

అక్షవటశ్రాద్ధానంతరమందు కామాద్యరిషడ్వర్గమునైను అందొక దానినైనను తత్ప్రతిగాస్వాభీష్టపదార్థములలో- శాక-ఫలములను- రెంటినైన నువిడిచిపెట్టుము: గయావళీలుచెప్పుదురు యాత్రికులుతమయిష్టానుసారముజరి గింపుచుందురు గయకుపడమరగామయిలు దూరములో అక్షయవటమున్నది దీని క్రిందపిండదానముచేయించి-గయావళీలు-సుఫలమిత్తురు-పితురుప్రీతికై వీరిని సం తసింపజేయుదురు॥

అష్టగయలు వివరములు.

౧ ఫల్గునీశ్రాద్ధము

౨ ప్రేతపర్వతమందుశ్రాద్ధము ౪ మైళ్లదూరములోనున్నది

౩ రామపర్వతమునందు డిటో డిటో

౪ ధర్మారణ్యములో ౩ మైళ్లు దక్షిణదిక్కుగా

౫ బౌద్ధగయలో ౫ మైళ్లు దక్షిణదిక్కుగా

౬ అష్టాదశపాదము ౧౮ పిడతలతోవండి అచ్చటచ్చటపిండ దానముచేయవలెను

౭ విష్ణుపాదముపైనిపిండములుపెట్టుట

౮ అక్షయవటముక్రిందను

విష్ణుపాదమున్నమందిరమునకీశాన్యముగా శ్రీగదాధరస్వామివారిమం దిరమున్నది దానికిపడమరగావిష్ణుపాదమునకు బోవుత్రోవలో శిలారూపమైనగ దయున్నది ఈగదకునైరుతిగాగాయత్రీపర్వతమున్నది దానిశిఖరమందుగా యత్రీదేవినిదర్శించి ౧౦ వమార్లు గాయత్రీమంత్రమును జపించిననుపురశ్చర ణతుల్యమగును సహస్రముగానిలక్షగాని అక్షరలక్షగానిజపించినవారిఫలముచె ప్పనలవికాదు॥

శ్లో॥ కీకటేషుగయాపుణ్యా నదీపుణ్యాపునఃపునా। అనివాయుపురాణము లో జెప్పినచొప్పున- కీటకదేశములయందు-గయపుణ్యస్థలమనియు పునఃపునానది పుణ్యస్వరూపిణియనియు ప్రసిద్ధిగనున్నగయకు ౪ మైళ్లదూరములోనున్నపు నఃపునానదియొద్ద- తీర్థక్షౌరముచేయించుకొని- దీక్షవహించి-గయకుబోవుట యాచారమైయున్నది గయాక్షేత్రమునకుయిదియూది॥

అక్షవటశ్రాద్ధానంతర మందుకామాద్యరి షడ్వర్గములనైనను అందొక దానినైనను తత్ప్రతిగా స్వాభీష్టపదార్థములలో- శాక-ఫలములను-రెంటినైన నువిడిచిపెట్టుమని గయావళీలు చెప్పుదురు యాత్రికులుతమయిష్టానుసారముజరిగింపుచుందురు గయకుపడమరగా మయిలుదూరములో అక్షయవటమున్నది దీని క్రిందపిండదానముచేయించి-గయావళీలు-సుఫలమిత్తురు-పితురుప్రీతికై పీరిసి సంతసింపజేయుదురు॥

అష్టగయలు వివరములు.

౧	ఫల్గునీశ్రాద్ధము		
౨	ప్రేతపర్వతమందుశ్రాద్ధము	౪	మైళ్లదూరములోనున్నది
3	రామపర్వతమునందు	డిటో	డిటో
౪	ధర్మారణ్యములో	3	మైల్లు దక్షిణదిక్కుగా
౫	బౌద్ధగయలో	౫	మైల్లు దక్షిణదిక్కుగా
౬	అష్టాదశపాదము	౧౮	పిడతలతో వండి అచ్చటచ్చటపిండ దానముచేయవలెను
౭	విష్ణుపాదముపైనిపిండములుపెట్టుట		
౮	అక్షయవటముక్రిందను		

విష్ణుపాదమున్నమందిరమునకీశాన్యముగా శ్రీగదాధరస్వామివారిమందిరమున్నది దానికిపడమరగావిష్ణుపాదమునకు బోవుత్రోవలో శిలారూపమైనగదయున్నది ఈగదకునైరుతిగాగాయత్రీపర్వతమున్నది దానిశిఖరమందున్నగాయత్రీదేవినిదర్శించి ౧౦ వమార్లు గాయత్రీమంత్రమును జపించినను పునశ్చరణతుల్యమగును సహస్రముగానిలక్షగాని అక్షరలక్షగానిజపించినవారిఫలముచెప్పనలవికాదు॥

శ్లో॥ కీకటేషుగయాపుణ్యా నదీపుణ్యాపునఃపునా। అనివాయుపురాణములో జెప్పినచొప్పున- కీటకదేశములయందు-గయపుణ్యస్థలమనియు పునఃపునానదిపుణ్యస్వరూపిణియనియు ప్రసిద్ధిగనున్నగయకు ౪ మైల్లదూరములోనున్నపునఃపునానదియొద్ద- తీర్థక్షౌరముచేయించుకొని- దీక్షవహించి-గయకుబోవుటయాచారమైయున్నది గయాక్షేత్రమునకుయిదిహూది॥

శ్లో॥ శృతిప్రమాణంస్మృతయఃప్రమాణంపురాణమప్యత్రపరంప్రమాణమ్।
యత్రాస్తిగంగాయమునాప్రమాణాసతీర్థరాజోజయతిప్రయాగః॥

ఇత్యాదిమహిమాస్పదంబగు ప్రయాగ అలహాబాదుకు 3 మైళ్ళదూరమందు తూర్పుగా శ్రీగంగాపశ్చిమమున ధారాగంజనెడు పేరుగలిగియున్నది యిందరికోటలోనే భోజమహరాజుండెననియు నాటిధారాపట్టమే యిదియనియు చెప్పిరి భూమికిసమముగానుండు నొకచోటనుండి గంగాపుత్రసహితముగా కొన్నిమెట్లుదిగి దీపపుకాంతిని ౧౦ బారలుదూరము తూర్పుగాపోయిచూడగా నచ్చట రెండునిల్వులఃపొడువుగల యొకపురాతన వటవృక్షము శిఖరముకొట్టివేయబడి మొరడువలెనున్నది ఇదే యక్షయావటవని చెప్పుదురు దీనిచుట్టును శిలావిగ్రహములుగలవు అవి దేవతలనియు ఋషులనియుంజెప్పి గంగాపుత్రులు యాచించెదరు యథాశక్తిగా సమర్పించి ప్రదక్షిణపూర్వకముగాపోవుట యాచారమైయున్నది.

త్రి వే ణీ వృ త్తాం త ము.

బదరీనారాయణ మహాక్షేత్రమునకు వాయవ్యమందున్న హిమవత్పర్వత శాఖలలో జనించి వసుధారయనుపేరుగా ప్రాగాహ్వానిమై కొంతవరకు ప్రవహించుచువచ్చి చీనాదేశపురస్తాను పడమరగా దేవప్రయాగయనుచోట బ్రహ్మసరోజనిత హిమవత్పర్వతాగత సరస్వతీనదితో సంగమించి బ్రహ్మకపాలమునకు తూర్పుగావచ్చినదిమొదలు అలకనందయనెడు పేరుగలిగి హరిద్వారములో కనఖలమన్న ప్రసిద్ధిగన్న త్రిలోకపావనినైన శ్రీగంగానది భగీరథప్రార్థనవలన సుప్రసన్నుడై శ్రీజగదీశ్వరుడు తన జటాజూటమునుండి యిచ్చిన బిందుమాత్రమైన గంగ బదరీకేదారములో గంగోత్తరియను చోటనుత్పన్నమై ప్రవహించుచువచ్చి కలసినదిమొదలు భాగీరథీయను పేరుగలిగి హస్తినాపురంబైన పాతఢిల్లీనొరసి క్రమక్రమముగా సదరుప్రయాగ కోటకు ప్రాగ్భాగమందు ప్రవహించుచుంబోయి మీజాపూరుమీదుగా శ్రీకాశీక్షేత్రములో నుత్తరవాహినినై కలికాతాపైని సముద్రములోకలిసినది.

శ్రీయమునానదియు గంగోత్తరికి పశ్చిమవాయవ్యముగా కళిందగిరి నుండి యమునోత్తరియనుచోట నుదయించి యింద్రప్రస్థపురంబైన కొత్తఢిల్లీ గోవర్ధనము బృందావనము మధుర గోకులము ఆగరా మొదలైనవానినొరసి యీప్రయాగ కోటయొక్క దక్షిణప్రాకారమునొరసి ప్రవహించుచు

భాగీరథితో సంగమించినది.

ఇట్లుగంగాయమునా సరస్వతులు మూడునుకలిసినందున దీనిని త్రివేణియందురు సదరు త్రివేణిమహిమ ప్రయాగమహాత్మ్యాది గ్రంథములయందు విశేషించిచెప్పబడియున్నది ఇదిగాక కోటకట్టకుమునుపు పైనుదహరింపబడిన యక్షయవటశాఖలు త్రివేణీలోకి వ్యాపించుచుండగా భక్తులైనవారెవ్వరైన నొకటికోరుకొని యక్షయవటశాఖలమీదనుండి త్రివేణిలోకి దుమికి ప్రాణత్యాగముగావించి యవ్వవహాతోత్తరజన్మమందే వాంఛితసిద్ధినిబొందుదురని క్షేత్రమహాత్మ్యము లోకప్రసిద్ధులనువిని యెవ్వరో ముగ్గురు పడవుచుజవ్వనుల వ్వటశాఖనెక్కి మహారాజుతనకు భర్తగావలయునని యొకతెయు విద్యారసికుడుభర్తగావలయునని యొకతెయుమహాకవిభర్తగావలయునని యొకతెయు సంకల్పించి త్రివేణిలోనికిదుమికి మృతిబొందుటజూచి తదుత్తరక్షణమందే త్తుదకర్మసేయుచున్న యొకమంగలి తనపొదినమ్మఱ్ఱిబొఱ్ఱలో భద్రపరచి యీ భద్రగజయానలు ముగ్గురికిని నేనుభర్తనుగావలయునని సంకల్పించి తాను నయ్యక్షయవటశాఖనెక్కి త్రివేణిలోపడి మృతుండై భోజమహారాజై పుట్టెననియు వారుముగ్గురు తనకు భార్యలైరనియు భోజ కాళిదాస సంవాదంబులో నీమంగలిగుణముమానవని కాళిదాసు యెకసక్కెముశాయగా భోజుడునవ్వి కాళిదాసుయొక్క సర్వజ్ఞత్వమును శ్లాఘించి తాను పూర్వజన్మమందు మఱ్ఱిబొఱ్ఱలో దాచిపెట్టినపొదిని చూపించి వేశ్యలయొక్కయు తనయొక్కయు పూర్వజన్మసంకల్పమును త్రివేణీమహిమయు నుగ్గడించి సంతసించిరన్న ప్రసిద్ధినిబట్టియో మరియేహేతువునుబట్టియో యిటీవలస యక్షయవటము నిర్వటపముగాకొట్టి మొరడుచేసినారని కొందరుచెప్పిరి.

ఇట్టి త్రివేణీతీరమందు పెక్కండ్రు గంగాపుత్రులు చిత్రవిచిత్రములైన జండాలతో పైనిచప్పరములుగట్టియున్న బల్లలపైనివసించి యాత్రికుల చేత త్రివేణిపూజయు సువాసినీ స్త్రీలచేత వేణీసమర్పణంబును మొదలయిన తీర్థవిహితకృత్యంబులు చేయించుచుందురు (ప్రయాగేముండనంకార్యం) అను వచనమునుబట్టి సదాచారముగా నిచ్చటజరుగుచున్నది సువాసినీస్త్రీలలో కొంచపురోజులలో విధవలుకాబోవువ్వారు సమర్పించిన వేణి త్రివేణిలో మునగక తేలిపోవునట మాఘమకరమునకు పుష్కరమునకు పెక్కుజన మిక్కుటికివచ్చుచుందురు.

అక్షవటశ్రాద్ధానంతర మందు కామాద్యరిషడ్వర్గమునైనను అందొక దానినైనను తత్ప్రతిగా స్వాభీష్టపదార్థములలో- శాక-ఫలములను- రెంటినైనను విడిచిపెట్టుమని గయావళీలు చెప్పుదురు యాత్రికులు తమయిష్టానుసారము జరిగింపుచుందురు గయకు పడమరగా మయిలు దూరములో అక్షయవటమున్నది దీని క్రిందపిండదానము చేయించి-గయావళీలు-సుఫలమిత్తురు-పితురుప్రీతికై వీరికి సంతసింపజేయుదురు॥

అష్టగయలు వివరములు.

౧	ఫల్గునీశ్రాద్ధము		
౨	ప్రేతపర్వతమందు శ్రాద్ధము	౪	మైళ్లదూరములోనున్నది
౩	రామపర్వతమునందు	డిటో	డిటో
౪	ధర్మారణ్యములో	౩	మైళ్లు దక్షిణదిక్కుగా
౫	బౌద్ధగయలో	౫	మైళ్లు దక్షిణదిక్కుగా
౬	అష్టాదశపాదము	౧౮	పిడతలతో వండి అచ్చటచ్చట పిండదానము చేయవలెను
౭	విష్ణుపాదముపైని పిండములు పెట్టుట		
౮	అక్షయవటముక్రిందను		

విష్ణుపాదమున్నమందిరమునకీశాన్యముగా శ్రీగదాధరస్వామివారిమందిరమున్నది దానికిపడమరగా విష్ణుపాదమునకు బోవుత్రోవలో శిలారూపమైనగదయున్నది ఈగదకునైరుతిగా గాయత్రీపర్వతమున్నది దానిశిఖరమందున్నగాయత్రీదేవినిదర్శించి ౧౦౮ మార్లు గాయత్రీమంత్రమును జపించినను పునశ్చరణతుల్యమగును సహస్రముగానిలక్షగాని అక్షరలక్షగానిజపించినవారిఫలముచెప్పనలవికాదు॥

శ్లో॥ కీకటేషు గయాపుణ్యా నదీపుణ్యా పునఃపునా। అనివాయుపురాణములో జెప్పినచొప్పున- కీటకదేశములయందు-గయపుణ్యస్థలమనియు పునఃపునానది పుణ్యస్వరూపిణియనియు ప్రసిద్ధిగనున్నగయకు ౪ మైళ్లదూరములోనున్నపునఃపునానదియొద్ద- తీర్థక్షౌరము చేయించుకొని- దీక్షవహించి-గయకుబోవుట యాచారమైయున్నది గయాక్షేత్రమునకుయిదిపూది॥

కీకటదేశమనగా దయాదాక్షిణ్య ధర్మకర్మశూన్యములైన మగధదేశములని తాత్పర్యము.

పితృఋణవిముక్తికై గయలో పిండదానముచేయుట ముఖ్యమని యనేకగ్రంథములందు చెప్పబడియున్నది.

౧ ధీరునకును కౌస్తుభమణి హారునకును మేఘసన్నిభాకారునకున్।
ఘోరాసురసంహరణసమారునకును యుపగతత్పురవిహారునకున్॥
౨ పుణ్యునకును మునివరశరణ్యునకు ననంగకోటిరాజత్తనులా।
వణ్యునకు నిగమమస్తకగణ్యునకున్ హేతుకారుణ్యునకున్॥

గయాక్షేత్రమహిమ

సంపూర్ణం.





శ్రీ ప్రయాగమహాక్షేత్రము.

౧ తీర్థరాజప్రయాగస్య మాహాత్మ్యంకథయిష్యతి।
శృణ్వతఃసతతంభక్త్యా యథావాంఛితంఫలమాప్నుయాత్॥
౨ సురమునిదితిజేంద్రైఃసేవ్యతేయోఽస్తతంద్రైర్గురుతర।
దురితానాంకాకథామానవానామ్।
సభువిసుకృతకర్తుర్వాంఛితావాప్తిహేతుర్జయతి।
విజితయాగస్తీర్థరాజఃప్రయాగః॥
3 ప్రయాణఃసప్తప్రసిద్ధాఃప్రతివచనకరీస్తీర్థరాజస్యనార్యోనై
కట్యాన్ముక్తిదానేప్రభవతిసుగుణాఃకాశ్యతేబ్రహ్మయస్యామ్।
సేయంరాజ్ఞీప్రధానప్రియవచనకరీముక్తిదానేసయుక్తా।
సబ్రహ్మాండమధ్యేసజయతిసుతరాంతీర్థరాజప్రయాగః॥
౪ సితాసితేయత్రతరంగచామరేనద్యౌవిభాతేమునిభానుకన్యకే।
లీలాతపత్రంవటఏవసాక్షాత్సతీర్థరాజోజయతిప్రయాగః॥

శ్లో॥ శృతిః ప్రమాణం స్మృతయః ప్రమాణం పురాణమప్యత్ర పరం ప్రమాణమ్।
యత్రాస్తి గంగా యమునా ప్రమాణం స తీర్థరాజో జయతి ప్రయాగః॥

ఇత్యాదిమహిమాస్పదంబగు ప్రయాగ అలహాబాదుకు 3 మైళ్ళదూరమందు తూర్పున శ్రీగంగాతీరమందు ధారాగంజనెడు పేరుగలిగియున్నది యిందలి కోటలోనే భోజమహారాజుండెననియు నాటి ధారాపట్టమే యిదియనియు చెప్పిరి భూమికిసమముగానుండు నొకచోటనుండి గంగాపుత్రసహితముగా కొన్నిమెట్లుదిగి దీపపుకాంతిని ౧౦ బారలుదూరము తూర్పుగాపోయిచూడగా నచ్చట రెండునిల్వులపొడవుగల యొకపురాతన వటవృక్షము శిఖరముకొట్టివేయబడి మొరడువలెనున్నది ఇదే యక్షయవటమని చెప్పుదురు దీనిచుట్టును శిలావిగ్రహములుగలవు అవి దేవతలనియు ఋషులనియుంజెప్పి గంగాపుత్రులు యాచించెదరు యథాశక్తిగా సమర్పించి ప్రదక్షిణపూర్వకముగాపోవుట యాచారమైయున్నది.

త్రివేణీవృత్తాంతము.

బదరీనారాయణ మహాక్షేత్రమునకు వాయవ్యమందున్న హిమవత్పర్వత శాఖలలో జనించి వసుధారయనుపేరుగా ప్రాగాహ్వానిమై కొంతవరకు ప్రవహించుచువచ్చి చీనాదేశపురస్తాను పడమరగా దేవప్రయాగయను చోట బ్రహ్మసరోజనిత హిమవత్పర్వతాగత సరస్వతీనదితో సంగమించి బ్రహ్మకపాలమునకు తూర్పుగావచ్చినదిమొదలు అలకనందయనెడు పేరుగలిగి హరిద్వారములో కనఖలమన్న ప్రసిద్ధిగన్న త్రిలోకపావనియైన శ్రీగంగానది భగీరథప్రార్థనవలన సుప్రసన్నుడై శ్రీజగదీశ్వరుడు తన జటాజూటమునుండి యిచ్చిన బిందుమాత్రమైన గంగ బదరీకేదారములో గంగోత్తరియను చోట నుత్పన్నమై ప్రవహించుచువచ్చి కలసినదిమొదలు భాగీరథియను పేరుగలిగి హస్తినాపురంబైన పాతఢిల్లీనొరసి క్రమక్రమముగా నదరుప్రయాగ కోటకు ప్రాగ్భాగమందు ప్రవహించుచుంబోయి మీర్జాపూరుమీదుగా శ్రీకాశీక్షేత్రములో నుత్తరవాహినియై కలికాతాపైని సముద్రములోకలిసినది.

శ్రీయమునానదియు గంగోత్తరికి పశ్చిమవాయవ్యముగా కళిందగిరినుండి యమునోత్తరియనుచోట నుదయించి యింద్రప్రస్థపురంబైన కొత్తఢిల్లీ గోవర్ధనము బృందావనము మధుర గోకులము ఆగ్రా మొదలైనవాని నొరసి యీప్రయాగ కోటయొక్క దక్షిణప్రాకారమునొరసి ప్రవహించుచు

భాగీరథితో సంగమించినది.

ఇట్లు గంగాయమునా సరస్వతులు మూఁడును కలిసినందున దీనిని త్రివే ణి యందురు సదరు త్రివేణిమహిమ ప్రయాగమహాత్మ్యాది గ్రంథములయందు విశేషించి చెప్పబడియున్నది ఇదిగాక కోటకట్టకు మునుపు పైనుదహరింపబడిన యక్షయవటశాఖలు త్రివేణీలోకి వ్యాపించుచుండగా భక్తులైనవారెవ్వరైన నొకటికోరుకొని యక్షయవటశాఖలమీదనుండి త్రివేణిలోకి దుమికి ప్రాణ త్యాగము గావించి యవ్వవహాతో త్తరజన్మమందే వాంఛితసిద్ధిని బొందుదురని ఈ క్షేత్రమహత్త్వము లోకప్రసిద్ధులనువిని యెవ్వరో ముగ్గురు పడుచుజవ్వనుల వ్వటశాఖనెక్కి మహారాజు తనకు భర్తగావలయునని యొకతెయు విద్యారసి కుడు భర్తగావలయునని యొకతెయు మహాకవి భర్తగావలయునని యొకతెయు సంకల్పించి త్రివేణిలోనికి దుమికి మృతిబొందుటఁజూచి తదుత్తరక్షణమందే తత్సు దకస్నానసేయుచున్న యొకమంగలి తనపొదిని మట్టిబొర్రలో భద్రపరచి యీ భద్రగజయానలు ముగ్గురికిని నేను భర్తను గావలయునని సంకల్పించి తాను నయ్యక్షయవటశాఖనెక్కి త్రివేణిలోపడి మృతుండై భోజమహారాజై పుట్టె ననియు వారు ముగ్గురు తనకు భార్యలైరనియు భోజకాళిదాస సంవాదం బులో నీమంగలిగుణము మానవని కాళిదాసు యొకసక్కెము శాయగా భోజు డునవ్వ కాళిదాసుయొక్క సర్వజ్ఞత్వమును శ్లాఘించి తాను పూర్వజన్మమం దు మట్టిబొర్రలో దాచిపెట్టిన పొదిని చూపించి వేశ్యలయొక్కయు తనయొ క్కయు పూర్వజన్మసంకల్పమును త్రివేణీమహిమయు నుగ్గడించి సంతసించి రన్న ప్రసిద్ధిని బట్టియో మరియే హేతువును బట్టియో యిటీవల యక్షయవట మును నిర్విటపముగా కొట్టి మొరడు చేసినారని కొందరు చెప్పిరి.

ఇట్టి త్రివేణీతీరమందు పెక్కండ్రు గంగాపుత్రులు చిత్రవిచిత్రము లైన జండాలతో పైని చప్పరములు గట్టియున్న బల్లలపైని వసించి యాత్రికుల చేత త్రివేణిపూజయు సువాసినీ స్త్రీలచేత వేణీసమర్పణంబును మొదలయిన తీర్థవిహితకృత్యంబులు చేయింపుచుందురు (ప్రయాగే ముండనం కార్యం) అన్న వచనమును బట్టి సదాచారముగా నిచ్చట జరుగుచున్నది సువాసినీస్త్రీల లో కొందరు పురోజులలో విధవలు కాబోవువారు సమర్పించిన వేణి త్రివేణిలో మునగక తేలిపోవునట మాఘమకరమునకు పుష్కరమునకు పెక్కుజనము క్కి టికివచ్చుచుందురు.

శ్లో॥ దశతీర్థసహస్రాణి తిస్రఃకోట్యస్తథాపరాః।
సమాగచ్ఛంతిమాఘ్యాంతు ప్రయాగేభరతర్షభః॥ 3౬॥

శ్లో॥ మాఘమాసేప్రయాగస్తు నియతస్సంచితవ్రతః।
స్నాత్వాతుభరతశ్రేష్ఠ నిర్మలస్స్వర్గమాప్నుయాత్॥ 3౭॥

అని శ్రీభారతానుశాసనికపర్వములో॥ ౭౫ ॥ అధ్యాయములో చెప్పబడియున్నది గాన ప్రతిమాఘమాసమందును వేలవేలప్రజ ప్రయాగము పోవుచుందురు.

ప్రయాగసంకల్పము.

ఆర్యావర్తాంతర్గత బ్రహ్మావర్తైకదేశే విష్ణుప్రజాపతిక్షేత్రే షట్కూల మధ్యే అంతర్వేద్యామ్ భాగీరథ్యాః పశ్చిమతీరే కాళింద్యా ఉత్తరతీరే వటస్యపూర్వదిగ్భాగే విక్రమశకే బౌద్ధావతారే త్రయస్త్రింశత్కోటి దేవతాబ్రాహ్మణ హరిహరగురుచరణ సన్నిధౌ శ్రీవేణీస్నాన మహంకరిష్యే అని చెప్పుచుందురు.

ప్రయాగకు పశ్చిమ వాయవ్యముగా రెండుమైళ్లదూరములో భరద్వాజాశ్రమమున్నది రావణవధానంతరమందు సపరివారముగా వేంచేసిన శ్రీరాములవారికి భరద్వాజమహాముని విందుజేసినస్థలమిదియేనట యిచ్చట భరద్వాజాది మహాముని ప్రతిమాలింగములుగల చిన్నచిన్న దేవళములున్నవి భరద్వాజాశ్రమమున కీశాన్యోత్తరముగా 3 మైళ్ళదూరములో యమునానదికి ప్రాగ్భాగముగా మైదానమందు గంగాదక్షిణతీరమున కనతిదూరముగా శ్రీకోటీశ్వరస్వామివారను పేరుగల లింగమున్నది ప్రతిశ్రావణ శు 2 నాటిరాత్రి చతుర్థయామము మొదలుకొని అష్టమి రాత్రివరకు లోకోత్తరమైన మహోత్సవముజరుగుచుండును యిచ్చటిగంగలో మునిగియీస్వామివారిని సేవించినవారికి సకలతీర్థస్నానఫలము కోటిగుణితముగాగల్గుననుచు మహాత్మ్యమునుబట్టి సర్వజనులున్నువచ్చి సేవింతురు.

ధారాగంజునకు వాయవ్యకోణమందొక చిత్రమైనదేవాలయమున్నది దానిలో లింగమునుచుట్టుకొని పైకిపడగయెత్తి యొకపాము నిజముగా పాముయున్నట్లున్నది ఇదే వాసుకిలింగమని కొందరనిరి.

శ్లో॥ త్రివేణీంమాధవంసోమేశ్వరం భారద్వాజంచవాసుకిమ్।
వందేక్షయవటంచైవ ప్రయాగేతీర్థనాయకమ్॥

ఇటుల ప్రయాగలో నిత్యయాత్ర సేయుచుందురు. ప్రయాగనుండి శుద్ధగంగయు మట్టియు యిసుకయు తెచ్చి యుపయోగపరచుచుందురు ప్రయాగమహిమ విశేషించి వ్రాయుట అనావసరమైయున్నది ప్రయాగమహాత్మ్య వైవర్త రాణాద్యులం జూచి యానందించునది.

వి ం ధ్య వా సి ని.

ప్రయాగనుండి కాశీకి వచ్చునప్పుడు త్రోవలో నడమనున్న రస్తాకు కించిద్దక్షిణముగా ప్రవహింపుచున్న భాగీరథికి దక్షిణతీరమందున్న మీర్జాపూరు దాటిన పైని వింధ్యశిఖరమందు శ్రీకృష్ణావతారమునాటి యోగమాయ వింధ్యవాసినియను పేరు వెలసి భక్తులకు భుక్తిముక్తులనిచ్చుచుండెను.

ఈ క్షేత్రమునకుబోయి యీమెను సేవించినవారికి ప్రకృతిబాధ దొలగంజేయును అనగా మాయాతీతులగుదురని

ప్ర యా గ క్షే త్ర మ హి మ

స ం పూ ర్ణ ం.





శ్రీమదయోధ్యామహాక్షేత్రము.

శ్రీమద్రామావతార స్థలమై విరాట్పురుషునకు మస్తకస్థానీయమము క్తిస్థానములైన సప్తపురములలో మొదటిదై సరయూదక్షిణతీరమందు మీనాకృతిగా ప్రకాశింపుచున్న అయోధ్యామహాక్షేత్రములలో తీర్థవిహితకృత్యములు జరిగించవలయును శ్రీరాములవారినాటి యయోధ్య సరయూనదిలో మగ్నమైనదట దానితాలూకు కొన్నిఘట్టములు కొన్నిమందిరములు ప్రకృతాయోధ్యకు పడమరగా 3 మైళ్ళలోనున్నవి ఇచ్చటవలెనే అచ్చటసైతము యాత్రికులు తీర్థప్రయుక్తకృత్యములు జరిగింపుచుందురు.

ప్రకృతాయోధ్య సరయూనది ఘట్టములు.

౧ రామఘాట్ీ
౨ భరతఘాట్ీ
౩ లక్ష్మణఘాట్ీ
౪ శత్రుఘ్నఘాట్ీ
౫ హనుమాన్ఘాట్ీ
౬ స్వర్గద్వారఘాట్ీ
౭ విభీషణఘాట్ీ
౮ వసిష్ఠఘాట్ీ
౯ వాల్మీకిఘాట్ీ
౧౦ సుగ్రీవఘాట్ీ

యిట్టి నామధేయములతో పెక్కుఘట్టములున్నవి ఇచ్చటి సంకల్పము. వింధ్యస్యోత్తరార్యావర్తాంతర్గతకోసలదేశే ప్రమోదవనే నందిగ్రామే సారస్వతక్షేత్రే బ్రహ్మణసంనతీతే అయోధ్యాయాం సరయూ దక్షిణాభిముఖే పూర్వవాహిన్యాం స్వర్గద్వారే విక్రమశక బౌద్ధావతారే త్రయస్త్రింశత్కోటి దేవతా బ్రాహ్మణగురుచరణసన్నిధౌ సరయూమహానదీస్నానమహంకరిష్యే॥ అనిచెప్పుదురు.

శ్రీరాములవారు వనవాసమునకు వెడలిన లీలలుమాత్రముతప్ప తక్కినలీలలు అనగా పుత్రకామేష్టి మొదలు అవతారసమాప్తివరకు యావల్లీలను నాగేశ్వర చంద్రశేఖరాది శివమందిరములు పెక్కుగానున్నవి శ్రీహనుమన్మందిరము అయోధ్యకోటయొక్క ఆగ్నేయపుబురుజున ప్రసిద్ధిగల యొకయున్నత స్థలమందున్నది అందులో సువర్ణమయమైన యొకహనుమద్విగ్రహమున్నది యీక్షేత్రములో శ్రీరామభక్తికన్న హనుమద్భక్తి యెక్కువగాకలిగియున్నదున నిరంతరము బహుసంమర్దముగానుండును.

శ్లో॥ విష్ణోఃపాదమవంతికాం గుణవతీం మధ్యేచకాంచీపురీం।
నాభౌద్వారవతీంవదంతి హృదయేమాయాపురీంయోగినః॥
గ్రీవామూలముదాహరంతి మధురాం నాసాగ్రవారాణసీ।
మేతద్బ్రహ్మపదంవదంతిమునయోయోధ్యాపురీంమస్తకమ్॥

అని యిత్యాదిమహిమ రుద్రయామళమునందలి యయోధ్యామాహాత్మ్యములో ౨ అధ్యాయమందు ౫౭ వ శ్లోకముమొదలుగా చెప్పబడి యున్నది.

ధ్యాన శ్లోకములు.

౧ రామంలక్ష్మణపూర్వజం రఘువరంసీతాపతింసుందరం।
కాకుత్స్థంకరుణార్ణవంగుణనిధింవిప్రప్రియం ధార్మికమ్॥


రాజేంద్రసత్యసంధం దశరథతనయంశ్యామలంశాంతమూర్తిం।
వందేలోకాభిరామం రఘుకులతిలకంరాఘవంరావణారిమ్॥

౨ వేదాంతవేద్యోయజ్ఞేశః పురాణపురుషోత్తమః।
జానకీవల్లభః శ్రీమానప్రమేయపరాక్రమః॥

౩ శ్రీరామచంద్రచరణౌమనసాస్మరామి
శ్రీరామచంద్రచరణౌవచసాగృణామి।
శ్రీరామచంద్రచరణౌశిరసానమామి
శ్రీరామచంద్రంశరణంచరణౌప్రపద్యే॥

౪ దక్షిణేలక్ష్మణోయస్య వామేతుజనకాత్మజా।
పురతోమారుతిర్యస్యతంవందేరఘునందనమ్॥

శ్రీ మ ద యో ధ్యా క్షే త్ర ము
సం పూ ర్ణ ం.



శ్రీమధురామహాక్షేత్రము.

మధురచంతనే ప్రాగాగ్నేయవాహినిగా శ్రీయమునానది ప్రవహిం
చుచున్నది అయోధ్యలో సరయూనదికివలెనే దీనికి పెక్కు-ఘట్టములున్నవి ఇది
యును పంక్రోశమేయని కొందరందురు ఆదివరాహపురాణములో॥౩౨
అధ్యాయముల పరిమితములుగల మధురామాహాత్మ్యములో ॥ ౨౧ ॥ అమ్మద
వలయాకారముగా మధురామహాక్షేత్రము వ్యాపించియున్నదని యెందురు
కంసవాధాది శ్రీకృష్ణలీలలు సమగ్రముగానున్నవి కాశీలోవలెనే వీధులు
మెలికలుగానుండును పట్టణమంతటను జాలికట్టమాటవలన పరిశుద్ధముగానే
యున్నది చతురశీతిక్రోశ పరిమిత క్షేత్రప్రదక్షిణములోనే ॥ గోకులము ప్రేప
ల్లె బృందావనము తాళవనము మధువనము శ్రేణివనము కుమారవనము భూ
షణవనము ఉపవనము గోవర్ధనము మానససరస్సు మొదలైన మహాస్థలంబు
లు యున్నవి.

మధురలో యమునానదికి యున్న ఘట్టములు.

౧ విశ్రమఘట్టము ఇదియచ్చట కాశిలో మణికర్ణికవలెనే మాఖ్యమై మధ్యస్థమైయున్నది కంసునివధియించి శ్రీకృష్ణుడు శ్రమాపనోదార్థమై వి శ్రమించినచోటుగనుక దీనికి విశ్రమఘట్టమని పేరువచ్చినది దీనికిసమీపమందే శ్రీకృష్ణపాదములు శిలామయములుగానున్న మంటపమున్నది స్నానాంతర మందు యాత్రికులు వానికభిషేకించి నమస్కరించుట సంప్రదాయంబులు గా యున్నది.

దక్షిణమందున్నవి.	ఉత్తరమందున్నవి.
౧ కంసహారిఘట్టము	౧౫ దశాశ్వమేధ ఘట్టము
౨ యోగతీర్థఘట్టము	౧౬ సరస్వతీసంగమ ఘట్టము
౩ ప్రయాగ ఘట్టము	౧౭ చక్రతీర్థఘట్టము
౪ శ్యామఘట్టము	౧౮ సోమతీర్థఘట్టము
౫ రామఘట్టము	౧౯ కృష్ణగంగాతీర్థఘట్టము
౬ శృంగారఘట్టము	౨౦ వైకుంఠఘట్టము
౭ కనఖలక్షేత్రఘట్టము	౨౧ ధారాపతన ఘట్టము
౮ గోవిందఘట్టము	౨౨ వసుదేవఘట్టము
౯ సూర్యఘట్టము	౨౩ వరాహఘట్టము
౧౦ ధ్రువఘట్టము యిచ్చటనే పిండప్రదానాము లొనరింపుదురు.	౨౪ వసుకుండఘట్టము
	౨౫ మార్కండేయఘట్టము
౧౧ బుద్ధతీర్థఘట్టము	
౧౨ ఋషితీర్థఘట్టము	
౧౩ కోటితీర్థఘట్టము	

ఈ మధురలో ద్వారకానాథాది మందిరములు పెక్కున్నవి అందులో ద్వారకానాథుని మందిరము ప్రధానము దీనిలో ద్వారకానాథుడు ప్రధానమూర్తి.

మధురానాథుడు శ్రీకృష్ణునిసన్నిధిలోనేయున్నాడు వామభాగమందు కొంచమెడముగా శ్రీరుక్మిణీమూర్తియున్నది అన్నిమూర్తులు సుందరము గానున్నవి అలంకరించి తత్తదవసరములయందు వినియోగములు చెల్లింపుచుం

దురు స్వామిసన్నిధిలో మండపము బహుసుందరముగాయున్నది.

భాగవతాదిగ్రంధములలో శ్రీబలరామకృష్ణ లీలమధురలో గనపరచిన లీలలన్నియును యధార్థములేయని నమ్మింపదగిన మూర్తులలో పెక్కు మందిరములున్నవి తత్తత్కాలములయందు మహోత్సవములు చేయబడు చుండును.

మధురా సంకల్పము.

ఆర్యావర్తాంతర్గత మధ్యదేశే ఆదివరాహభూతేశ్వర క్షేత్రే మధురామండలే కేశవదేవసన్నిధౌ (అని) పూర్వోత్తరఖండములు మామూలుగానే చెప్పవలెను.

శ్లో॥ కేశవేనసమోదేవో మాధురేణసమోద్విజః।
భూతేశ్వరసమంక్షేత్రం నభూతోనభవిష్యతి॥
నవిశ్రాంతిసమంతీర్థం సత్యంసత్యంవసుంధరే॥

అ॥ దీనిమహిమ పురాణమందున్నది. ఇదిగాక

శ్లో॥ పంచాశద్యోజనానాంచ మధురామండలంమహత్।
యత్రకుత్రనరస్స్నాత్వా ముచ్యతేసర్వపాతకైః॥

అని మధురామాహాత్మ్యములోనున్నది గావున నీమధుర మండలములో పుణ్యతీర్థములు పుణ్యస్థలములు పెక్కుగానున్నవి ఇదిగాక మహర్షులు దేవతలు తపస్సులుచేసి ఫలసిద్ధిపొందిన పుణ్యాశ్రమములు వేనవేలుగలవు.

దర్శనస్పర్శన దానధర్మ కరణాదులవలన మనోభీష్ట సిద్ధిప్రదము లగుటయేగాక తన్మృతులైనవారికి ముక్తిప్రదమగునని స్థలపురాణములో వర్ణింపబడియున్నది మరియు.

శ్లో॥ దర్శనాదభ్రసదసి జననాత్కమలాలయే।
కాశ్యాంతుమరణాన్ముక్తి స్స్మరణాదరుణాచలే।
అయోధ్యామధురామాయా కాశీకాంచీఅవంతికా।
పురీద్వారవతీచైవ సప్తైతేమోక్షదాయికాః॥

అని ముక్తిస్థలములుగా నేర్పడిన కాశీకాంచ్యాది మహాక్షేత్రముల కంటెను మధురాపురక్షేత్రము మహోత్కృష్టమమని సంక్షేపముగా దీనిమహత్వమును ప్రశంసించుటలో.


శ్లో॥ కాశ్యాదిపుర్యోయదిసంతిలోకే తాసాంతుమధ్యేమధురైవధన్యా।
యాజ్జన్మమౌంజీవ్రతమృత్యుదాహైః ర్నృణాంచతుర్ధావిదధాతిమోక్షం॥
మధురలోజనించినను బ్రహ్మోపదేశమనగా ఉపనైనమైనను మృతి జొందినను దహింపబడినను ముక్తినొసంగునని తాత్పర్యము.

శ్లో॥ భూతేశ్వరంచవారాహం కేశవంభాస్కరంధ్రువం।
దీర్ఘవిష్ణుంచవిశ్రాంతం దృష్ట్వాపాపవినాశనం॥

అనియాప్రకారముగా నిత్యయాత్ర సేయుచుందురు భూతేశ్వరమందిరము మధురకునైఋతిభాగమందు గోవర్ధనమునకు బోవు రోడ్డుప్రకటను యమునకు మైలుదూరముగానున్నది అయాడభూతేశ్వరస్వామివారి లింగము తెల్లగానున్నది లింగమున కొకవైపుముఖమున్నది ఆలింగము చిరకాలమునుండి మహాఋషులచేతను ఇటీవల కంసాదులచేతను యదుప్రభుతులచేతను భక్తిశ్రద్ధా పురస్సరముగా సేవింపబడుచున్నదిగా పురాణవేత్తలైన స్థలజ్ఞులనిరి.

ఈభూతేశ్వరస్వామివారి భార్య పాతాళసిద్ధేశ్వరియనుపేర తదావరణముతోనే ప్రత్యేకాలయములలో ప్రకాశింపుచుండెను ౧౨ నిల్వులు లోతుగాదిగి దీపకాంతిచేత దర్శింపవలసియుండును ఈస్థలమున కీశాన్యభాగమందు నాతిదూరముగా శ్రీకృష్ణజన్మస్థలమున్నది అందే వసుదేవకారాగృహముగలదు ఈ మదురామండలమునకెల్ల ముఖ్యస్థలమిదేను వరాహాది దేవతామహిమలు మధురామహాత్మ్యమునందుచూచి సంతసించునది.

మధురక్షేత్రమహిమ
సంపూర్ణం.



గోకులము అనగా వ్రేపల్లె విశేషములు.

మధురామహాక్షేత్రమునకు దక్షిణముగా ౬ మైళ్ళలో యమునాదక్షిణతీరమందున్నది.

౧ గ్రామపూర్వభాగమందే గోవిందకుండమనెడు పూతనాకుండ

మున్నది శ్రీకృష్ణుడిచ్చటనే పూతననుసంహరించెనట దీనిలో స్నానమార్జనాదు లొనరించుట యాచారమైయున్నది.

౨ మదనమోహనమూర్తి స్థలములలో లోహమాయములైన గోపు లుపరివేష్టింపగా శ్రీకృష్ణమూర్తి వేంచేసియున్న లీలగనంబడును.

౩ నందకవాటమని యమునరేవొకటికలదు ఇదియే పురద్వారమని యుంచెప్పుదురు దీనిగుండానే వసుదేవుడు శ్రీకృష్ణునిదోడ్తెచ్చి యశోదప్ర క్కలోనిడినెనట ఇది యమునాతీరమందేయున్నది.

౪ మరియొకచోట యశోదానందులసేవను బాలకృష్ణమూర్తియు నుండిరి వీరిని నుయ్యాలతొట్లలోనుంచియున్నలీల మనోహరముగానేయున్నది.

౫ ఇంకొకతావున దేవకీవసుదేవుల సన్నిధిలో బలరామకృష్ణులను యోగమాయయున్న లీల గనపరచుచున్న విగ్రహములు సుందరముగా నున్నయది.

౬ పూతనికాభక్షణమొనర్చిన బాలగోపాలమూర్తియున్న స్థలము

౭ శ్రీకృష్ణుడు యమళార్జునభంజనమొనరించిన లీలయు.

౮ గోవర్ధనగిరి యెత్తిన లీలయు.

౯ ప్రత్యేకముగా బలరాములు వేంచేసియున్న లీలయు.

౧౦ యమునాసైకతమంతు బాలక్రీడగా పొర్లి గిల్లుట ఇదిపం డాలియాత్రికులచేతచేయించి గృహాకారరేఖనువ్రాసి దానిలో దేవతా వాహనముజేసి యభిమంత్రించి యాశీర్వదించి దానిలోనిది కొంతయిసుక యును శ్రీకృష్ణభక్షితమృత్తికయును నిచ్చెదరు అదిసంగ్రహించితెచ్చి పూ జించుచుందురు.

ఇట్టిలీలలుగల యీయూరు నవీనమైనదనియు దీనికి ప్రాగాగ్నేయ ముగా ౨ మైళ్ళలో నిజమైనగోకులమున్నదనియు చూడగా నవనీతభక్షణ దధిమథన విద్యాగ్రహణాది లీలలు పెక్కుగలవు.

గోకులమునొరసి యాగ్నేయభాగమందు కించదున్నతస్థలమందు దక్షి ణాభిముఖముగా బహుపురాతనమైనట్టు కనంబడుచున్నదున శ్రీకృష్ణావ తారకాలమునందు నందునిచేత గట్టింపబడినదేయని నమ్మదగినపనిగలదిగాను నలుపలకలుగా చెక్కబడిన సత్యకాలపుపనిగల రాతికంబములు నజమహా లులో ౧౦౬ గలదిగాను చూపట్టుచున్న యొకనదినపోపాగలదు దానిలో

బలరామకృష్ణుల నుయ్యాలలోనిడిన లాంఛనములుగల రెండుచోట్లు రష్యాము గానున్నవి.

ఈ తోట్టెలలో వారినియ్యరను పన్నుండ బెట్టి యశోద తత్సమీపమం దు దధిమథనము సేయుచున్నట్లాకలీల గనంబడినది. అనగా పెరుగుకుండ ని టారిడు త్రాడు కవ్వము నిల్పియుంచిరి పూర్వమందు యశోద పెరుగు దెచ్చి వెన్నదిగియుచున్నసమయములో చిన్నికృష్ణుడు మన్నుదిన్న సంగతి బల రామునివలన నెరింగి వెన్నదిగియుటదిగనాడి వెన్నచేతులాక శిలా స్తంభము నరాచితుడిచికొని శ్రీకృష్ణునిబట్టుకొనుటకు పోవునంలో నతండెదురై య శోదకుపట్టువడకుండ నంచలిశిలా స్తంభములలో బహురీతిగా మెలికలుగా తిరిగితిరిగి కొనకు విసికించిదొరికినచోటిదేయని పండాలుచెప్పటయేకాక యాత్రికులచేత శ్రీకృష్ణులయుయ్యాలలూపించి శిలా స్తంభములను చూపుచుం దురు అదియునుగాక.

౧ బ్రహ్మాండఘట్టము ఇదిచింతాహరణ దేవస్థలములోనున్నది.

౨ రమణరేతి అనగా శ్రీకృష్ణుడు గోపకులతో యమునాసైకత మందు పొర్లగిల్లినచోటు.

3 ఊఖరీ అనగా ఉలూఖలబంధనస్థలము ఇది గ్రామములోనే యున్నది.

౪ దేవకీవసుదేవస్థలము ఇది హనుమంతుడు ప్రార్థించిచోటు.

౫ నందయశోదాస్థలము

౬ యోగమాయాస్థలము

౭ చౌరాశీఖమ్ము

ఇవి గ్రామములోనేయున్నవి.

౮ మృద్భక్షణస్థలము ఇది గ్రామమునకు పడమరగా మైలుదూరమ్ము నందున్న వనంబులోనున్నది.

ఇతర్యాదిస్థలంబులు పెక్కుగానున్నవి ౧ నంద్రగామము ౨ గోకుల ము 3 బృహద్వనము ౪ మహావనము ౫ బలదేవవనము అని దీనికైదు నామములుగలవు ఇచ్చటికి మరిరెండుమైళ్ళలో ప్రాగాజ్ఞేయముగా బలరా మునున్నస్థలంబున్నది.

చతురశీతిక్రోశపరిమితమైన శ్రీమధురామండలములలోని
కతిపయవిశేషములు.

వనములు.	సేవించువారికిలభించేఫలములు.
౧ మధువనము	సర్వకామప్రదము
౨ తాళవనము	స్నానమాత్రకృతకృత్యతా హేతువు.
3 కుముదవనము	ప్రతిభాద్రప బ ౧౧ కె స్నానమొనర్చిన వారికి రుద్రలోకంబునిచ్చును.
౪ కామ్యవనము	విష్ణులోకప్రాపకము
౫ బహులావనము	అగ్నిలోకప్రదము
౬ భద్రవనము	ఇది యమునాపరపారమందున్నది నాగ (లోకప్రదము.
౭ ఖాదిరవనము	నాగలోకప్రదము
౮ మహావనము	శ్రీవిష్ణుప్రియము నాగలోకప్రదము
౯ బిల్వవనము	ఇంద్రలోకప్రదము
౧౦ లోహజంఘవనము	బ్రహ్మలోకప్రదము
౧౧ ఖాండీరవనము	ఇందున్న వాసుదేవునిదర్శించిన మోక్ష (ప్రదమగును.
౧౨ బృందావనము	ఇది బృందాదేవిచేత రక్షింపంబడినది విష్ణుమూర్తికతిప్రీతికరముగావున సదరుబృందావనమును దానియందున్న గోవిందునినరసి సేవించినవారు ముక్తినొందుదురని.

ఇట్టివిశేషములనేకములుగలవు (ముఖ్యమైనతీర్థంబులు.

౧ ధారాపతనతీర్థంబు	స్వర్గప్రదంబు
౨ నాగతీర్థంబు	డిటో
3 ఘంటాభరణతీర్థము	సూర్యలోకప్రదము
౪ యమునాతీర్థము	బ్రహ్మవిష్ణ్వాదిలోకప్రదంబు
౫ సోమతీర్థంబు	ఇదియమునలోనేయున్నది సోమలోక
౬ సరస్వతీతీర్థంబు	ఎట్టినీచుడైనఘనంజేయును (ప్రదంబు
౭ దశాశ్వమేధతీర్థంబు	స్వర్గదంబు
౮ మానసతీర్థంబు	ఇది యమునా పశ్చిమపార్శ్వమందు

౯ విఘ్నరాజతీర్థంబు — విఘ్నహారము చవితి అష్టమి చతుర్దశి విశేషస్నానదినంబు

౧౦ కోటితీర్థం — కోటితీర్థసేవాఫలప్రదంబు

౧౧ మధురాక్షేత్రపాలకుడగు భూతేశ్వరస్వామివారి సన్నిధిలోనున్న తీర్థము. — యాత్రాసాఫల్యమగును లోపములు నివృత్తించును.

౧౨ అనంతతీర్థము — లోకహితార్థినై తత్సన్నిహితుండైన విష్ణుమూర్తిని దర్శించి స్నానమొనర్చువారికి విష్ణులోకంబు నిచ్చును.

౧౩ అక్రూరతీర్థంబు ఇదితీర్థరాజంబు — గ్రహణకాలమందు స్నానంబు చేయువారికి రాజసూయాశ్వమేధ ఫలమిచ్చును.

౧౪ వత్సక్రీడనకతీర్థంబు — వాయులోకప్రదంబు

౧౫ ఖాండీరకతీర్థంబు — ఇంద్రలోకప్రదంబు

౧౬ బృందావనక్షేత్రంబు — మధురకు ౬ మైలున్నది ఇది శ్రీకృష్ణలీలాస్పదంబు అందలి తీర్థంబును గ్రోలువారు గంధర్వాప్సరస్సేవితులై మోదింపుచుందురు.

౧౭ బృందావనమందే శ్రీకృష్ణుడు కాళీయునివధించినచోటు కాళీఘట్టమని ప్రసిద్ధిగాయున్నది ఇది మధురలో విశ్రామ ఘట్టంబువలె కాశిలో మణికర్ణికవలె చతుర్విధపురుషార్థ ప్రదాయకంబు పిండదానంబున గయవలెనే పితృముక్తిహేతువు.

౧౮ ద్వాదశాదిత్యతీర్థంబు ఇందుశ్రీకృష్ణుడు చలిచే సూర్యదర్శనంబు గావించె మరియునదే కాళియోరగంబున్నచోటు తత్ప్రసన్నులైన భగవంతునిప్రార్థించి ద్వాదశాదిత్యులందు సన్నిహితులైయుండిరి స్నానమాత్రంబున నాదిత్యలోకప్రదంబు.

౧౯ ప్రస్కందనతీర్థంబు — సర్వపాపహారంబు

౨౦ కాళీయహ్రదంబు — క్రీడాస్నానంబుల కృత్యాలు చేయును

౨౧ మథురయందున్న శ్రీహరికి ఉత్తరంబును కాళియహ్రదంబునకు దక్షిణం
బుగానుండు భూమియందు మృతులైనవారు ముక్తినొందెదరు
౨౨ యమునాపారంబునందున్న మహావనంబులో యమలార్జునక తీర్థం
బునుగలదు.

౨౩ శకటభంజనతీర్థంబును — ఈ మూడుతీర్థంబులయందు జ్యేష్టశుక్ల
౨౪ భిన్నభాండకుటీఘటక తీర్థంబును — ద్వాదశి వుపవాసపూర్వక స్నాన దాన జాగరణంబు లొనర్చినవారికి అనంతఫలప్రాప్తియగును.

౨౫ అచ్చటనే సకులతీర్థంబు — చైత్ర శు ౧౪ కి స్నానదానాదులచే శివలోకప్రాపకంబు

౨౬ యమునాపూర్వపారమందు భాండహ్రదతీర్థంబు — సూర్యలోకప్రాపకంబు


౨౭ అచ్చటనేయున్న యకటాతీర్థం — ఆయురారోగ్యప్రదంబు
౨౮ తత్సమీపమందే విమలోదకమను నామాంతరంబుగల సప్తసాము ద్రికతీర్థంబున్నది — స్వఛందగతిప్రదంబు
౨౯ అచ్చటనే వీరస్థలక్షేత్రంబు — వీరలోకప్రదంబు
౩౦ కుశస్థలతీర్థంబు — బ్రహ్మలోకప్రదంబు
౩౧ పుష్పస్థలతీర్థంబు — విష్ణులోకప్రదంబు
౩౨ మహాస్థలమునందు శివక్షేత్రంబు — శివాదిలోకప్రదంబు
౩౩ గోపీశ్వరక్షేత్రంబు పదహారువేలగోపికలతో శ్రీకృష్ణుడు క్రీడింపుచుం డగా శివశక్తులు ప్రసన్నులైవచ్చినందున శక్తికి గోపీరూపం బున శ్రీకృష్ణుడు దర్శనమిచ్చినపిమ్మట సప్తసాగరతీర్థం బులచేత గోపీరూపకృష్ణ నభిషేకించి గోపీశ్వరనామంబున దేవ స్థాపనంబుజేసినచోటు సర్వకామనాఫలప్రాపకంబు

మరియున్నట్టి విశేషంబులు వేనవేలుగలవు శ్రీమథురామాహాత్మ్యంబు నందుచూచి సంతోసించునది.


మ థు రా బృం దా వ న క్షే త్ర ము

సం పూ ర్ణ ము.

——•——



శ్రీ బృందావనము.



౧ మధురకు దక్షిణంబుగా ౬ మైళ్ళదూరమందున్న ప్రాగ్వాహిని యైన యమునకు దక్షిణతీరమందే బృందావనమహాక్షేత్రంబున్నది మధుర లోవలెనే పెక్కుఘట్టంబులున్నవి వానిలో కేసీఘట్టంబు ముఖ్యమైనది ఇచ్చ టనే కేశియనురాక్షసుని శ్రీకృష్ణుడుసంహరించెను తద్విగ్రహమూర్తులిందున్నవి.

౨ హనుమద్ఘట్టంబు హనుమంతుడు శ్రీకృష్ణుందర్శించి సేవించిన లీలలిందున్నవి.

౩ భ్రమరఘట్టంబు తుమ్మెదలతో శ్రీకృష్ణుడు క్రీడించినచోటు దీని నే బోరాఘాటందురు.

౪ గోపీవస్త్రాపహరణఘట్టంబు దీనినే చేలాఘాటందురు.

౫ రాసక్రీడాఘట్టంబు శ్రీకృష్ణుడు రాసక్రీడానంతరంబు గోపికల తో స్నానంబుచేసినతావు దీనికే దక్షిణపార్శ్వమందే దక్షిణాభిముఖంబు గా శ్రీరాధామందిరంబున్నది దీనియందే రాధాతో శ్రీకృష్ణుడు క్రీడించెనట

౬ దీనికే పశ్చిమంబుగా కొంతదూరంబులో ముఖదర్శనమను స్థల మున్నది శ్రీకృష్ణుడొకప్పుడు గోపికలకు మూర్తిదర్శనమొసంగక ముఖనే త్రంబులుమాత్రము చూపించినచోటిదే యందురు అట్టిశిలలున్నవి.

౭ కాళీయమర్దనఘట్టంబు దీనికిపార్శ్వమందు పెంపరవలెనున్న హ్రదంబులో శ్రీకృష్ణుడు కాళీయునిమర్దించెను దీనితీరమందున్న గుడిలో యశోదానందవిగ్రహంబులును ఇంకొకతావున శ్రీకృష్ణ విగ్రహంబును న్నవి కాళీయాకారంబుగా నొకనిలువుబుట్టవంటి సర్పాకారంబును దానికి చుట్టు పడగలునున్నవి సమీపమందు మందిరంబున్నది.

౮ దానికెడమరగా వంశీనాదంబుచేసిన బలరామకృష్ణుల పాదం బులు కదంబవృక్షంబుక్రిందనున్న ఘట్టంబున్నది దీనినే బంశీబట ఘాటని చెప్పుచుందురు.

౯ మరియొకఘట్టంబునకు దక్షిణముగా బాలకృష్ణ మందిరంబున్నది దానిలో వేణుగోపాలమూర్తి ప్రసన్నమూర్తిగలిగియుండెను.

౧౦ సేవాకుంజకమనెడు పుష్పవృక్షముల యొకతావున్నది.

౧౧ యమునకుత్తరతీరమందు బృందావనమునకు ఈశాన్యభాగమందు రాస క్రీడాస్థలమున్నది.

౧౨ మధురా బృందావన మధ్యభాగమందు యమునకుత్తరతీరమందు అక్రూరమందిరమున్నది.

౧౩ మధురకుత్తరతీరమందనతిదూరముగా నొకవనమందు భైరవాలయముమున్నది.

౧౪ రాగి రజిత స్వర్ణములతో శ్రీరాధాకృష్ణపాదములు శాస్త్రోక్తముగాచేసి విక్రయముచేయుచుందురు యాత్రికులు తెచ్చి దీనిని పూజించుచుందురు.

గోవర్ధనగిరి విశేషములు.

మధురకుపడమరగా ౧౪ మైళ్ళదూరమందు గోవర్ధనగిరియున్నది బ్రహ్మతీర్థము మానసగంగయనెడు జలాశయముగలదు ఇది రెండుభాగములుగానున్నది ఈరెండుభాగములనడుమ నిలువుపొడవుగా సోగగా నొక శిలాపరంపరాక్రాంతమై సేతురూపమైనగిరిగలదు ఇదే గోవర్ధనగిరియని స్థలవాసులనిరి ఆసేతువుకుతూర్పుమొగను మందిరమున్నది దానిలోనలుపలకలుగా రెండుశిలలు లింగాకారముగానున్నవి వానిలో పడమరవైపుగానున్నశిలను శ్రీకృష్ణునిగాను తూర్పువైపుననున్నశిలను నందునిగాను చెప్పిరి అచ్చటిపండాలా చిన్నశిలకే క్షీరాభిషేకపూర్వకముగా పూజగావించెదరు ఈమందిరమునకు పశ్చిమముగా నూరిలో మరికొన్నిమందిరంబులును వానిలో శ్రీకృష్ణలీలావిగ్రహంబునుగలవు సకలేశ్వరమహాదేవుడు మానసదేవి మొదలైన దేవతలు మందిరములు పెక్కున్నవి వీనిలోగోవర్ధనగిరిధారియైన శ్రీబాలకృష్ణమూర్తి ముఖ్యమైనది రైలుమీదుగా మిర్జాపూరుస్టేషన్నుండి ఈమధ్యమార్గములో పాటలిపుత్రపురమనియు అందురు ఇది గంగాదక్షిణోత్తరమందు ౨౪ క్రోసులనిడుపుగల్గియున్నది అన్నపదార్థములుగల మంచిబజారులున్నవి అనేకదేవాలయములున్నవి ౧ మొదలు ౫౧ వరకు ముఖములుగల శివలింగములు పెక్కుగా స్థాపింపబడియున్నవి అనుకూలముగా భోగరాగములుజరుగుచున్నవి వుదయము స్టీంబోటుగుండా బయలుదేరి పడమరగా ౨౦ మైళ్ళు గంగకెదురుగాబోయి అక్కడనుండి వాయవ్యముగా కొంతదూ

వరకును ఉత్తరముగాను కొంతవరకును ఈశాన్యముగా కొంతవరకునుపోయి గంగ గండకీ సంగమస్థలమందు స్టీంబోటుదిగి స్నానాద్యాహ్నికములుదీర్చుకొని అచ్చటికి ౧ మైళ్ళదూరముగానున్న శ్రీహరిహర క్షేత్రమునకుబోయి సేవింపవలయును అందనేక దేవాలయములు మఠములునున్నవి అందొకమందిరములో ప్రాఙ్ముఖముగా మందిరపశ్చిమ భిత్తికనుహత్తి చతుర్భుజములతో నొకమూర్తియున్నది ఈమూర్తికెదురుగా ౧ ౩ మూరల మేర నొకశివలింగమున్నది అయినహరి ఈశానహరుడు గనుక యిది హరిహరక్షేత్రమయ్యెనని కొందరనిరి ఈరెండును బహు పురాతనములైనందున పూర్వాపర నిరూపణము సేయజాలము గాని విగ్రహమే హరిహరేశ్వరుడని కొందరనిరి శ్రీహరిధ్యాన శ్లోకోక్తలక్షణము విగ్రహమునందు గానవచ్చుటం బట్టి ఈ విగ్రహమే హరిహరేశ్వరస్వరూపమునవచ్చును.

శ్లో॥ శూలంచక్రంపాంచజన్యం పినాకందధతంకరైః।
స్వస్వభూషాచ్ఛలీలార్ధదేహంహరిహరంభజే॥

సీసపద్యము.

శ్రీకమనీయవృషాకపాయీవనోహరవిగ్రహాయతుభ్యంనమోస్తు।
వృషహరనేత్రాయభూతేశ్వరాయదివ్యాబ్జధరాయతుభ్యంనమోస్తు।
హరిదంతహారిసమాఖ్యాయఘనభాసితాఖిలాంగాయతుభ్యంనమోస్తు
పాకాద్రిసగజాసురక్షణసవ్యాపసవ్యప్రధాయతుభ్యంనమోస్తు।
భవహరశివాభిధాయతుభ్యంనమోస్తు పాహిమాంపాహిమాంగిర్యా।
పడుమటంచు శాశ్వతానందలబ్ధికైనన్నుతింతుహరిహరేశ్వరదేవ వహనభవ॥

ఇటుల ధ్యానించుచూ సభక్తికముగాను యథాశక్తిలోను పూజాదికములు జరిగింపించుకొని ప్రసాదములు స్వీకరించి మరల పాటనా చేరునది.

శ్లో॥ ఏకైవశక్తిఃపరమేశ్వరస్య భిన్నాచతుర్ధావ్యయోగకాలే।
భోగేభవానీపురుషేషువిష్ణుః కోపేచకాళీసమరేచదుర్గా॥

అని చెప్పినచొప్పున శ్రీజగదీశ్వరునియొక్క క్రోధశక్తియైన కాళికా అనగా నివాసస్థలమైనందున యీమహారాజధానికి కాళికాతా యని మొదటపేరువచ్చినది క్రమముగా నిప్పటివ్యవహారములో కలికాతాయనియుం దురు దక్షిణవాహినియైన గంగానదికి ప్రాక్తటమందు ౫ం క్రోసుల విస్తీర్ణ

తగలిగి సంపన్నస్థితియై దక్షిణోత్తర దీర్ఘమైయున్నది దక్షిణభాగమందు గు
ల్ఛపీఠాధిదేవతయైన

శ్రీకాళీదేవియొక్క భయంకరమైన విగ్రహము దక్షిణాభిముఖముగా
లంబమానదీర్ఘతరరక్తజిహ్వగల దైతామసపూజలనొందుచు ప్రకాశింపుచు
న్నది. గుడిసాధారణముగానున్నది.

అమ్మవారియెదుటి మండపమునకు దక్షిణభాగమందు సూర్యోదయా
దిత్రి ౧౨ ఘంటలవరకును ప్రతిదినమందును వందలకొలది మేకలువగైరా
జీవజంతువుల సభక్తులు బలియిచ్చుచుందురు యింతకన్న ప్రత్యక్షదేవతలేదని
యు నిదేపరదేవతయనియు నమ్మికొల్చుచుందురు సకలైశ్వర్యసంపన్నులనేక
లుగలరు బస్త్రీవిశేషములు చూచిసంతశించనీలయును వ్రాయనశక్యముగా నుం
డెను అనేకశివకేశవాది మందిరములున్నవి అనుకూలముగా భోగరాగములు
జరుగుచున్నవి బస్త్రీసంతోత్సవ పరిపూర్ణమైవున్నది.

ఈభువనేశ్వరస్థలము పంచక్రోశాత్మకమైన మహాక్షేత్రము ఇందు
కోటిలింగములున్నవి వానిలోభువనేశ్వరస్వామివారి లింగము ప్రధానము
కనుకనే లింగరాజని ప్రసిద్ధికెక్కియున్నది స్వయంవ్యక్తము ముందుగాబ్రం
హాదేవుడు దీనిబూజించెగావున బ్రహ్మప్రతిష్టితమనియునందురు తక్కినలింగ
ములు దేవతలు ఋషులు ప్రతిష్ఠించినవి వానిలోగొన్ని భక్తజనలోపమువల్ల
నానాటికి భూగతములైయున్నవి కొన్ని శిధిలమందిరములైయున్నవి కొన్ని
మందిరములు శుభ్రముగాసేవపోయి భోగరాగాదులులేకనే యున్నవి యున్ని
యట్లున్నను సహస్రాదికలింగములు యథోచితభోగరాగములుగలిగియున్నవి

ఇదికేదార గౌరీపీఠము.

ఇందలి బిందుసాగరతీర్థము కాశిలో శ్రీగంగవంటిదిగానున్నది శ్రీజగ
న్నాథములోవలె నిచ్చటసైతము సర్వవర్ణసాధారణముగా ప్రసాదస్వీకా
రము జరుగుచుండుట సాదారణమైయున్నది.

శ్లో॥ బాణలింగేస్వయంభూతే చంద్రకాంతేహృదిస్థితే।
తత్రక్రతుశతంపుణ్యం శంభోర్నైవేద్యభక్షణే ॥
రసలింగేచబాణేచస్వయంవ్యక్తస్థలేపిచ।
నచండీచక్రతోభాగ స్తత్రగ్రాహ్యంశివాత్మజ॥

అనియిత్యాది ప్రమాణవచనంబులుగలవు.

శ్లో॥ ఖండాచలంసమాసాద్య యత్రాస్తికుండలేశ్వరః।
వరాహం దేవమాసాద్య బహిరంగేశ్వరావధి।
ఏకాంత్రమకవసేరమ్యే స్వర్ణకూటమహాశ్రమే।
యేతిష్ఠంతిదినంతేషాం కాశ్యాంకోట్యధికంఫలం॥

అని క్షేత్రమహాత్మ్యములోనున్నట్లు భుక్తిముక్తిప్రదమైన మహాక్షేత్రమైయున్నది.

శ్రీభువనేశ్వరస్వామివారికి శాశ్వతభోగము జరుగుచుండుటకు సర్వమొకాసాగారు ౧౨౦౦-౦ పన్నెండువేల అయిదువందలు బడిగల గ్రామము రఘూజీమహారాజనెడు పేరుగల మహారాష్ట్ర దేశపు రాజు సమర్పించియుండెను.

ఇదిగాక అనేకులచేత భోగములకు సాకీనాయాకై వేలరూపాయలు రాబడికల్గియున్నది సర్వకాలములయందు సకలోత్సవములతో భోగరాగంబులు మోక్షేప్సంబుగా జరుగుచున్నది.

ఇచ్చటి సంకల్పము॥ బాహాస్పత్యమానము॥

ఉత్కళదేశే విరజాపురుషోత్తమయోరంతరాళే మేరోర్దక్షిణతః మహానదీఉత్తరతః గంధవతీనదీ పశ్చిమతీరే ఇహపృథివ్యాం జంబూద్వీపే భరతవర్షే భరతఖండే హరిశంకరయోర్మధ్యే త్రయస్త్రింశత్కోటిదేవతా బ్రాహ్మణసన్నిధౌ బిందుసరోవరమహాతీర్థ స్నానమహం కరిష్యే॥

స్నానకాల పఠనీయశ్లోకములు,

౧ వాసుదేవంనమస్కృత్య అనంతంవిశ్వతోముఖం।
స్నాతుమిచ్ఛామిదేవేశ సమ్యక్సిద్ధింప్రయచ్ఛమే॥
౨ బిందుహ్రదనమస్తుభ్యం మహాదేవేననిర్మితే।
విశ్వబిందుజగద్బీజ మజ్జయామితవాంభసి॥
3 ఏషవిశ్వేశ్వరోదేవా ఏషైవమణికర్ణికా।
కాలావంతహితాకాశీ ముక్తిరత్రనసంశయః॥
౪ బిందుంబిందుంసమాహృత్య నిర్మితస్త్వంపినాకినా।
వృజినంహరమేసర్వంబిందుసాగరలేనమః॥
౫ నచస్వర్గేనపాతాళే లోకాలోకపరాయణే।
బిందుహ్రదసమంతీర్థంనాస్తిబ్రహ్మాండమండలే॥

౬ అస్మిన్ బిందుహ్రదేస్నాత్వా యోయదిచ్ఛతితస్యతత్।
ఇయంశంకరవాపీతు సాక్షాద్భూలోకతారిణీ॥
౭ త్వంరాజాసర్వతీర్థానాం త్వమేవజగతఃపితా।
యాచితం దేహిమేతీర్థం సర్వపాపప్రణాశనం॥
౮ తీర్థరాజనమస్తుభ్యం సర్వతీర్థాభివందిత।
పద్భ్యాంస్పృశామిత్వత్తోయమపరాధక్షమస్వమే॥
౯ గోదావరియమునాపుణ్యే త్రికోటిగుణపావని।
పాపంనాశయమేదేవిమజ్జయేతవవారిణి॥
ఇత్యాదులనేకములుగలవు॥

శివప్రసాద భక్షణమునుగురించిన శ్లోకములు.

౧ అగ్రాహ్యంలింగనైవేద్యం నలింగంభువనేశ్వరః।
పత్రైఃభేదోనకర్తవ్యంకర్తాచేన్నరకంవ్రజేత్॥
౨ బ్రహ్మక్షత్రవిశశ్శూద్రా స్సర్వేవార్ణాద్విజోత్తమాః।
పత్రైఃభేదోనకర్తవ్యోభేదకృన్నరకంవ్రజేత్॥
౩ అకాలేనియమేహోమే ప్రవృత్తేచాంద్రాయణేపిచ।
దృష్టమాత్రేణభోక్తవ్యంనాత్రకార్యావిచారణా॥
౪ ఏతల్లింగంనదేవస్తునరుద్రోనచమాధవః।
అర్థమాత్రాపరంయస్తుసద్బ్రహ్మైవసనాతనం॥
౫ మూలేస్ఫటికసంకాశమ్ మహాసిలంచమధ్యమే।
మాణిక్యాభంపరాగ్రేచలింగంత్రిభువనేశ్వరం॥
౬ విమానాగ్రేనతచ్చక్రంనశూలంనాపిచాపరం।
పినాకఏవతేనాత్రప్రసాదోనైవదుష్యతి॥
౭ ఏకాదశీవ్రతేవాపిప్రసాదంభక్షయేద్బుధః।
ఆకంఠభక్షణాన్ముక్తిక్రతుకోటిగుణంభవేత్॥
౮ శివాగ్రేకాశ్మీరాసరవుళిపులిహాంసకళికా।
తథానాడీక్షుల్లీత్రిపురిపురికాండీపఘురుచీ॥
గదాతక్వాశుద్ధాఖరిచుళివసంతేసురిపురా।
సదాకాలేభోగస్మరసగోరాటిసహితమ్॥

అని యిట్లు క్షేత్రమహాత్మ్యమందున్నదనియు చరమశ్లోకమునందు చెప్ప బడిన పదార్థములన్నియు నిత్యము భోగమగుననియు పండాలని॥

శ్రీశివప్రసాదమునుగురించి.

౧ స్థావరేషుచర్వేషు శైవవైష్ణవకేష్వపి।
యదిసాధరణోపిస్యాత్తదాగ్రాహ్యంహితద్వసు॥
౨ అసాధారణత్వేవంబుద్ధిర్యదిమహాత్మనాం।
తదానగ్రాహ్యమేవస్యాత్తద్ద్రవ్యంకణమాత్రకం॥
౩ శంభుఃపరాత్పరతరస్సర్వదేవాదికఃప్రభుః॥
గాయత్రీవల్లభశ్చైకోబ్రహ్మణ్యోబ్రహ్మవర్ధనః॥
౪ నగ్రాహ్యంహరవిష్ణ్వోర్హి నమమేతి సమర్పితం।
తేనస్వస్వత్వసంత్యాగః పరస్వత్వసమర్పణం॥
౫ మహాత్మనోః పరిత్యక్తంనగ్రాహ్యంధనమప్యపి।
నివేదితాన్నభోక్తౄణాంవిప్రాణాందేవతార్పణే॥
౬ నశాపఃప్రత్యవాయోవానాపిదేవాపచారితా।
సంప్రోక్ష్యాన్నంవ్యాహృతిభిఃప్రాణాపానాదిపంచభిః॥
౭ నివేదయామిదేవేశప్రసాదాన్నంమహాత్మనే।
భుక్త్వాయథేష్టందేవేశప్రసాదంకర్తుమర్హసి॥
౮ ఏవంనివేదయిత్వాన్నంతదుచ్ఛిష్టంతతశ్చరేత్।
తదన్నంభుంజతాంన్యాణాంపాపంనశ్యతితత్క్షణాత్॥
౯ పవిత్రంభవతేవస్మ్మమలినంపతితంచయతు।
మహాపాతకసంయుక్తంసంయుక్తముపపాతకైః॥
౧౦ జాతిభ్రంశకరైర్యుక్తంమలినీకరణైరపి।
సంకలీకరణైరన్యైఃప్రకాశకృతపాతకైః॥
౧౧ రహస్యకృతపాపాద్యైఃమగమ్యాగమనైరపి।
సర్వేషామపిపాపానాంప్రాయశ్చిత్తోహినిశ్చితః॥
౧౨ శివతీర్థప్రసాదౌహిభక్తానాంశుభయంకరౌ।
తీర్థప్రసాదమాహాత్మ్యంశంకరస్యమహాత్మనః॥
౧౩ వాలంవక్తుంవిధిర్యత్రశివతత్వప్రకాశనాత్।
కింపునర్మానుషస్తత్రకీటానాంకాగతిఃపరా॥

౧౪ శివనిర్మాల్యసేకైవగంగాత్రిపథగానదీ।
పవిత్రయతిలోకాంస్త్రీన్ప్రత్యక్షంసర్వజంతుషు॥
౧౫ ఏవంతీర్థప్రసాదంశ్చలోకాన్రక్షతిశాంభవః॥ ఇత్యాది॥
౧౬ అన్నంశివార్పితంసారంపత్రంపుష్పంఫలంజలం।
యచ్ఛివార్పితంవస్తునిస్సారంనిష్ఫలంవిదుః।
౧౭ శివపూజాశివధ్యానంశివంస్మరణంతథా।
మహాదేవకథాసక్తిర్నాల్పస్యతపసఃఫలం॥
౧౮ జన్మాంతరసహస్రేషుతపోధ్యానసమాధిభిః।
నరాణాంక్షీణపాపానాంశివేభక్తిఃప్రజాయతే॥
౧౯ ముక్తిరిచ్ఛతిచేన్మర్త్యశ్శివార్చనపరోభవేత్।
శివార్చనంవినాముక్తిర్నలభ్యాజన్మకోటిభిః॥
౨౦ నరాణాంసహస్రేణలభ్యంకైవల్యముత్తమం।
ఈశ్వరానుగ్రహాదేవలభ్యంకైవల్యముత్తమం॥
౨౧ ఈశ్వరానుగ్రహాదేవపుంసామద్వైతవాసనా।
మహామాయాపరిక్షీణసత్వానాంనోపజాయతే॥
౨౨ దేవతాంతరభక్తిర్హిశివభక్తేర్హికారణం।
శివభక్త్యాజ్ఞానసిద్ధిశ్శివోహిజ్ఞానదాయకః॥
౨౩ బ్రాహ్మణశ్శివభక్తస్సన్ముచ్యతేకర్మబంధనైః।
అతోన్యథాపతన్మానస్సంసారాంబుధౌనిమజ్జతి॥
౨౪ యస్తుపాపీదురాచారీదేవబ్రహ్మణనిందకః।
కథంతస్యశివేభక్తిఃకల్పకోటిశతైరపి॥
౨౫ తస్యైతానివినశ్యంతిపాపినఃపాపకారణాత్।
ఆయుశ్శ్రీర్యశోధైర్యంలోకావృద్ధాశ్శివస్మృతిః॥
౨౬ దేవతాంతరమాశ్రిత్యయదిదూషయతేహరం।
తస్యజన్మసహస్రేషునరకేనియతాస్థితిః॥
౨౭ నాలంతత్రక్షణంకర్తుందేవతాంతరముత్తమం।
రాజాపచారిభృత్యానామాత్రముష్ణ్వజనోయథా॥
౨౮ నతస్యపుణ్యఫలతిదూషణాచ్ఛివసదాహినం।
దూషకోనరకంయాతియావదాచంద్రతారకం॥

౨౯ లినింద్యశంకరందేవంద క్షేజానాతితత్ఫలం।
తత్సంసర్గవశాత్సర్వేదేహాఅపిచసంసదీత్యాది॥
౩౦ శ్రవణాచ్ఛివనిందాయాదేవానాంగిరిదృశీ।
కింపునర్ధ్యానవాక్యంభుఘదయాశ్రవణేనచ॥
౩౧ భృగుశ్శాపందత్వాహిమనంన్యపరమేశ్వరం।
దృష్ట్వాచతుశిరోభంగంస్వస్యశ్మశ్రువిలోపనం॥
౩౨ భయలజ్జాపరీతాంగోదళకానాసహకాతాంగతః।
శ్మశ్రువిహీనముఖందృష్ట్వావిధహాశ్చపాపినః॥
33 వంధ్యసాపిచషండస్యసదుఃఖైఃపరిభూయతే।
శాపందద్వాభృగుర్విప్రశివమాయాపిమోహితః॥
౩౪ నజానాతిశివందేవంశివతత్వంమరాసదమ్।
నష్టధీర్నష్టవిజ్ఞానఃపాపకృల్లోమానవోయథా॥
౩౫ నచకాళింకానపద్మాంకానవజాంకాయతఃప్రజా।
లింగాంకాంచభగాంకాంచతస్మాన్మాహేశ్వరీప్రజా॥
౩౬ అధిష్ఠానంచజగతాముపాదానంచకారణమ్।
నాన్యోధికోస్తిసర్వజ్ఞోన్నియంతుఃపరమేశ్వరాత్॥

అని యిత్యాదిశ్లోకపరంపరలచే సవిస్తరంబుగా శ్రీశివప్రసాద మహిమాదికము స్కాందధర్మఖండములో నిరూపింపబడియున్నది.

శ్రీభువనేశ్వరాలయము బహూన్నతముగాను సుందరముగాను ప్రకాశింపుచున్నది దీనిశిఖరమందు త్రిశూలంబునుగాదు చక్రంబునుగాదు అది పినాకమనెడు శివధనుస్సని పండాలుచెప్పిరి ఆలయమునుచుట్టును [illegible]మందిరములున్నవి వానిలోను ౧ ఏకామ్రేశ్వరుడు ౨ విశ్వేశ్వరుడు ౩ ఉగ్రేశ్వరుడు ౪ లడకేశ్వరుడు అనగా బాలేశ్వరుడు ౫ లవణేశ్వరుడు ౬ చిత్రగుప్తేశ్వరుడు ౭ వైద్యనాథేశ్వరుడు ౮ శబరేశ్వరుడు ౯ జంబుకేశ్వరుడు ౧౦ సోమేశ్వరుడు ౧౧ ఉత్తరేశ్వరుడు అనియేకాదశరుద్రులును.

౧ గణేశుడు ౨ భువనేశ్వరి ౩ కుమారస్వామి ౪ వృషభము ౫ చండరుద్రుడు ౬ కల్పవృక్షము ౭ సావిత్రి ౮ లింగరాజు ౯ పార్వతి వీరందరూ యథోచితస్థానములయందున్నారు.

(గణేశప్రార్థన.)

౧ విఘ్నేశ్వరనమస్తుభ్యం సర్వసిద్ధిప్రదాయక।
అవిఘ్నంభువనేశస్య దర్శనందేహిమేప్రభో॥

(భువనేశ్వరీప్రార్థన.)

౨ గోపాలినినమస్తేస్తుకృత్తివాసోనితంబిని।
పుత్రానిపౌత్రానిశ్రియంకీర్తిం దేహిమే భువనేశ్వరీ।

(కుమారస్వామిప్రార్థన.)

3 క్రౌంచహంత్రేనమస్తుభ్యం పార్వతీప్రియవర్ధన।
దేహిమేనాకసేనానీ వీర్యంతేజోబలంధృతిం॥

(వృషభప్రార్థన.)

౪ నమస్తేపరమానంద సర్వతీర్థఫలంప్రద।
యజ్ఞరోమనమస్తేస్తు శివప్రీతింప్రయచ్ఛమే॥

(చండరుద్రప్రార్థన.)

౫ చండరుద్రనమస్తేస్తు దేవానాంప్రీతివర్ధన।
దర్శనంతవమేదేహి తేజోవీర్యంధృతింజలం॥

(కల్పవృక్షప్రార్థన.)

౬ కల్పవృక్షనమస్తేస్తు కల్పనాసిద్ధదాయక।
బ్రహ్మవిష్ణుశివధ్యేయ దేహిమేవాంఛితంఫలం॥

(సావిత్రీప్రార్థన.)

౭ వేదమాతర్నమస్తేస్తు సావిత్రీరూపధారిణీ।
బ్రహ్మప్రజ్ఞాంచమేధాంచ దేహి విశ్వప్రకాశిని॥

(లింగరాజప్రార్థన.)

౮ కృత్తివాసోనమస్తేస్తు లింగరాజమహేశ్వర।
నమస్త్రిభువనేశాయనమస్తేకృత్తివాసరే
త్వద్దర్శనఫలందేహి మోక్షసాధనమీశ్వర॥

(పార్వతీప్రార్థన)

౯ అన్నపూర్ణేసదాపూర్ణే పుణ్యేశంకరప్రాణవల్లభే
జ్ఞానవైరాగ్యసిద్ధ్యర్థం భిక్షాంమేదేహిపార్వతి॥

(శ్రీభువనేశ్వరదర్శనక్రమము.)

౧ వినాయకం ప్రథమతో సేవించ్య ఢుంఢం ప్రపృష్ఠం తథా।
గణాధ్యక్షం కల్పవృక్షం గాయత్రీ సాంబమీశ్వరమ్

౨ అష్టమూర్తిక్రమేణైవ దర్శనం క్రియతే యది
అశ్వమేధసహస్రాణాం ఫలం ప్రాప్నోతి మానవః॥

ఈ ప్రకారముగా తత్తద్దేవతా దర్శనము చేయవలయును శ్రీభువనేశ్వరస్వామివారి దర్శనమునకు బోవునప్పుడు మందిరములో సోపానక్రమము చాలా లోతుగా దిగి పోవలయును శ్రీ కాశీ కేదారేశ్వర లింగమువలెనే యీ భువనేశ్వరస్వామి వారి లింగము బండరాయివలెనే బారెడు వెడల్పు గలిగి గుండ్రముగా ప్రకాశించుచున్నది సర్వజన సాధారణముగా దర్శనస్పర్శన యోగ్యమై యుండునట్టి బిందుసరస్తీరమందు బ్రహ్మాలయ మున్నది.

గయాక్షేత్రములో గయాయనియును ఇక్కడికి సమీపముననున్న యాజపూరు నాభిగయా [illegible] ప్రసిద్ధికెక్కి యున్నది॥

శ్రీపురుషోత్తమక్షేత్రమనెడు నామాంతరముగల శ్రీజగన్నాథక్షేత్రము సముద్రతీరమందు యథోచితోన్నతమై మోక్షద్వారమనెడు పేరుగల నీలాచలమందు శ్రీసుభద్రాబలభద్రాన్వితులయిన శ్రీజగన్నాథస్వామివారికాస్పదంబయియుండు రాత్నమ్మిత మందిరంబునకు [illegible] గలదయి శ్రీస్వామివారి తేరునడుచుటకు తగిన విశాలవీధి గలదయి తత్తదుత్సవకాలములయందు శ్రీస్వామివారిని వేంచేయజేయదగిన [illegible] మంటపములు అనేకములు గలవయి నిరంతర [illegible] ప్రసాదము చేతంబయి సకల సమయ సర్వజనసాధారణ [illegible] అనతి దూర్వావానవతి సౌందర్యపూరితమైన [illegible] రాత్రయాత్రిక ప్రవర్తానేక [illegible] వహీ సత్కళా [illegible] ప్రకాశించుచున్నది ఊరికి తూర్పుగా [illegible] శ్రీస్వామివారు నివసింపదగినట్టియు [illegible] మందిరంబులుగలవయి [illegible] శ్రీస్వామివారి [illegible]

సిలుగిరియందు బహూన్నతమును బహువిచిత్రశిల్పానల్పంబయి యాగ్నేయభా
గమందువిచిత్రవిశాలపాకశాలగలదైదాని నైరృతిగానత్తుయవటవృక్షము గలదై
వటవిటపికిబడమటి తటమందు జ్ఞానులు [illegible] సర్ధిష్టింప
దగిన ముక్తిమంటపముగలదై దానికిబశ్చిమగా రోహిణీమంటప [illegible]
మంటపంబులుగలదయి దీర్ఘతరసన్నిధి మంటపాను బంధంబుగలదయి దశిణ
నమూత్రి బ్రహ్మానందజనకంబుగ ప్రకాశింపుచున్నది గర్భాలయములో నిరు
ప్రక్కలను వెనుకను ప్రవదే [illegible] కొంతయవకాశము గలుగునట్లు సు
మారు ౩ మూర్ల యెత్తుగల మంటపముపైని కుడివైపు ధవళవర్ణుడైన శ్రీబల
భద్రస్వామియు నెడమవయిపు నీలవర్ణుడైన శ్రీజగన్నాథస్వామియు నడుమ
పింగళ వర్ణియైన శ్రీసుభద్రాదేవియు [illegible] మూర్తు
లై ప్రకాశింపుచుండిరి ముందుగా శ్రీజగన్నాథస్వామిని తరువాత శ్రీసుభ
ద్రాదేవిని కొనకుబలభద్రస్వామిని దర్శించుట యాచారమయియున్నది అరుణ
ణోదయాది శయనాంపర్యంతము ౬౦ విని యోగములు శ్రీస్వామివారి సన్ని
ధిలో చెల్లింపుచుందురట భోగసమయములో చూరరానివారు అనగా [illegible]
లు భ్రష్టవతులు వేశ్యలు మొదలయినవారు తెలియక కోవెలలోసన్నిధికి వచ్చి
నయెడల సదరుభోగము చెల్లనేచెల్లదట ఆపదార్థములన్నియు కోవెలయా
వరణములోనేయున్న పాడునూతిలో పారబోసి మరలనంతభోగము పచనము
చేసి నివేదింతురట నివేదనకాలమందు పూజాపండాతన హస్తోదకములో శ్రీ
స్వామివారినిధ్యానించునప్పుడు అదీటిలో ప్రతిబింబించనినాడు కోవెలలోని జను
లను బరీక్షింపగానటి యస్పృశ్యులు దొరుకుదురట అరగింపయిన వెంటనే
సన్నిధిలోగాని అక్షయవటముక్రిందగాని సర్వవర్ణసాధారణముగా ప [illegible]
గూడి యెంగిలి పట్టింపులేకుండునట్లు ప్రసాదస్వీకారము సేయుట శిష్టాచార
ము జరుగుచున్నదట ఇటీవల చిరకాలమునుండి భక్తిచేతగాని రక్తిచేతగాని
నక్రమశిక్షణము కాదగినందూరములో నైతము [illegible] వ్యవస్థచేసి
వ ప్రసాదముభక్షించుట విచ్ఛలవిడిగా జరుగుచున్నది ౧ మూర్తిదర్శనము
గునంత దూరములో ప్రసాదస్వీకారము సేయుట ప్రథమపక్షము ౨ కోవెల
వెలుపట భక్షించుట రెండవపక్షము ౩ [illegible] మూడవపక్షము అనియిట్లు
పండితులు ప్రసంగింపుచుండిరి సర్వసాధారణముగా ప్రసాదము భ
క్షించుటను గురించి.

శ్లో॥ ప్రవృత్తైర్భైరవీ యంత్రే సర్వే వర్ణాద్విజాతయః
నివృత్తయుర్భైరవీయంత్రే సర్వే వర్ణాః పృథక్పృథక్॥

అనేడు మంత్రశాస్త్రవచనమును ప్రమాణముచేసుకొని శ్రీశంకరాచార్య స్వాములవారు యథావిధిగా భైరవీయంత్ర స్థాపనచేసి యుండిరి గనుక తదాదిగా నేటివరకునది సదాచారముగా జరుగుచున్నది పీఠమందు యంత్రస్థాపనయున్నట్లు పండాలుకూడా చెప్పియుండిరి కాబట్టిదానినిబట్టియో లేక యీక్షేత్రమందనుదహరింపబడుచున్న బ్రహ్మాండపురాణస్థ ప్రసాదవయిభవ ప్రతిపాదశ్లోకపరంపర ప్రమాణముగా నవలంబించుటంబట్టియో సర్వవర్ణ సాధారణముగాను విచ్చలవిడిగాను భక్తులిందు ప్రసాదభక్షణము సేయుచున్నారు ఇచ్చట వర్ణభేదముల పట్టింపుగాని యెంగిలిపట్టింపుగానిలేదు॥

ఇదిముక్తిస్థలంబుగావునను ముక్తిదశలో వర్ణతారతమ్యములేదు గావునను ఇందున్నంతవరకుగాని దీనిసేవించినది మొదలుగాంగాని భక్తులందరును జీవన్ముక్తులేయగుదురు గావునను తత్తన్నిచ్ఛానుకూలముగా శ్రీజగన్నాయకాన్న ప్రసాదము భుజించుటకును తద్వారాతరించుటకును సంశయించవలదు

(శౌనక ఉవాచ.)

౧. శ్రుతంమయి క్షేత్రమాహాత్మ్యం జగన్నాథస్యసువ్రతం
మహాప్రసాదమాహాత్మ్యం భవతాసూచితంపురా॥
౨ యస్యభక్షణమాత్రేణ జీవన్ముక్తోభవేన్నరః
మహాప్రసాదమాహాత్మ్యం శ్రోతుమిచ్ఛామివిస్తరాత్॥

(సూత ఉవాచ.)

౩ శృణుధ్వంమునిశార్దూలా ప్రసాదమహిమాహరేః
యథాశ్రుతంప్రవక్ష్యామి సర్వలోకమలాపహం॥
౪ వక్తుంవర్షసహస్రైర్వానశక్యాచ్ఛక్రశేషవా।
నారదాయపురాప్రోక్తంజగన్నాథేనయత్స్వయం॥
౫ ఏకదానారదోలోకాన్పర్యటన్పృథివీతలే।
ఆససాదాశ్రమంకండోః శ్రీమద్వైష్ణవసంకులం॥
౬ తత్రైవకీర్తయన్విష్ణోఃకీర్తింకలిమలాపహాం।
శుశ్రావకంఠునాప్రోక్తంజగన్నాథస్యవైభవం॥

౭ తతోనైవేద్యమాహాత్మ్యంశ్రుత్వావిస్మితమాః।
పురుషోత్తమంజగామాశుయత్రదారుమయోహరిః॥
౮ తత్రగత్వాజగన్నాథంప్రసన్నంభక్తవత్సలం।
అస్తౌషీపరయాభక్త్యామహాపురుషమవ్యయం॥
౯ తతఃప్రసన్నోప్రసన్నోభగవాన్బ్రహ్మపుత్రేణసంస్తుతః।
స్వవక్షోలంబినీమాలాందదౌతస్మైకృపానిధిః॥
౧౦ లబ్ధ్వామాలాందివ్యగంధాంనారదోభక్తవత్సలాత్।
ప్రహర్షమతులంలేభేపర్వణీవమహార్ణవః॥
౧౧ ననర్తవాదయన్వీణాంమహతీస్వరశోభితాం।
దృష్ట్వాభక్తింనారదస్యజహర్షజగతాంపతిః॥
౧౨ జ్ఞాత్వాప్రసన్నందేవేశంహర్షనిర్భరమానసః।
మహాప్రసాదమాహాత్మ్యంపప్రచ్ఛవినయాన్వితః॥

నారద ఉవాచ.

౧౩ దేవదేవేశమేబ్రూహిత్వత్ప్రసాదస్యవైభవం।
భవత్ప్రసాదమాహాత్మ్యంభవాన్వేత్తినచాపరః॥

సూత ఉవాచ.

౧౪ వనాద్యస్యవచనశ్శ్రుత్వా ప్రహృష్యన్కరుణానిధిః
వహస్యంకదయామాస స్వనివేదితవైభవం॥

(శ్రీభగవానువాచ.)

౧౫ బహూనిసంతిక్షేత్రాణి పుణ్యానిమమనారద।
ముక్తిదానినృణాంవిద్ధి దేహంమేపురుషోత్తమం॥
౧౬ క్షేత్రోత్తమేస్మిన్భూతాని స్థావరాణిచరాణిచ
తానిసర్వాణిపుణ్యాని మద్రూపాణ్యేవనారద॥
౧౭ పురుషోత్తమయాత్రాయాం యస్యచిత్తం ప్రవర్తతే।
తస్యముక్తిప్రదాస్యామికిముతాగచ్ఛతస్స్వయం॥
౧౮ బ్రహ్మజ్ఞానేనముచ్యంతేయోగినోపీతకల్మషాః।
అత్రసర్వేపిముచ్యంతేమత్ప్రసాదనిషేవణాత్॥
౧౯ మత్ప్రసాదంతుయోశ్నాతియస్సుభక్త్యాప్రయచ్ఛతి।
తావుభౌపుణ్యకర్మాణౌముక్తేర్దాయభాదినౌ॥

౨౦ రథ్యాంతరేగృహేవాపిప్రదత్తంయేనకాంచనా।
మత్ప్రసాదంతుయోశ్నాతితస్యాహంముక్తిందదామ్యహం॥

౨౧ రథ్యాంతరేవాపతితంమునీంద్రక్రీతంచవా [illegible] శ్వపచేనవాపి।
యోశ్నాతిసద్యఃప్రయతఃప్రసాదంమమదాస్యే [illegible] వదదామిముక్తిం

౨౨ దేశఃకాలశ్చపాత్రంచపునాతిప్రయతాన్ [illegible] క్వచిత్।
దేశఃకాలశ్చపాత్రంచమత్ప్రసాదేనవిద్యతే॥

౨3 శ్వపాకేనాపివాదత్తంమత్ప్రసాదంసుపావనం।
అశ్నీయాత్ప్రయతోభక్త్యాపాత్రకాలాన్నచారయేత్॥

౨౪ యత్రపాచయతేలక్ష్మీర్భోక్తాహంయజ్ఞభుక్స్వయం।
భోక్తవ్యంమునిభిస్సర్వైఃపాత్రకాలావిచారణా॥

౨౫ వాంఛంతిసకలాదేవామత్ప్రసాదంసుపావనం।
యాచంతేభిక్షురూపేణకింపునర్వివిధామనుషాః॥

౨౬ తపస్వినోపిలోకేశాఃప్రతిపశ్యాగ్నిహోత్రిణః।
భుక్త్వాంతిమత్ప్రసాదేనకృపాదత్తేననారద॥

౨౭ యథాసువర్ణేకారస్పర్శేచస్పర్శదోషోనవిద్యతే।
[illegible] త్తైవమమసైవేద్యేస్పర్శదోషోనవిద్యతే॥

౨౮ క్షేత్రేస్మిన్మత్ప్రసాదంయో [illegible] కయా।
అపిమర్త్యోక్తి [illegible] క్రిమిభుక్భవేన్నసః॥

౨౯ శ్వపాకోపహృతంవాపిమత్ప్రసాదంతుయస్త్యజేత్।
తస్యముక్తిఫలంహంతచ్యుతమేవనసంశయః॥

30 యోశ్నాతిప్రణతోనిత్యంమత్ప్రసాదంసుపావనం
సోశ్నాతిసర్వదా [illegible] మహాసహాపిపశ్చితా॥

3౧ మన్నైవేద్యంభోక్తాయోమన్నామభజతోవినః।
మ [illegible] నస్యంతంచైదదాచన॥

3౨ మన్నైవేద్య [illegible] యాతిమానవః।
సప్తసప్తకులో [illegible] క్రతుసహస్రకాణ॥

33 యథాసుధాం [illegible] సర్వస్యా [illegible] దేశతః।
చండాలవాటికాయాంవామత్ప్రసాదంసుపావనం॥

3౪ మత్ప్రసాదంసుధా దేవానపిదుర్లభం [illegible] పావన

యస్స్నైవ తేప్రతిదినం తస్యముక్తిః కరేస్థితా॥

౩౫ శుచిర్వాప్యనాచారో జ్ఞాత్వాప్యత్యాథ మోహితః।
యోమత్స్యస్నానంసేవేతసముక్తః సర్వయోగభాగ్భవేత్॥

౩౬ మత్స్యోదతీర్థసేవా చ యన్నివేదనభోజనం।
దహత్యాజన్మజం పాపంతూలరాశిమివానలః॥

౩౭ నహత్యాక్షితదోషోస్తినహాప్రస్పర్శనస్తథా।
నప్రతిగ్రహదోషోస్తి మత్స్యస్నానేసుపావనే॥

౩౮ అస్నాతోవ్యథవాస్నాతో మత్స్యస్నానంసుపావనం।
ప్రాప్తమాత్రేణయోస్నాతి సబాహ్యాభ్యంతరంశుచిః॥

౩౯ చండాలైర్యత్రపాస్పృష్టంగంగావారినదూష్యతే।
తద్వైవమత్స్యనైవేద్యంస్పృష్టంకేనాపివారద॥

౪౦ మత్స్యస్నానేనయోవిప్రో హవ్యకవ్యంపచేత్।
దేవానాంచపితౄణాంచతదానంత్యాయకల్పతే॥

౪౧ పితౄణాంమత్స్యస్నానేనపిండదానంచరేత్।
ఆమాయంవాప్యదాహేవాతదక్షయఫలంభవేత్॥

౪౨ మత్స్యస్నానోద్భవేతీర్థే నపత్యశ్రాద్ధంకరోతియః।
నచండాలోభవేద్విప్రోభోక్తాచనరకంవ్రజేత్॥

క్షేత్రవివాదయోనియోను ఇతిగాహ్యం.

౪౩ యోమత్స్యస్నానంనాశ్నాతిశూద్రస్పృష్టమితిద్విజః।
సనికృష్టోభవేత్సద్యశ్చండాలాదధమోభవేత్॥

౪౪ ఉపవాసదినేవాపిమత్స్యస్నానంసుపావనం।
అన్నాదిలోపహ్యాతంభోక్తానసస్మైపతితోభవేత్॥

౪౫ చాండా[illegible]తానిచ।
మత్స్యస్నానస్య[illegible]॥

౪౬ [illegible]మత్స్యస్నానభోజనే।
[illegible]

౪౭ చండాల[illegible]మత్స్యస్నానంసుపావనం
[illegible]

౪౮ [illegible]

తావచ్చతుర్భుజో జ్ఞేయ స్సతుభక్త్యద్విజైర్మునే॥
౪౯ దేహోయస్యాపిదమనం మదీయం వర్తతేమునే
ప్రదక్షిణం ప్రకుర్వీత తస్యదేహోవసామ్యహం॥
౫౦ శరీరంయస్యకస్యాపి దమనామోదవాసితం
సగంధర్వస్సర్వజ్ఞ స్సజీవన్ముక్తఉచ్యతే॥
౫౧ యోంవైస్వమూర్ధ్నాదమనందధాతిసముక్తిసాం ప్రాజ్యసదేకకీటవా
యోంశాపిభక్త్యస్సహమత్ప్రసాదంబ్రహ్మేమృత (విష్ణు) జేపిచాన్నుతే
౫౨ మహాస్త్రంనిందయేద్యస్తు మమనిందాంకరోతిసః
మద్భక్తేనేనయత్పుణ్యం తత్సర్వంనిష్ఫలంభవేత్
౫౩ శుద్ధ్యంతుసర్వపాపాని మత్ప్రసాదనిషేవణాత్
ప్రసాదలంఘనేపాపం నశుద్ధ్యతికదాచన
౫౪ మన్నామకీర్తనంవాపి మత్ప్రసాదంతథోదరే
దమనంయస్యవైమూర్ధ్నిం సముక్తోనసంశయః
౫౫ తస్మాత్సర్వప్రయత్నేన మత్ప్రసాదంసుపావనం
భోజ్యంద్విజైస్తుమద్భక్తైస్తత్సాయుజ్యఫలేప్సుభిః
౫౬ ఇతితేగుహ్యమాఖ్యాతం మత్ప్రసాదస్యవైభవం
యస్యశ్రవణమాత్రేణ పాతక్యపిసశుద్ధ్యతి
౫౭ త్వయాకోప్యంనవక్తవ్యం వికల్పోపహతాత్మనే
శుద్ధాయభక్తియుక్తాయ వక్తవ్యంతత్పరాయచ

(సూతఉవాచ.)

౫౮ ఇత్యుక్త్వాసభగవాన్ స్తస్మై స్వప్రసాదంసుదుర్లభం
దదౌవినయసమ్మోదిరు కృపయాపరయామునే
౫౯ లబ్ధ్వాప్రసాదంసముని ర్జీవన్ముక్తోబభూవహ
ఉవాససుచిరంకాలం గాయత్రస్స్య శోభలం
౬౦ ఏతత్సర్వసమాఖ్యాతం తుభ్యంసంపృష్టవేమునా
మయాపినారద దేవ వికారాంసాంప్రతంమునే
౬౧ మార్కండేయః కృత్స్నే గోష్టీణాంచమహాకథా
ఇంద్రద్యుమ్నమహీదేస్నాత్వా ర్జనజన్మనవిద్యతే

౬౨ ద్వాదశాబ్దతతీర్థానాం పంచతీర్థఫలమితిస్మృతం।
సేవనం పంచతీర్థస్య పతితానాంచపావనః॥

౬౩. జగన్నాథముఖం దృష్ట్వా - దేశాంతరగతోపివా।
సాయుజ్యం సమవాప్నోతి దేహాంతే యోగిదుర్లభం॥

౬౪. స్తనపిక్షేత్రవిమలాదేవీస్యాదధిదేవతా।
క్షేత్రపాలోనృసింహస్స్యాత్ జగన్నాథస్శివస్స్వయం॥

౬౫. నీలాచలనివాసాయ నిత్యాయపరమాత్మనే।
సుభద్రాప్రాణనాథాయ జగన్నాథాయమంగళం॥

ఇతిశ్రీబ్రహ్మాండపురాణే విష్ణురహస్యక్షేత్రమహాత్మ్యే మహాప్రసాద వైభవంనామ చత్వారింశదుత్తరద్విశతతమోధ్యాయః॥ ౨౪౦॥ అధ్యాయము నందు ఇట్లు చెప్పబడి యున్నది.

పైనివ్రాసిన శ్లోకముల ప్రకారము నారదమహాముని శ్రీ జగన్నాథ ముఖవచనంబులవలన తెలిసిన ప్రసాదమహిమను సమగ్రముగా నెరింగి యానంద రసమందు నిజాభిప్రాయ సూచకంబుగా మహాప్రసాదమహిమ యను పేరుగల నొకగ్రంథము రచియించి దానిలో శ్రీ వేదవ్యాసాది మహర్షి ప్రణీత బహు పురాణేతిహాసాది ప్రమాణంబులు చూపించియుండెను అవి యెవ్వియన్నను.

౧. బ్రహ్మాండపురాణము, ౨. కాశీఖండము, ౩. గరుడపురాణము. ౪. పద్మపురాణము. ౫. విష్ణురహస్యము, ౬. స్కాందము. ౭. బృహద్విష్ణుపురాణము, ౮. వాయుపురాణము, ౯. తత్వయామళము, ౧౦. శివపురాణము. ౧౧. విష్ణుపురాణము, ౧౨. కూర్మపురాణము, ౧౩. విష్ణుధర్మము ౧౪. బ్రహ్మాండపురాణము, ౧౫. బ్రహ్మయామళము, ౧౬. పురుషోత్తమ క్షేత్రమాహాత్మ్యము, ౧౭. భవిష్యపురాణము, ౧౮. అంగిరసపురాణము ౧౯. బృహద్యామళము, ౨౦. ఆగ్నేయపురాణము, ౨౧. నృసింహపురాణము, ౨౨. లఘుభాగవతము.

వీనిలో ప్రధానముగా క్షేత్రమహిమ వర్ణింపబడియున్నది.

కాశీ రామేశ్వర

(౧. పద్మపురాణములో శ్లోకము)

౧. యస్మాత్సన్నపతిర్భేదో జగన్నాథోజనార్దనః।
అన్నపూర్ణా సుభద్రాస్యా త్తాంవినా న్నముద్భవేత్॥
అని శివకేశవులకు అన్నపూర్ణాసుభద్రలకు భేదములేకనే జెప్పబడినది.
మరియునందే.

౨. కింక్లిశ్యంతిజనాదేవి సంసారవ్యాధిపీడితాః।
నియతం ముక్తిమేష్యంతి జగన్నాథాన్నభక్షణాత్॥

3. అవిముక్తేమృతానాంతు యధాముక్తిర్వరాననా।
ఏవంతం ముక్తిభాజస్సే జగన్నాథాన్నభక్షకాః॥
అని యిట్లు చెప్పబడియున్నవి.

౪. వరాహపురాణము, రుద్రయామళము, బ్రహ్మరహస్యము, స్కాం
దము, వీట్లిలో వ్యాసాగస్త్య కౌండిల్యసూక్తులు ప్రసాదమహి
మనుగురించి పెక్కు-గానున్నవి.

౫. విష్ణురహస్య మందలి ౨౮వ అధ్యాయమున పైని వ్రాయబడి యున్నది
గదా. అది ౧౫ - వ [illegible] చింతామణిలో [illegible]
గాని శ్లోకములు జపియైనై యున్నవి.

౬. భగవదింద్రద్యుమ్న సంవాదము - బ్రహ్మపురాణము - [illegible]
పురాణము - ఇందు స్నానాభిషేకాది ప్రశంసను విశేషించి కలదు.

శ్లో. డోలాయమానం గోవింద మంచస్థం మధుసూదనం।
రథస్థం వామనం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే॥ ౭.

౮. శయనోత్థాపనేకృష్ణం సేవస్వ [illegible]।
హలాయుధం సుభద్రాంచ హరేత్పాపం వ్రజం [illegible]॥
అని యిట్లు తత్తదుత్సవములయందు గాని ప్రతిదిన ప్రతిసమయమందు గాని
దర్శనము చేసినవారికి గలుగు ఫలములు విశేషించి చెప్పబడియున్నవి.

౧. దివాపదర్శనం పుణ్యం రాత్రౌ దశగుణం భవేత్।
విష్ణుసాయుజ్యమాప్నోతి దృష్ట్వా దేవం యథా [illegible]॥

౨. [illegible] పరహరంకించిత్ [illegible] త్రయం [illegible]।
[illegible] జగన్నాథావలోకనాత్॥

యాత్రాదర్పణము.

(విష్ణు[illegible].——బ్రహ్మపురాణములోను వ్యాసవాక్యము.)

౩. క్షేత్రరాజ స్తవ క్షేత్రం దీర్ఘ రాజో మహోదధిః।
వృక్షరాజో వటస్సోయం దేవరాట్ భివాక్ప్రభో:।

౪. నమస్తే వాసుదేవాయ నమస్సంకర్షణాయచ।
ప్రద్యుమ్నాయ నమస్తుభ్యం మాంసముద్ధర సంసృతేః॥

౫. నీలాచలశిరోరత్నం నిత్యముక్త నిషేవితం।
సుభద్రారామసహితం త్వాంత్వ ప్రపద్యే కృపానిధిం।

౬. ధన్యోస్మి కృతకృత్యోస్మి త్వత్పాదాంభోజసేవనాత్।
తీర్థయాత్రాదిసఫలా దేవదేవ నమోస్తుతే॥

(అని యిట్లు విశేషములున్నవి).

—*(బ్రహ్మరహస్యమునందు బ్రహ్మవాక్యమున్నది)*—

౭. అహో క్షేత్రస్య మాహాత్మ్యం మహాజ్ఞానసగోచరం।
కోవా వర్ణయితుం శక్తో వర్షాణామయుతైరపి।

౮. పుణ్యాయంతేచ పాపాని మృత్యుర్వైదోత్తమాయతే।
మోక్షాయతేచ సంసారః పురుషోత్తమవాసినామ్॥

౯. జపో జల్పః పదప్రజ్యా ప్రదక్షిణపరిక్రమః।
శయ్యా ప్రణామః పాకంచ భక్షణం యజ్ఞ ఉచ్యతే॥

౧౦. నిద్రాసమాధిః స్త్రీసంగః పరమానందనిర్వృతిః।
సర్వకర్మాణి ధన్యాని క్షేత్రే శ్రీపురుషోత్తమే॥

౧౧. అహోభాగ్యమహోభాగ్యం పురుషోత్తమవాసినాం।
నాస్తికృత్యం పరం తేషాం సాంనిధ్యాజ్జగదీశితుః॥

అని యిట్లు క్షేత్రవాసుల మహిమ చెప్పబడియున్నది.

బృహన్నారసింహ పురాణములో.—

—*(నారదసూక్తి)*—

౧. కించిత్తస్య మాహాత్మ్యం క్షేత్రస్య నృపనందన।
యన్నామకీర్తనాదేవ పీయంతే సకలాంహసః॥

౨. నస్నాననియమస్తత్ర క్షేత్రే శ్రీపురుషోత్తమే।
యాత్రకస్త్రాప్యనూనం స్త క్ష్వాయే కేచిత్పురుషాధమాః॥

3 సాలోక్యమేవయాంత్యాశు నాత్రకార్యావిచారణా
తస్మాత్త్వమపిరాజేంద్ర గచ్ఛశ్రీపురుషోత్తమమ్॥
అని యింద్రద్యుమ్నునిగురించి యుపదేశింపబడినట్లున్నది.

(బృహన్నారదీయములో. శ్లోకము)

౪. పురుషోత్తమసంజ్ఞం తు క్షేత్రంత్రైలోక్యముత్తమం।
మాహాత్మ్యంతస్యవక్ష్యామి తన్నిబోధద్విజోత్తమ॥
౫. దారవీంతనుమాస్థాయ శుద్ధంబ్రహ్మసనాతనం।
చతుర్వర్గమపివ్యాసా మన్యేషాంహీనజన్మనాం॥
౬. సేవనాదేవదేవస్య చతుర్వర్గప్రదోధ్రువం।
అస్మిన్క్షేత్రోత్తమేమృత్వా సర్వేవైకుంఠగామినః॥ అని యున్నది.
(ముక్తిచింతామణిలో చివరను శ్లోకము)
౭. అదృష్ట్వాపిజగన్నాథ మగత్వాపురుషోత్తమమ్।
ముక్తిచింతామణిందృష్ట్వా ముక్తిమాప్నోతిమానవః
౮. శ్యామనీరదనీలసుందరతనుం పూర్ణేందుబింబాననం।
రాజీవోత్పలపత్రనేత్ర యుగళంకారుణ్యవారాంనిధిం।
౯. భక్తానాంసకలార్తినాశనకరం చింతార్థిచింతామణిం।
వందేశ్రీపురుషోత్తమంప్రతిదినం లక్ష్మీనివాసాలయమ్॥
౧౦. ముక్తిచింతామణిర్నామ నారదేనకృతంశుభం।
సుభద్రారామకృష్ణేభ్యః ప్రీత్యర్థంముక్తిదంనృణాం॥
శృణ్వంతియేచసతతం పఠంతిచనరోత్తమాః।
పుస్తకంపూజయేద్భక్త్యా ముక్తింయాంతినసంశయః॥
ఇతి ముక్తిచింతామణి స్సంపూర్ణా అని యున్నవి.)

శ్రీజగన్నాథ ప్రసాదముగాని శ్రీ గంగా జలముగాని యెవ్వ రొసంగినను సంశయింపక భక్తిపూర్వకముగా స్వీకరింపవలయునన్నది. యీ యావద్గ్రంథమునకు సారాంశమై యున్నది।

శ్రీభగవంతునియొక్క మత్స్యకూర్మాది దశావతారములలో తొమ్మిదవదియైన బుద్ధావతారమే యీ శ్రీజగన్నాథస్వామివారగుచుండగా తత్ప్రసాదాది మహిమలిట్టివని పట్టి వక్కాణింపనేల.

స్కాందపురాణములో ౪౪ అధ్యాయములపరిమితిగలదియు శ్రీసాంబమూర్తి వలన స్కందుడు తనకు జెప్పెనని, జైమిని మహాముని మహర్షులకు జెప్పినదియునైన శ్రీపురుషోత్తమ క్షేత్ర మాహాత్మ్య మనెడు సంస్కృత గ్రంథములోని సారాంశ మెట్లన్నను,

శ్రీజగదీశ్వరుండైన పురుషోత్తముండు స్వనామఖ్యాతంబును స్వశరీరభూతంబునగు శ్రీపురుషోత్తమక్షేత్రంబున నిత్యసన్నిహితుండై దారురూపంబున భక్తులకు భుక్తిముక్తు లిచ్చుటకు నెలకొనియె.

ఈ క్షేత్రము దశయోజన విస్తీర్ణమై తీర్థ రాజమైన సముద్రము వలన సికతావ్యాప్తమై మధ్యస్థితనీలాచలో పరివిరాజమానంబై యావిర్భవించె.

ఆదివరాహమూర్తిచే సముద్రమువలననుద్ధరింపబడి సమీకరింపబడిన పృథివింబొడగాంచి కాంచనగర్భుండారత్నగర్భయందు ముండటువలెనే రస్తీర్ణ క్షేత్రాదికంబులం బొడకొల్పి తానట్లు ప్రతిదిన సృష్టిభారని పీడితుండగుచు తనచే సృజింపబడిన జీవులు తాపత్రయాభిభూతులై యుంచున్నందున వారెట్లు తరింతురో యని మిగుల వగచి ముక్తినిదానంబైన పరమేశ్వరుని బహుతెరంగుల బ్రార్థింపగా నవ్వెన్నుండు ప్రసన్నుండై దివ్యరూపంబునం బొడసూపి యో పితామహా నీసంకల్పంబెరింగితి కర్మబద్ధులైన జీవులకనాద్యవిద్య యితరభేద్యంబుగాదు అది బ్రహ్మవిద్యాసనోద్యంబు గావున నేనొక్క యుపాయంబు జెప్పెదవినుము మహానదికి దక్షిణంబును మహోదధికుత్తరంబునగు ప్రదేశంబు సర్వతీర్థఫలప్రదంబు గావున నందున్నవారు పావనులై తరించుదురు ఏకామ్రవనంబు మొదలు దక్షిణసముద్ర తీరంబువరకు నడుగడుగునకు క్రమంబున శ్రేష్ఠతమంబై యున్నయది.

నీమొదలగు దేవతలకైనను దుర్లభంబైన నామాయవలన భూగతంబై ప్రకాశింపుచున్న నీలాద్రియందు నిస్సంగుడనై ప్రళయంబునందు నైతము నశరీరుండనై నేను నెలకొనియుందు శంఖచక్రాది చిహ్నితంబై యిప్పుడు నీచేత జూడబడుచున్న యీరూపంబే నీలాద్రియందున్నది నీవిముందు చూడగలవు ఆ నీలాచలంబుననుమ న్యగ్రోధాకారంబైన కల్పవృక్షంబును దానిమూలతలంబున బడమరగా రోహిణీ కుండంబును గలవు తత్తీరగతుండనగు నన్ను గన్నులారగను గొన్నవారలును రోహిణీకుండ స్నాతులును పరిపూతులై మత్సాయుజ్యంబు

వొందగలరు కాబట్టి నీవు ప్రపద్యతేకిబోయ్య దానిమహిమనీకు నైతమపూర్వ
శ్యకరంబుగాగలదు నీయందుప్రసన్నుండనై యీరహస్యం బెరింగించితినని యి
ట్లావతిచ్చి యద్భుతుప్పుబుం ద్యుతిపాతుండగుడు గిచ్చవడి యద్భుతురాస్యం
జమ్యాత నిదిక్షాష్టంబైన యానిదత్తాష్టస్తలంబునకుంబోయి తదీయమహిమలకును
పూర్వోక్తపూర్వమగాదిదర్శనంబునుగను మనశ్శైర్యంబునొంది కృతార్థుం
డయ్యెనని యిట్లుబృహస్పాదాదుల పూర్వకంబుగా ప్రసంగించుటచే గాక ఏదా
అధ్యాయమందు.

౧ సుభద్రాచారువదనా శరజ్జ్యోత్స్నాసమధారిణీ లక్ష్మీః స్వయం బభూవాత్రే
యా సర్వచైతన్యరూపిణీ.

౨ ఇయం కృష్ణావతారేపి రోహిణీగర్భసంభవా బలభద్రాకృతిజాతా బలరూపస్య చింతనాత్,

౩ క్షణం నసహతే సాపి మోక్తుం ... నతోపస్తాత్ప్రకోపి ప్రాప్తి
కృష్ణస్య బలస్య చ॥

౪ ఏకగర్భప్రసూతత్వాత్ ద్వావప్యసహోదరౌ తతః భగినీ బలదేవస్య త్వేషా
పౌరాణికీ కథా,

౫ పురా హి స్త్రీస్వరూపేణ ... ప్రతిష్ఠితి పునాస్య భగవాన్ విష్ణుః
స్త్రీ ... కమలాలయా,

౬ దేవ ... సతతయోర్వ్యత్యతే పరం కోహ్యస్యాః పుండరీకాక్షా
ద్భ్యావనామమిదం ...

౭ ధ్యాయేద్వ్యా ... సోపంతో బలసంజ్ఞితః తస్యాశక్తిస్వరూపేణ
భగినీ శ్రీః ప్రకీర్తితా,

౮ సుదర్శనంతు యచ్చక్రం సదా విష్ణోః కరే స్థితం శాఖాగ్రస్తంభమధ్య
స్థం తద్రూపం తుతురీయకం,

౯ ఏవంతుమూర్తయస్తేన చతస్రో వై ప్రకాశితాః సర్వాస్తే భగవద్రూ
పే చతుర్ధా దివ్యరూపిణీ.

శ్రీజగన్నాథావతారకథ.

శ్రీకృష్ణావతార కాలమందు శ్రీకృష్ణునిదివ్యసుందర విగ్రహమునుజూచి సుభద్ర తనమనసులోనే మోహించియుండుట సర్వజ్ఞుండైన శ్రీకృష్ణుండెరింగి పూర్వకలియుగంబున కాదియందు సుభద్రా బలభద్రులతో గూడియు నీలగిరి యందు బుద్ధ రూపంబు నవతరించి (పాండ్య) పంతాలనెడు కతిపయ భక్తులతో సల్లాపంబు సలుపుచు వారిచే బూజింపబడుచుండుట యింద్రద్యుమ్నమహారాజు స్వాశ్రిత బ్రాహ్మణునివలననెరింగి సపరివారంబుగావచ్చి తద యపామర జనసంమర్దంబున నంతర్ధానంబునొందినభగవంతుని బ్రార్థించుచున్న యింద్రద్యుమ్న మహారాజునకు స్వప్నదర్శనంబిచ్చి సముద్రములో నుండి కొట్టుకొనివచ్చుచుండగల దారువులను మూర్తులుగా నిర్మింపించి ప్రతిష్ఠించి పూజింపుమనియు మత్స్వస్వరూప [illegible] దర్శనంబు నీయువాడై ఘో [illegible] యున్న యేమానవులనైనను [illegible] నా [illegible] కొన్ని దినంబులలో భగవదుక్త ప్రకారంబు దారువులు పారావారంబులోనుండి తీరంబునకు రాగా చూచి సంతసించి యింతకుమున్నే [illegible] గట్టించిన మందిరంబులో [illegible] ప్రవేశ పెట్టి తదుక్త ప్రకారంబున గుడితలుపులు మూసి [illegible] ౨౧ దినంబులైనపిమ్మట రాజమాత మూర్తినిర్మాణ [illegible] నా [illegible] [illegible] నిర్మాణంబునకు [illegible] కనికరంబునంగదంబు [illegible] [illegible] నయ్యింద్రద్యుమ్నుండు [illegible] కాలకొ [illegible] వశంబున సమయపూర్తికాకుండనే గుడితలుపులు తెరచిచూచి నంతలోనే [illegible] [illegible] మూర్తులను [illegible] పూర్తిలేక [illegible] స్ఫూర్తి గలిగియుండు ఏకాంత జంది [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నీవచ్చటనుండి యిచ్చటికి వచ్చినయీ [illegible] కాలంబు [illegible] [illegible] నయ్యెను [illegible] ననేకయుగంబు లతిక్రమించియు [illegible] భక్తుండై [illegible] గా [illegible] పాండ్య (పంతా) బ్రాహ్మణ [illegible] జరుగుచుం [illegible] చిరకాలము [illegible] భగవత్సంకల్పంబున సంభవించియున్న [illegible] [illegible] పొందక [illegible]

ద్రద్యుమ్నుండు భూలోకంబునకువచ్చి యిచ్చోటుర్ఖునియెదుట నుచ్చైస్స్వరం
బుగా నేస్తుచుం బ్రార్థించుచున్న యప్పార్థివునిపై నప్పార్థసారథి సుప్ర
సన్నుండై గతంబునకు వెతంజెందకుము ప్రతివత్సరంబున రథోత్సవవ్యాజనంబు
నభక్తపయూజంబులో నీపేరం బ్రసిద్ధిజెందిన మందిరంబునకువిచ్చే యిచ్చోటబడి
దినంబులుండి దీనదినంబునకు సంవత్సర దర్శనాధిక ఫలంబొసంగుటయేకాక
నాతుసంప్రీతిగా మున్నునీవు గోదానంబులు సేయునప్పుడాగోవుల డెక్కలనో
క్కల వలనబొడిమి యాపుడమిలోనిమ్న తరోవరుబైన స్నాకెకెలన యింద్రద్యు
మ్నసరోవరంబున స్నానపానదాన ధర్మాదులాచరించిన నరులకు సకలాభీష్ట
ప్రదుండనయ్యెద మరియు నీసంగలభక్తికి ఇహపరలోక సుఖానుభవం నంత
రంబున సాత్వాయుజ్యంబు నొసంగెదనని యజ్జగధీశ్వరుడు పజ్జగోపాలంబులగిం
చెవరియు నట్లనే సకలంబును జరుగుచున్నదనియును క్షేత్రమహాత్మ్యం బె .గిన
పెద్దలవలన విద్దయుద్రాయబడి యున్నది.

ప్రత్యాసాడశుక్ల ద్వితీయాదినంబున శ్రీజగన్నాథ రథోత్సవారంభము
గుడు ప్రతిసంవత్సరంబుదు రథయాత్రాదికార్యంబులగును ఇప్పుడు సముద్రస్నా
నము సేయుటకు తిథివారనియమము లేదు.

శ్రీజగన్నాథ ధ్యానశ్లోకము.

శ్లో॥ నీలాద్రౌ శంఖమధ్యే శతదళకమలే రత్నసింహాసనస్థం।
సర్వాలంకారయుక్తం నవఘనరుచిరం సంయుతం చాగ్రజేన।
భద్రాయావామభాగే రథచరణయుతం బ్రహ్మరుద్రేంద్రవంద్యం।
వేదానాంసారమీశం స్వజనపరివృతం బ్రహ్మదారుస్మరామి॥

యాప్రాచీనశ్లోకమును అనర్ఘగుణపులగు బ్రహ్మశ్రీ కంటమాకి వెంక
టీశ్వర శాస్త్రులవారిచే తొమ్మిది తెలుగులుగా దానిం దెలిగించిన పద్యములన
క్రిందవ్రాయనైనది

౧. సీ॥ నీలాద్రిశంఖాంత రాళసశేషయ భద్రాసనస్థునభ్యంచమోస్తు।
నిజదక్షభాగమానిత సుభ ద్రాబలభద్ర సంభ్రమభ్యంచమోస్తు।
హారకిరీటకేయూరాద్య శేష భూషాలంకృతాంగభ్యంచమోస్తు।
బుగ్యబుస్సామత్రయీ సారభూతసేలాంబుచాకారభ్యంచమోస్తు।

గీ॥ భక్తజనయుక్తనిలయ భవ్యంగమోస్తు।
బ్రహ్మరుద్రేంద్రవంద్యతుభ్యంనమోస్తు।
బ్రహ్మదారుస్వరూపతుభ్యంనమోస్తు।
నతదయాభావ శ్రీజగన్నాథదేవ॥

౨॥ మహాస్రగ్ధరావృత్తముతలంతున్ నీలాచలాగ్రస్థల నవినకనకబ్రహ్మసిం
హాసనస్థున్ జలదాళిస్యామలాంగున్ సకలమణివిభూషావిశేషాభిరా
మున్ బలబిను భ్యాసురాధ్యబహునిగమనుత బ్రహ్మదారుస్వరూపున్॥
బలభద్రశ్రీసుభద్రాపరివృతుముదమొప్పన్ జగన్నాథునిన్॥

౩॥మ॥ జయనీలాద్రిశిరఃకుశేశయసమంచద్రత్నసింహాసనా శ్రయభద్రా।
బలభద్రసంయుత ఘనశ్యామాఖిలాలంక్రియాచయదీప్తాంగసుద।
శతనాస్వేతత్రయీ సారాయితబ్రహ్మ దారుమయా।
కారీ యజాదివంద్యయని పేర్కొందున్ జగన్నాయకా॥

౪॥మ॥ తతనీలాచలశంఖమధ్య శతపత్రస్వర్ణ సింహాసన స్థితున్।
భద్రాబలభద్ర సంయుతంత్రయీసారాయిత బ్రహ్మదరుత
సూదారుసుదారుసు చారుభూషితశరీరున్ సింహాసుప్రభా
న్వితున్జక్రికిన్వినత ప్రసన్నుదలతున్ జగన్నాయకా॥

౫॥ఉ॥ అంబకరిమెట్టపైతపడిశాబ్జము సింగపుగద్దెదానిపై బలుఁడునుభద్రతో।
దివ్యప్రకాశను జకరంగనిల్చినట్ల వేల్పులుఁ దనువొల్లనెల్ల।
తోడనుత్ బిడఁగావఁగ ప్రవేదసారమై వలపురదాల్చినోల్పు।
పరవస్తుఁగొల్చెదబ్రహ్మదారున్॥

౬॥గీ॥ నీలగిరిశంఖమధ్యస్థనీరజాగ్ర।
రత్నసింహాసనమునసగ్రజసుభద్రలతోడ।
శ్రుతిసారమైనట్టి సమారాధ్యమై వెలయు।
బ్రహ్మదారుస్వరూపుండు దేవదేవా॥

౭॥గీ॥ నీలశైలశిఖరసీమయందు।
సింహాసనమునబలుఁడు సుభద్రబలప్రబల।
[illegible]
[illegible]

క. [illegible]గమార్గమనుచు వేల్పులు।
నాగడఁగనీలగిరిశిఖరాగ్ర మహారమణిపీఠగతంబై।
సహజులతోఁ బగినలుపై।
మీరు బ్రహ్మాదారుప్రదలఁతుఁగా॥

క. నిగమరసమగ్గనుంతె।
న్నగనిభ గాత్రశంఖనలినగ మణీ।
మృగరా. పీఠిపానుజ
మగుచు నగడు బ్రహ్మ దారు నాత్మఁదలతుఁగా॥

శివకేశవస్తోత్రము.

సీ. త్రాణుస్వామ్య [illegible] తనద చుంచు
నాకింతు దామన్నస్వామ్యుద్దై తనరునొకండు।
దారుకావనమా దారకాముఁడొకఁడు।
పురుషోత్తముక్షేత్రనిరతుఁడొకండు।
శ్వేతాచలనివాసబూతాదరుఁడొకండు
నీలాచలనివాసలోలుఁడొకండు।
హాలాహలాహార లీలాధికుఁడొకండు
[illegible]ర్వభోగలాలసుఁడొకండు॥

గీ. శేషభూషణుఁడొకండు।
శేషశయనుఁడొం[illegible] నగనంగ[illegible]గో
[illegible]
జగన్నాథ[illegible] సోదరసి[illegible]ప్రదుం. ౧౦.

శ్లో॥ మహాంబో[illegible]స్త్రీరే కనకరుచిరే నీలశిఖరే వ స[illegible]సాదాంతే [illegible] బలభద్రేణ బలినా। సుభద్రామధ్యస్థ సకల[illegible] జగన్నాథస్వామీ నయనపథగామీ భవతు మే॥ ౧౧.

శ్లో. నీలాచల[illegible] [illegible]
సుభద్రా[illegible]ధాయ జగన్నాథాయ మంగళం.

[illegible] ప్రాప్తి చేయుదురు.

శ్రీరంగ[illegible] [illegible] [illegible] [illegible] జగ[illegible]

నై తనపేరుగా సముద్రతీరమందు శ్రీకూర్మరూపియైన విష్ణుమూర్తియొక శివలింగమును ప్రతిష్ఠించిపూజించెననియు నిటీవల శ్రీరామానుజాచార్యులవారు తిరుమలయందువలెనే సంవిధానముచేసి సోమసూత్రముగుండా పామై గుడిలోపలికిపోయి శంఖచక్రాది లాంఛనములు శ్రీ కూర్మేశ్వర లింగమున కలంకరించి మరునాడెవరుంగనట్లు తత్రత్యులును తాముసు గుడితలుపులు తెరచి విగ్రహములు చూచువరకు విష్ణులాంఛనములుంచుండగా విష్ణువేయనిసమ్మతించి తాక్లింటి శివాచకాలకు సమాశ్రయణముచేసి పాంచరాత్రదీక్షనిదివ్యతిరుపతిని జేసినదిమొదలు శ్రీ కూర్మేశ్వర నామమునకు బదులుగా శ్రీ కూర్మనాయక నామము శ్రీస్వామివారికి సంభవించెనని వింటిమి.

ఇచ్చట కూర్మకుండికయను యొక్క పుష్కరిణిగలదు దీని లోనికి ప్రతి సంవత్సర మాఘ శుద్ధ ౪ కు శ్రీ కాశీగంగవచ్చును. శ్రీ కాశీలోచక తీర్థము వంటిదనియున్న యీప్రాంతములోని పెక్కండ్రుజనులు నస్థి ప్రక్షేపణంబు గావింపుచుందురు. శ్రీకాకుళమునకు తూర్పుగా ౮౦ మయిళ్ళ దూరములో సముద్రతీరమందున్నది.

(ఈక్షేత్రమునుగురించిన కథ)

పూర్వకాలమందు శ్వేతకేతువను మహారాజయొక్క భార్య సభక్తికముగా సమ సవ్రతము లానరించి యొకనాడేకగో వ్రతదీక్షతోనిలచుండగా శ్వేతకేతువను మునకేతు పీడితుండై యారాత్రితనభార్యకడకేతెంచు తలంపున నుద్యుక్తుండై యుండగా తద్భార్యకు వ్రతభంగము కాకుండునట్లాదంపతుల నడుమ నొకమహాజలప్రవాహముదయించెనట దానింజూచి భూజానివిస్మితుండై శ్వేతగిరికేక్కపోయి యందున్న సిద్ధులనడుగగా వారు నీభార్యకు వ్రతభంగము రాకుండుటకై సర్వేశ్వరుండే యీవిధంబున మహాజల ప్రవాహంబుకల్పించినాడని చెప్పిరట. ఆమాటవిని యీ పేటి నివ్వెరపాటునం బాటిల్లిన తనయుల్లంబున స్త్రీలే యీశ్వరుని స్వాధీననిగా జేసికొనుచుండగా పురుషులకదికష్టమాయనితలంచి నిశ్చలతపశ్చరణ నిశ్చితాంతఃకరణుండై యిచ్చటికి కొంచెముదూరముననున్న కళింగపట్టణమునందు వెంచేసియున్న శ్రీ కర్పూరేశ్వరుని సన్నిధిలో గొంతకాలంబును దానికిసమీపమునందున్న శింగుపురముల వేంచేసియున్న మధుకేశ్వరుని సన్నిధిలో గొంతకాలంబును దానికిసమీపమందున్న యిప్పిలియను నూరిలో స్వయం వ్యక్తమయిన సుందరేశ్వరుని సన్నిధిలో

గొంతకాలంబును దానికిసమీపమందున్న యీ శ్రీకూర్మక్షేత్రములో వేంచేసియున్న పాతాళసిద్ధేశ్వరునిసన్నిధిగొంతకాలంబును దానికి సమీపంబుననున్న సముద్రతీరమందు వేంచేసియున్న రామలింగేశ్వరుని సన్నిధియందు గొంత కాలంబును దినదినప్రవర్ధమానశ్రద్ధాబద్ధుడై ఘోరతపస్సుచేయగా జగదీశ్వరుండు ప్రత్యక్షమై శ్వేతకేతునకు తదభీష్టవరంబులొసంగి ఈపంచస్థలంబులలో ప్రపంచమునంగల పంచజనులెవ్వరు సముచితభక్తిచే స్వయంవ్యక్తముగా వేంచేసియున్న నన్ను సేవించెదరో వారి కిహపర సుఖంబు లఖండంబుగా నొసంగెదనని ప్రసంగవశంబున నానతిచ్చెనట ఇట్లు శ్వేతకేతుడు తపస్సు చేసిన పుణ్యస్థలంబు గావున నాటబట్టి దీనికి శ్వేతగిరియను పేరుగలిగెనని వింటిమి. ఇట్టి శ్వేతాచలమందున్న యీకూర్మక్షేత్రము పూర్వమందు పూర్వమందు శివక్షేత్రమే నయినందుకు గురుతుగా కోవెల యీవరణములోనే వాయవ్య భాగమందు శ్రీ దుర్గాదేవియొక్క మందిరంబును గ్రామపశ్చిమ దిశయందు కాలభైరవుని మందిరంబునుగలిగియున్నవి. వీనిని బ్రాహ్మణులే పూజించుచుందురు. ఇటీవల శ్రీరామానుజాచార్యులవారి కాలమునాడు ప్రతిష్ఠింపబడినమూర్తులు.

౧. శ్రీగోవిందరాజులు - శ్రీదేవి - భూదేవి.

౨. శ్రీ కోదండరామస్వామివారు - సీతాదేవి - లక్ష్మణస్వామివారు.

3. చక్రనారాయణస్వామివారు. శ్రీదేవి. భూదేవి.

వీరందరు యథావిధిగానే పూజింపబడుచుండిరి. సముద్ర తీరమందే యున్న శ్రీహనుమదాలయములో సముద్రఘోషము వినంబడదు. ఇది వారి మహిమేయని ఆశ్చర్యముతో నమ్మవచ్చును. దీనికి ౬ మయిళ్ళదూరములో పడమరగా నుండు.

శ్రీహర్షవల్లి క్షేత్రము.

శ్రీ హర్షవల్లిక్షేత్రములో శ్రీ గాయత్రీమంత్రాధిదేవతయయిన శ్రీ సూర్యనారాయణస్వామివారు ప్రత్యక్షదైవమయి ప్రకాశించుచున్నారు. పూర్వము భారతయుద్ధకాలమందు, తీర్థయాత్రావశంబున శ్రీ బలరామస్వామి వారు లాంగలీతరంగిణికి కురంగట బరదుచున్న శ్రీకాకూళమునందు శ్రీ

కోటేశ్వర లింగప్రతిష్ఠ సేయుచున్నప్పుడు తద్గర్భాధారమయిన పరివార
ముగా నింద్రుడు హోమసమయంబున నిమంత్రితుండయివచ్చి తద్దేశస్థులకు
గల భక్తిశ్రద్ధావినయాభివృద్ధుల కానృద్ధశ్రవుండుమెచ్చి వారికాయురారో
గ్యైశ్వర్య కైవల్యంబులుగలుగుటకు స్వాభీష్టసిద్ధియగుటతెను త్రయీమూ
ర్తియు కర్మసాక్షియు త్రిమూర్త్యాత్మకుండును భక్తరక్షణపరాయణుం
డునగు శ్రీసూర్యనారాయణుని బ్రతిష్ఠించినచో త్రిమూర్తిప్రతిష్ఠాఫలసిద్ధి
యగునని తలంచి యీసూర్యనారాయణమూర్తిని నింద్రుండుప్రతిష్ఠించెనని
బలరామక్షేత్రమహాత్మ్యగ్రంథములో నున్నది.

పద్మద్వయోభయవరదహస్తములుగలిగి మూర్తి బహు సుందరము
గాను ప్రసన్నముగాను ప్రత్యక్షఫలప్రదంబుగాను ప్రకాశింపుచున్నది. నిత్య
పూజయు సకలోత్సవంబులును, నియతకాలములలో యథావిధిగానుసభక్తి
కంబుగాను జరిగింపబడుచున్నవి. ప్రతిభాను వాసరంబునందును పుట్లకొలది
గాను తదసస్తమికి గరిశలకొలందిగాను శర్కరాదిమిశ్రితమయిన తప్తక్షీరము
(అమృతభాండ) శ్రీస్వామివారి కారగింపుచేసి భక్తులకు వలసినంత ద్రావ
నిచ్చుచుందురు. ఇందొక పుష్కరిణిగలదు. తీరంబు స్నానమాయురారోగ్య
ములనిచ్చును. శ్రీసూర్యనారాయణస్వామివారికోవిలతోసరిగా నొక శివా
లయంబుగలదు పూజాదులనుకూలముగానే జరుగుచున్నవి.

(శ్రీసూర్యనారాయణమూర్తినిధ్యానించుటకు- స్తోత్రశ్లోకములు)

౧॥ ఆదిదేవనమస్తుభ్యం ప్రసీదమనుభాస్కర దివాకరనమస్తుభ్యం ప్రభా
కరనమోస్తుతే.

౨॥ సప్తాశ్వ రథమారూఢం ప్రచణ్డంకశ్యపాత్మజమ్ శ్వేతపద్మధరందే
వంతంసూర్యం ప్రణమామ్యహమ్॥

3॥ లోహితంరథమారూఢం సర్వలోకపితామహమ్ మహాపాపహరందే
వంతంసూర్యం ప్రణమామ్యహమ్॥

౪॥ త్రైగుణ్యంచ మహాశూరం బ్రహ్మావిష్ణుమహేశ్వరమ్ మహాపాప
హరం దేవంతం సూర్యంప్రణమామ్యహమ్॥

౫॥ బృంహితం తేజః పుంజంచ వాయురాకాశమేవచ ప్రభుస్త్వం సర్వలోకానాంతం సూర్యం ప్రణమామ్యహమ్॥

౬॥ బంధూకపుష్పసంకాశం హారకుండలభూషితమ్ ఏకచక్రధరం దేవంతం సూర్యం ప్రణమామ్యహమ్॥

౭॥ తంసూర్యం జగత్కర్తారం మహాతేజః ప్రదీపనమ్ మహాపాపహరం దేవంతం సూర్యం ప్రణమామ్యహమ్॥

౮॥ తంసూర్యం జగతాంనాథం జ్ఞానప్రకాశ మోక్షదమ్ మహాపాపహరం దేవంతం సూర్యం ప్రణమామ్యహమ్॥

(శ్రీసూర్యనారాయణ భక్తరక్షపరాయణ జన్మాంతర జారసాయన) అనియిట్లుపఠించుచూ నమస్కరించుచుందురు.

హంసవల్లికి శ్రీకాకుళము నడమరగాసుమారు రెండుమైళ్లదూరములో లాంగవీనదీ తీరమందున్నది ఇచట 3 8 దేవాలయములు ఉన్నవి అందొకదానిలో శ్రీకోటీశ్వర స్వామివారిని శ్రీబలరామస్వామివారు ప్రతిష్ఠించియుందురు ॥దీని గాథయెట్లన్నను॥

కురుపాండవుల యుద్ధకాలమందు శ్రీకృష్ణుడు పాండవపక్షపాతియై యుండుటయును తనప్రియశిష్యుడైన దుర్యోధనుండు నసహాయుడై బంధువులైన ధర్మతనయుండును యుద్ధసహాయ్యమును కోరి తన్నుగోరుటయు జూచి శ్రీకృష్ణసంకల్ప మెరింగినవాడు గావున తనుభయపక్షంబులవారికిని సహాయుడుగానేరక శ్రీబలరామస్వామి తీర్థయాత్రామిషగాయటుదేరివచ్చుటలో దండకారణ్య ప్రాంతమందు కొండలనడుమనడుచునప్పుడు పిపాస యుదయించి నీరులేకుండుటకు మిగులపరిచి స్వార్థముగాను పరార్థముగాను మేలుసేయదలంచి గంగాతరంగిణినంత రంగంబునస్మరింపుచు తనలాంగలముతో నచ్చటచ్చట భేదింపుచు రాగా పెక్కుజలధారలుదయించి వేగవతి స్వర్ణముఖీ లాంగవిని వంశధార ఝంఝావతి యనునట్టి నామములు గలనదులై ప్రవహించుచుండుట గనుంగొని సంతసించి వానిలో స్నానపానాదు లేనదిలోజేసెనో దానికిలాంగవీనదియనియు నైనదియనియు పేర్పెట్టి మనుష్యులనోరా వింధ్యారణ్యము దాటినవరకును తత్తీరమహా

గంబుననేవచ్చి జనసంచారయోగ్యమైన ప్రయాగవాటి (పామకే పాడు) అనుచోటు జగదుద్ధరణార్థమై

౧॥ సిద్ధేశ్వరుడనెడు పేరుగానొక శివలింగంబును

౨॥ పార్వతీపురంబున కుత్తరంబుగా ౫ మైళ్లదూరమందున్న గుంపయను నూరికి తూర్పుగా సదరులాంగవీనది నద్యంతరములో గలసినచోటు సోమేశ్వరనామక శివలింగంబును

౩॥ సంగమాగ్రహారంబునకు ప్రాగ్భాగమందు సంగమేశ్వరనామక శివలింగంబును

౪। ప్రకృతమైన లాంగవీనదీతీరంబున యీశ్రీకాకుళంబునందు కోటీశ్వరనామక శివలింగంబును

౫॥ లాంగవీనది సముద్రునితో నేకీభవించిన తీరమందున్న కళ్ళేపల్లియనుచోటు మణినాగేశ్వరనామక శివలింగంబును

ప్రతిష్ఠించి లింగాదులను దర్శించి పూజించువారికి మహాసౌఖ్యముగలుగుటయే గాక శివసాయుజ్యమునొందెదరని నిదేశించి మరలకురుక్షేత్రమునకు దుర్యోధనగదాయుద్ధసమయమునకు లాంగలధరుండు దయచేసెనట

(శ్రీముఖలింగక్షేత్రము.)

శ్రీకాకుళమునకు ఈశాన్యోత్తరముగానున్న శ్రీముఖలింగమనెడు మహాక్షేత్రము వంశధారమహానదికి ప్రాగ్భాగముగా కోటిలింగములతోనున్నది యీముఖలింగేశ్వర శివలింగము స్వయంవ్యక్తమయి భక్తులకు భక్తిముక్తుల నొసంగుచున్నారు దీనిమహిమ క్షేత్రమహాత్మ్య గ్రంథమందలి విశేషముగా వివరింపబడియున్నది శ్రీపర్లాకిమిడి సమస్థానాధిపతులవల్లను యీస్వామివారికి భోగరాగోత్సవాదులకు గాను కొన్నిగ్రామములు సమర్పింపబడియున్నవి ఇట్టిదేవస్థానములనేకముగా వీరిసంస్థానములో చేరియున్నవి

శ్రీబొబ్బిలి పట్టణములో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామివా
రి [illegible] గోపురప్రాకారములలో [illegible]

న్నది శ్రీస్వామివారికి విశేషవిలువగల రత్నాలంకారము లనేకములున్నవి బహుమనోహరములుగాను ప్రత్యక్షవర దాయకులుగాను రుక్మిణీసత్యభామాసమేతముగాను మూర్తిభవించియుండెరి యీబొబ్బిలి సంస్థానాధిపతులగు కే.సీ ఐ. ఇ శ్రీ వెంకట శ్వేతాచలపతి రంగారావుబహదరు శ్రీమహారాజావారు ఇందువ్రాయబడిన యావత్క్షేత్రములున్ను స్వయంసేవించి యుండుటవల్లనున్ను మిక్కిలి ప్రాజ్ఞులగుటవల్లనున్ను భక్తిపురస్సరముగా యీస్వామివారిని స్వయందర్శించి సేవించుచుండుటయేగాక పండితులను విశేషభక్తులనుధర్మకర్తలుగా నియమించియుండుటవల్లను పాంచరాత్రార్చన విద్యుక్తముగా త్రికాలములయందును శ్రీస్వామికి పూజాదికములు యథావిధిగా జరుగుచున్నవి. నిత్యోత్సవ పక్షోత్సవ మాసోత్సవ సంవత్సరోత్సవాద్యుత్సవములు విశేషించి జరుగుచుండును. ప్రతిసంవత్సర మాఘమాసములో కళ్యాణోత్సవమున్ను, ఫాల్గుణమాసములో డోలోత్సవమున్ను వైశాఖ మాసములో బ్రహ్మోత్సవమున్ను జ్యేష్ఠమాసములో సహస్రకలశస్నాపనోత్సవమున్ను, భాద్రపద మాసములో పవిత్రోత్సవమున్ను ఆశ్వయుజ మాసములో నవరాత్రోత్సవములో గరుడసేవోత్సవమున్ను, విశేషవినోదముగా జరుగుచుండును. రజతమయములైన గరుడగజాశ్వాదివాహనములు తేరులువిమానము మొదలగునవి. వీరిప్రభుత్వములో బహుగా శ్రీస్వామివారికి సమర్పింపబడియున్నవి. శ్రీవైష్ణవులు, యర్చకులు, యనేకవిధములైన సేవకులు విశేషముగా యీస్వామివారి యిలాకాను పోషింపబడుచున్నారు. పుష్పవనంబులు జలక్రీడా (కళ్యాణికయును) పుష్కరిణియు, మరికొన్ని జలాశయములున్నవి. శ్రీ స్వామివారి ఖర్చులకుగాను విశేషరాబడిగల గ్రామములు ఈసంస్థానాధిపతులు పూర్వమున సమర్పింపబడినవైయున్నవి,

శ్రీరామలింగేశ్వరస్వామివారు యీబొబ్బిలిలో నొక భక్తునిచే మందిరముకట్టించబడి అందు ప్రతిష్ఠించబడిన శ్రీ రామలింగేశ్వర స్వామివారికి భక్తులచే యథోచితమైన పూజాదికములు జరుగుచున్నవి.

శ్రీ సింహాచలము.

శ్రీ విజయనగరము గొప్పబస్తి విశాలముగను సర్వవస్తుసమృద్ధిగను యనేకశివకేశవాది మందిరములు గలదిగను మంచి జలాశయములు గలదిగను దినదినవర్ధమానమగుచునుండెను. రైలుస్టేషన్ గలదు యిచ్చటనుండి విశాఖపట్టణమునకు బోవు త్రోవలో కొండమీదనున్న నృసింహ క్షేత్రమున్నది దీనినే సింహాచలమందురు, రైలుస్టేషన్ కలదు. కొండమీదనుగంగాధార, గోదావరిధార, కూర్మధార, మాధవధార, యాకాశధార, యను సిట్టి నామములు గలయనేకజలధారలు హానుమధ్యస్థముగుపడుచున్నవి. పర్వతమధ్యస్థమందు దేవళము బహుసుందరముగనుండి నల్పపాషాణములతో ప్రకాశించుచున్నవి.

శ్రీకృష్ణదేవరాయలు మొదలైనపూర్వపు రాజులు చేసినశాసనములు స్తంభములపైని యనేక లిపులతో వ్రాయబడి యున్నవి. ఆ దేవళమునందు వైవరాహ నరసింహస్వామివారు స్వయంవ్యక్తముగా వెంచేసి యుండగా. ప్రహ్లాదుడు ప్రథమారాధన మొనరించి నందున దీనిని ప్రహ్లాద ప్రతిష్ఠ యందురు.

శ్లో॥ త్రాపోతివ్యాహరంతం త్రిదశపునతం జాతుకామో రహస్యో విన్యస్తం పీతవస్త్రం నిజకటిసకటే నవ్యహస్తేనగృహ్ణాన్ వేగశ్రాన్తంనితాన్తం ఖగపతిమమృతం పాయయన్ స్వసాహో - సింహాద్రౌశీఘ్రపాత క్షితివిహిత పదః పాతుమాం నారసింహః॥

శ్లో॥ శ్రీమత్పయోనిధి నికేతన చక్రపాణే।
భోగీంద్ర భోగ మణిరాజిత పుణ్యమూర్తే।
యోగీశ శాశ్వత శరణ్యా భవాబ్ధిపోత।
లక్ష్మీ నృసింహా మమదేహి కరావలంబమ్॥

శ్లో॥ రేవాతీరే తపః కుర్యాత్ మరణం జాహ్నవీతటే
ఆనందద్యా త్కురుక్షేత్రే గౌతమ్యాం త్రిదయం వరమ్ ॥

ఇత్యాది మహిమాస్పదంబగు గోదావరి (అఖండ గౌతమీ) స్నానమున్ను కోటి లింగములను సేవించి పూజించుటయున్న సదాచారమై యున్నది.

ఇచ్చటనుండి పడవమీదను అయిదు దినములు గంగ
కెదురుగా బోయినను శ్రీ భద్రాచల
క్షేత్రమునకు చేరుదురు.

శ్రీ భద్రాచల మహాక్షేత్రము.

శ్రీరాములవారు వనవాసము కేగినపుడు శ్రీసీతాలక్ష్మణసమేతులై ఇచ్చట కొంతకాలము నివసించి మహఋషులచేతను బూజించ బడుచుండిరి. యీ కోదండరామమూర్తివారి మందిరప్రాకారములు మంగళముగా నుండెను. భోగరాగాద్యుత్సవము లనుకూలముగా జరుగుచున్నవి.

శ్రీవైష్ణవులున్ను, స్మార్తులున్ను విశేషముగా నున్నారు.

ప్రతిసంవత్సరము చైత్ర శు॥ మొదలుకొని వసంతనవరాత్రోత్సవము లోకకళ్యాణము మొదలగునవి జరిగింపుచుందురు. నభ్యాగతముగా భక్తులు వచ్చి సేవింపుచుందురు. అప్పుడు బ్రహ్మానంద జనకమై యుండును.

పరమభక్తులైన శ్రీరామదాసుగారికి ప్రత్యక్ష ప్రసన్నులై వరము లిచ్చిన స్థలమిదేను. సమీపముగా పర్ణశాలాదులున్నవి. క్షేత్ర మాహాత్మ్యము గ్రంథముజూచి సంతసించవలెను.

(ఇచ్చట సంకల్పము.)

ఇహాపృథివ్యాం జంబూద్వీపే భరతవర్షే భరతఖండే దండకారణ్యే గౌతమీతీరే భద్రాచలక్షేత్రే శ్రీకోదండరామస్వామి సన్నిధౌ త్రయస్త్రింశ కోటి దేవతాబ్రాహ్మణ హరిగురుచరణసన్నిధౌ అఖండ గోదావరీ స్నాన మహంకరిష్యే.

శ్లో. రామం శ్యామాభిరామం రవిశశినయనం।
కోటిసూర్య ప్రకాశం దివ్యం దివ్యాస్త్రపాణిం।
శరముఖశరధిం చారుకోదండహస్తం।
కాలం కాలాగ్ని రుద్రం రిపుకులదహనం।
విఘ్నవిచ్ఛేదదక్షం భీమం భీమాట్టహాసం।
సకలభయహరం రామచంద్రం భజేహం, ౧.

శ్లో, జటాకలాప శోభితం సమస్తపాపనాశకమ్।
స్వభక్తభీతి భంజనమ్ భజేహ రామమద్వయమ్. ౨.

శ్లో. భక్తిర్ముక్తి విదాయినీ భగవతీ శ్రీరామచంద్రస్య
హేలోకాః కామరుఘాంఘ్రిపద్మయుగళం
సేవ్యధ్వమత్యుత్సుకాః నానాజ్ఞానవిశేషమంత్రవితతిం
త్యక్త్వాసుదూరేభృశం రామం శ్యామ
తనుంస్మరాది హృదయే భాంతంభజధ్వంబుధాః॥ ౩.

ఇటులధ్యానింపుచు సేవించవలయును. ఇచ్చటనుండితిరుగా మదనపల్లి రాజమహేంద్రవరముకే చేరుట సౌఖ్యముగానుండును, మహారణ్యముగా వున నాటులోపున బోజాలరు.

బెజవాడనంచుశ్రీకృష్ణానదిలోస్నానముచేసిశ్రీ కనకదుర్గాంబా శ్రీ మల్లికార్జునస్వామి భ్రమరాంబా సహితముగా కొండపైని వేంచేసి యు న్నందున అప్పటికి పోయి సేవించవలయును. పూర్వమం దర్జునుండు కొంతకాలము తపస్సుచేసి వరములు పొందియున్న యింద్రకీల పర్వతము యిదేయని అందురు.

శింగరాయకొండ శ్రీ వరహానృసింహక్షేత్రము.

కొండపైని ఖరదూషణాది వధానంతరమందు శ్రీరాములవారు ప్రతి ష్ఠించిన శ్రీవరాహ నృసింహస్వామివారిమందిరమున్నది. దీనిదక్షిణ పార్శ్వ మందే యిందిరామందిరంబుగలదు, 2 అంతస్తములు గల గోపురమున్నది,

ఈగుడివెనుక భవనాశనియనెడు పుష్కరిణియొకటిగలదు, కొండపై నాగ్నేయభాగమందు నృసింహస్వామి గుడిమిద్దె వలెనే కురుచుగానున్నది.

ఇందులో నొక గుహాకలదు. గుహాద్వారమం దప్సరవారి విగ్రహ మున్నది. యీ గుహ యొక్కడికి పశ్చిమముగా నున్న వేదగిరి నృసింహ స్వామి వారి మందిరమువరకు నున్నదట ఇదిగాక యీమందిరములో నైదక్షిణశిరస్సుగా శ్రీరామవిగ్రహము ప్రాగ్భిముఖముగా శయనించినట్లున్నది, కరాటీ నృసింహస్వామియొక్క శిలావిగ్రహము కూర్చున్న యవసరముగా సుందరముగా నున్నదిగాని యించుకంత భీకరముగా గనుపట్టుచున్నది, ఈ స్వామిని పూర్వమందు ఖరాసురుడు పూజించుచుండెనట, యిచ్చటికి తూర్పున ౨ మైళ్ళ దూరములో సముద్రము నొరసి యొకకొండ సమత్క్షమై ౨, 3, మైళ్ళ నడరముగలిగి కరాటీ పోటనెడు పేరుకలిగియుండె. అది ఖరాసురుని రాజధానియట ఖరానంతరమందు నృసింహస్వామియొక్క తీక్ష్ణదృష్టిచేత జలయానములకు హానిగలుగుచుండగా నారదుడు లోకోపకారార్థమై తన తపోమహిమచేత శాంతమూర్తిని గావించి యీపర్వతముమీద ప్రతిష్ఠించగా వీనిచేర్పున శ్రీరాములవారుగూడ వరాహనృసింహస్వామిని ప్రతిష్ఠించినట్లుస్థలజ్ఞు లనిరి.

కరాటిమొదలు కడపజిల్లావరకును ఖరదూషణాదుల రాజ్య మనియు యిచ్చటికి పశ్చిమముగా కొంతదూరములోనున్న సేనం పాలెము ఖరాసురుని సేనాధిపతి యొక్క నివాసస్థలమనియు దానికి సమీపమం దున్న ముట్టేడు సీతాదేవి చతుర్థస్నాన మొనరించినదనియు నిదర్శనముగా జెప్పుచున్నారు. యథావిధిగా శ్రీస్వామివారికి పూజాదులునియమిత కాలములలో జరుగుచున్నవి,

వెల్లూరు జిల్లా స్థల మయినందున కచేరీలన్ని యున్నవి, దీనికి పశ్చిమోత్తర భాగమున నొరసి సుప్రసిద్ధమయిన పినాకినీనది (పెన్న) ప్రవహించుచున్నది. ఇచ్చటికి పశ్చిమవాయవ్యముగ ౧౦ మైళ్ళ దూరమందున్న వేదగిరియనెడు కొండమొదలుకొని నెల్లూరువరకు పెన్నలో బడిన యిసుకలు శిలలగుననియు దీనిలోనే మరియొకచోట బడిన యిసుకలు శిలలు కానేకావనియు వేదగిరి కుత్తరముగ మయిలుదూరముగ నయ్యుత్తర తీరమందున్న జొన్నవాడలో మల్లికార్జున స్వామియు ప్రత్యక్షదేవతయైన కామాక్షియు వేంచేసియుండిరి,

పెకరండప్రభృత్తు లిచ్చట తపస్సుచేసి ఫలసిద్ధి నొందిరి, పెన్నా బాగ్గేరు, చెయ్యేరు సంగమయినచోటు సంగమేశ్వరస్వామి గుడిగలసంగమనేడు మహాస్థలను జొన్నవాడకు సమీపముగా నున్నదియున్నది, పెన్నకు దక్షిణ తీరమందున్న రంగనాయకులవారిని వేదగిరి నృసింహస్వామిని జొన్నవాడ కామాక్షి మల్లిఖార్జునులను, నెల్లూరు, మూలస్థానేశ్వరుని కశ్యప బ్రహ్మ యిచ్చట యజ్ఞముచేసి ప్రతిష్ఠించెను, శ్రీ రాములవారు సీతాన్వేషణ కాల మందు సింగరాయ కొండనుండి వచ్చి యీదేవతలను సేవించినారు, స్థల పురాణములో నివియంతయు వ్రాయబడి యున్నదని,

—* శ్రీకాళహస్తి మహా క్షేత్రము, *—

దక్షిణ కైలాసమనియు శ్రీపురమనియు, విష్ణుపురమనియు, మండలేశ్వ రమనియు, కైలాసమనియు. యిత్యాది పురాణ ప్రసిద్ధ నామములు గలవు,

శ్లో, శ్రీమద్దక్షిణకైలాసం సర్వదేశోత్తమోత్తమమ్।
పంచయోజనవిస్తీర్ణం దశయోజన మాయతం।
బ్రహ్మణాచ సరస్వత్యా వజ్రిణా నీలయాపిచ।
కాళేనహస్తినాచైవ గంధర్వదానవైః।
మునిభిఃపూజితంస్థానం భుక్తిముక్తిఫలప్రదం।
అపాపపద్మయావిష్ణు స్సహాసర్వజగత్పతి॥

రిత్యాది మహిమాస్పదమై—

శ్లో॥ సువర్ణముఖిలోకానాం భాగధేయానియున్నదీ।
అగస్త్యేన భువంనీతా ముఖరీకృతదిఙ్ముఖే॥

ఇత్యాది నిత్యస్తుత్య ప్రభావసంపన్నీ శ్రీర్వాహినీ భూమి సువర్ణ ముఖరీ పూర్వతటమందు బహూన్నత గోపురప్రాకారములు గలిగి దిగుల మనోహరంబుగా మందిరంబు బ్రకాశింపుచున్నది, ఇందు పశ్చిమాభి ముఖం బుగా శ్రీకాళహస్తీశ్వర నామముగల స్వయంభూ శివలింగము గలదు, ఇది వాయులింగమందురు, అందుకు నిదర్శనంబుగా స్వామివారి కెదురుగా నున్న ద్వారమందిరు ప్రకటింపబడిన దీపశ్రేణులు నిశ్చలమైయున్నప్పుడు

శ్రీమదిందిరా సుందరీ మందిరాయమానంబగు చెన్నపురీమహారాజధానిలో, ఏకామ్రేశ్వర, కచ్ఛపేశ్వర, కపాలేశ్వర, నృసింహ, శ్రీరంగనాయక పార్థసారథి ప్రభృతి దేవాలయములు పెక్కులున్నవి. సభక్తికముగా భోగరాగములు జరుగుచున్నవి.

అందులో తిరువల్లికేణిలో సుందరగోపుర ప్రాకారమంటపాలంకృతమైన మందిరంబులో శ్రీపార్థసారథిస్వామివారు సాక్షాత్కరించి భక్తజనకృతోత్సవసంతుష్టులై వరప్రదులై విరాజమానులగుచున్నారు.

ఈ ప్రపంచములో నున్న యెల్ల పదార్థములున్ను యీ పట్టణములో నున్నవి.

—* శ్రీతిరుపతి మహాక్షేత్రము. *—

కొండమీద కోవెలకెదుట వేయికాళ్ళమంటప మున్నది. స్వామి పుష్కరిణీ స్నానము. శ్రీనివాసమూర్తిని దరిశనముజేసుకొనిబహుజనులు ప్రార్థనలు చెల్లించి కృతార్థులగుచున్నారు. ఉపనయన వివాహాద్యుత్సవములు క్లుప్తపరచి యొకదినములోనే జరిగించుట యిచ్చట సదాచారమైన ప్రమొక్కుబడిగా నున్నది.

కొందరు కాశీఖండ, కాళహస్తి, కాంచీ, మొదలయినమహాత్మ్యాదిగ్రంథము లాధారంబుగా శ్రీ వేంకటేశ్వరులను కుమార స్వామినిగాను వరాహస్వామిని క్షేత్రపాలకునిగాను పుష్కరిణిని స్వామి పుష్కరిణిగాను స్థలపురాణము చెప్పుచున్న దనియు పూర్వ మీ శేషగిరియందు దక్షిణమున బ్రహ్మయు, నడుమ నహోబలనృసింహస్వామియు నుత్తరమునమల్లికార్జునస్వామియు నివసించియుండగా శివదర్శనార్థిమైవచ్చినబ్రహ్మతోనీవెవ్వరవని కుమారస్వామి ప్రశ్నించగా సకలవిద్యల నెరింగిన బ్రహ్మనునేననియనగా గోపించి కుమారస్వామి బ్రహ్మను చరసాలలోనుంచినపైని కొంతకాలంబునకు నందికేశ్వరుడువచ్చి సృష్టికర్తయైనబ్రహ్మనుచరసాలలో నుంచ దగునాయని పలుకగా కుమారస్వామి కోపించి నీవును బ్రహ్మ యొద్దనే చెరసాలలో చేరవలశి యున్నట్లున్నదని రక్షింపగా భయపడి మాటవాసికంటెనిగాని నాకేల యీ వృత్తాంతమని నందికేశ్వరుడు తొలగిపోగా సృష్టి

నేనే జేయుదునని భీష్మించి కుమారస్వామి బ్రహ్మస్థానమైన ఈ వేంకటాచలమందు ప్రవేశించి యుండెననియు, మూర్తికి జటామండలంబును, కుడిచేతి క్రింద శివలింగంబును నున్నవి గావున యావచ్ఛరీరము విడిచి కుడి చేతిలోనే ప్రాతఃకాలమందుబిల్వపూజయు నితరకాలములయందుపుష్పాదిపూజయుజరుగుచున్నవనియు, జనమేజయునికాలమందు జంగములే పూజకులుగా నుండినందుకు స్వామివారి చిహ్నాలే నిదర్శనమనియు తల్లియైన పార్వతికి ప్రీతికరమైన సింహవాహనము శుక్రవారమునా డభ్యంజనా ద్యుపచారములు జరుగుచున్నవనియు రామానుజులవారినాడు స్థలవాసులకున్న వారికెన్ని జరిగిన వివాదములో శంఖచక్రములు, డమరు, త్రిశూలములు, కోవెలలో బెట్టి యుభయ కక్షిదారులు, బీగములు వేసికొనిరాగా, రామానుజులవారు శేషావతారము గనుక సోమసూత్రముగుండా రాత్రి లోపలికి ప్రవేశించి, శంఖ చక్రములు స్వామికలంకరించి మరల యెరిగి యెరగనట్టు బసకుపోయెను.

మరునా డుభయవాదులుచేరి బీగములుదిగిచి చూడగా శంఖ చక్రములు స్వామిధరించినట్లుండగా నిది విష్ణుస్థలమని నమ్మించిరిగనుక, తదాదిగా జంగములు సమాశ్రయణమై కొల్చుచుండిరనియు, స్వామివారి చేతిక్రింద లింగమును గనుపడకుండునట్లును స్వామివాది పాదములు మునుగునట్లును, రాకట్టుగా బీరము గట్టించిరనియు, విష్ణువిశేష నామంబు లనేకంబు లుండినను, పాపహారుండను నర్థంబు నెరింగింపుచున్న శ్రీ వేంకటేశ్వరనామంబు సర్వదేవ సాధారణంబుగా నుంచిరనియు,

శ్లో॥ సర్వపాపానివేంప్రాహుః కటస్తద్దాహ ఉచ్యతే।
సర్వపాపదహాయస్మా త్తస్మాద్వేంకటఇష్యతే॥

అను వచనమిందుకు నిదర్శన మనియు నిట్టిగాథలు పెక్కుగా జెప్పి ఈ వేంకటేశ్వరులవారు కుమారస్వామివారగుటకు సందియంబు లేదనియు ప్రాచీన స్థలపురాణములో నిట్లనే యున్నదనియు నందురు.

మరికొందరు విష్ణుమతస్థులు భృగుమహాముని తాపునకు సహింపక విష్ణు వక్షస్థల నివాసినియగు లక్ష్మి చిరుతానూరిలో నలమేల్మంగ యను పేర

ప్రవేశించి యుండగా విరహమును సహింపజాలక విష్ణుమూర్తి తదన్వేషణ తత్పరుడై తత్తరంబుగా నిత్తిరుమలయందు దుముకగా పాదంబులు మునిగి యున్నవనియు నిత్యము స్వామి ఈ అమ్మవారి యొద్దకుపోవుచు వచ్చుచుండు ననియు రాకపోకలవల్ల స్వామివారియొక్క శిథిలమైన పాదరక్షలు మొదటి గోపురపు మంటపములోనే యుండుననియు వేంకటేశ్వరుల వారికన్నముందు వరాహస్వామియుండగా, కొండను హత్తి పడమరగానున్న వేదాచలముపైని స్వామివారు మొట్టమొదట నిలిచినదానించి ఈ వరాహస్వామివారికి దక్షిణ పార్శ్వమందు చేరుటకు దుమికెననియు, వేదాచలముమీదనేయుండకాలములో స్వామివారికి ప్రీతిగా ఛత్రము కొన్నిదినములుంచి పూజింతురనియు వరాహ స్వామికెదురుగా, వరాహపుష్కరిణియు దానినిహత్తి ఈస్వామివారియొక్క స్వామిపుష్కరిణియు నుంచుండగా నడుమనున్న గట్టుకొట్టి ఇటీవల రెండు పుష్కరిణుల నొకటిగా జేసిరనియు కపిలతీర్థాద్యనేక దివ్యస్థలము లీకొండపై నుండెననియు, నొకపురాణమునందున్నదని చెప్పుటయేకాదు. బిల్వపూజలేదని కొందరును కలదనికొందరును సందిగ్ధముగా కొందరు అనుచుందురు. చేతి క్రింద లింగములేదనియు నందురు.

కొందరు సమరసబుద్ధిగలవారు శ్రీనివాస మూర్తి విష్ణువైనందుకు వక్షస్థలమందు లక్ష్మియున్నదనియు శివుడైనందుకు జటలు, బిల్వపూజయు గల్గి యున్నదనియు, కుమారస్వామియై నందుకు స్వామియనగా కుమారస్వామి గనుకతన్నామచిహ్నితమైన స్వామిపుష్కరిణియున్నదనియు ఆది శక్తియైన పార్వతియొక్క లీలావతారములలో (యాఉమా సాస్వయం విష్ణుః) అనే ప్రమాణమును బట్టి యొక లీలా పురుషావతారమైన ఈ వేంకటేశ్వరుల వారికిశ్రీదేవీ చిహ్నములైన సింహవాహనము విమానశిఖరమందు కలశములు శుక్రవార మంగళవారములయందు నభ్యంజన పురస్సరముగా విశేష పూజ లున్నవనియు మ్రొక్కువారిక నిర్విఘ్నముగా కోర్కె లీడేర్చుటవలన విఘ్నే శ్వరుడగుటకు సందియములేదనియు దివ్యప్రతాపముత్రిమూర్త్యాత్మకత్వము మొదలయిన మహత్తత్వము లున్నవిగావున సూర్యుడనవచ్చు ననియు, నిట్లు సయుక్తికముగా ప్రశంసింపుచున్నారు. జగదీశ్వరు డొక్కడే కాబట్టి,

యెవ్వరెట్లు భావించి సేవించినను భావనాను రూపగతి గల్గుటకు సందేహంబు లేదు,

శ్రీ స్వామిసన్నిధిలో నిలువు పొడవుగా వస్త్రముతో డబ్బి యను పేరుగ జోలె కట్టియున్నది దానిలో ప్రార్థనా ద్రవ్యములు సమర్పించు చుందురు,

కొండదిగువ దిగువతిరుపతియనునూరుగలదు, ఇచటకొందరుయతులు మహంతులు, ధనికులు, వర్తకులు నివసించియున్నారు, జనమేజయ ప్రతిష్ఠితమైన శ్రీ కోదండ రామస్వామి వారి మందిరము దివ్యముగానున్నది.

శ్రీగోవిందరాజస్వామివారు కుంచము తలక్రింద నుంచికొని దక్షిణ శిరస్సుగాను, ప్రాగభిముఖముగాను, పవళించియున్న లీలగానున్నది. శ్రీ భూదేవులు పాదము లొత్తుచున్న రీతియు గలదు, మందిరంబు సుందరంబుగాను విశాలముగానున్నది.

గొప్పగోపురముకలదు, ఆగోపురమునకుగుడికినడుమ శ్రీ పాదతీర్థమని యొకమడుగు నిలువులోతుగా నడుమ నొకస్థంభముగలిగి నీరుపొంగు చుండును. గ్రామప్రాగ్భాగమందు మరియొక పాదతీర్థ మిట్లనే యున్నది నృసింహాది దేవాలయంబులు గలవు, స్వామియెడల లోకులు భక్తిశ్రద్ధలు గలిగి సంచరింతురు.

శ్రీ వేంకటేశ్వర ధ్యానశ్లోకములు.

శ్లో॥ దివ్యే శ్రీవేంకటాద్రౌ జలజభవశచీ ప్రాణనాథాది పూజ్యమ్।
భక్తానామిష్టదానే కరధృత విలసత్కంకణంశకరార్చ్యమ్।
అలమేల్మంగాసనాథం స్థిరదినవిసరేపూజితం సర్వదాతమ్।
వందేశ్రీ వేంకటేశమ్ నిరుపమకరుణం కోటిసూర్యప్రకాశమ్॥

శ్లో. నీలమేఘశ్యామ తనుర్బిల్వ పత్రార్చనప్రియః।
జగద్వ్యాపీ జగత్కర్తా జగత్సాక్షీ జగత్పతిః॥
శ్రియఃకాంతాయ కళ్యాణనిధయే నిధయేర్థినామ్।
శ్రీ వేంకటనివాసాయ శ్రీనివాసాయమంగళమ్॥

కంచిలో ౧౦౮ శివస్థలములు ౧౮ విష్ణుస్థలములు గలవు వానిలో ప్రసిద్ధస్థలము లీక్రింద వ్రాయబడినవి,

శివ స్థలములు.

౧ ఏకామ్రేశ్వరస్వామివారు అమ్మవారు కామాక్షి
౨ కచ్ఛపేశ్వరుడు
3 పురందరేశ్వరుడు
౪ మహాకాళేశ్వరుడు
౫ ఘణామణేశ్వరుడు
౬ ఘణాధరేశ్వరుడు
౭ వ్యాసశ్రాంతేశ్వరుడు
౮ అనవరతేశ్వరుడు
౯ కైలాసనాథేశ్వరుడు
౧౦ అగస్త్యేశ్వరుడు
౧౧ అనేక పతంగేశ్వరుడు
౧౨ జ్వరహరేశ్వరుడు
౧3 ఉపమన్యేశ్వరుడు
౧౪ మంగళేశ్వరుడు
౧౫ సూర్యేశ్వరుడు
౧౬ చంద్రకాళేశ్వరుడు
౧౭ విష్ణ్వీశ్వరుడు
౧౮ మంగళమాధవేశ్వరుడు
౧౯ శ్మశానేశ్వరుడు
౨౦ వాలీశ్వరుడు
౨౧ వృషభేశ్వరుడు
౨౨ రామేశ్వరుడు
౨3 లక్ష్మణేశ్వరుడు
౨౪ భరతేశ్వరుడు
౨౫ శత్రుఘ్నేశ్వరుడు
౨౬ సీతేశ్వరుడు
౨౭ హనుమదీశ్వరుడు
౨౮ గంగాధరేశ్వరుడు
౨౯ మన్మథేశ్వరుడు
30 హిరణ్యేశ్వరుడు
3౧ సహస్రాక్షేశ్వరుడు
3౨ బ్రహ్మేశ్వరుడు
33 వహ్నీశ్వరుడు
3౪ రుద్రకోటీశ్వరుడు
3౫ వీరాట్టహాసేశ్వరుడు
3౬ మార్కండేయేశ్వరుడు

(ఇత్యాదులున్నవి.)

బహుపురాతనమైన యొకమామిడిచెట్టున్నది. దానిక్రింద గౌరీ స్తనాంకిత శరీరమై కౌగలింపబడిన ఏకామ్రలింగము, వేరొకటి మరికొన్ని లింగములతో పరివేష్టితమై యున్నది. అనాదికాలము క్రిందట పార్వతీ లీలార్థమై శివునికన్నులు మూయగా శివుడునవ్వి యోపార్వతీ నీవు విలాసమునకు నా కన్నులు మూసితివి, అవి సూర్యచంద్ర వహ్నులు గావున లోకములకు

సూర్యాది వ్యాప్తిలేక చీకటిమైనందున కర్మకలాపము చెడి దేవతల కందరికి నుపవాసము సిద్ధించి యనేక యుగములైనది. యింత ఘోరపాపము చేసిన దానవైతివి సుమీ యని యానతీయగా నాకీదోషమెట్లు పోవునని పార్వతి ప్రార్థింపగా, సత్యవ్రత క్షేత్రమందు తపస్సుచేసిన యెడల నీపాపముబోవు నని శివుండనగా విని భీతిల్లి పార్వతి యంతర్ధానమై యీ కాంచిలో ఈ ఏకామ్రము క్రింద ఘోరతపస్సు చేయుచుండగా పార్వతియేమిసేయుచున్న దో చూతమని ప్రచ్ఛన్నముగా శివుడు వచ్చెనట. అందువల్ల చోరేశ్వరుడను నొక లింగ మున్నది.

తరువాత పార్వతికి ప్రత్యక్షముకాగా పార్వతి స్వామిని కుచములు గాజులు మోపి కౌగలించుకొని యుండగా మెచ్చి ప్రసన్నుడై నీ పాపము నశించినదని యానతిచ్చి వారిరువురు నాలిలగానే ఆ ఏకామ్రము క్రిందనే యిల్లు వెలసిరి. కాబట్టి ఈ స్వామి కేకామ్రేశ్వరు డనెడు పేరువచ్చిన దందురు. ౫౦ అధ్యాయములు గలదిగాను ౧౦౦ అధ్యాయములుగలదిగాను స్థలపురాణములు రెండున్నవి అందిల్లనే యున్నదట.

ఈ స్వామివారి దేవళమున కాగ్నేయముగా నరమైలు దూరముగా శ్రీకామాక్షీదేవి మందిరమున్నది. దానికిని నాలుగు గొప్పగోపురములున్నవి. గుడికి వెనుక శుక్రవారమునాడు విశేషస్నానము సేయదగిన పంచ తీర్థ మొకటి కలదు. యించుక భీకరంబుగాను సుందరంబుగాను శ్రీ కామాక్షీ మూర్తియున్నది. గర్భాలయ సన్నిధిలో శ్రీ శంకరాచార్యులవారు స్థాపించిన శ్రీ చక్రమందే వైదికాచార సంపత్తి పురస్సరముగా, పూజాదికములు జరుగుచున్నవి.

లక్ష్మీ సరస్వతులు చామరములు వీచుచుండగా నడుమ విరాజిల్లు చున్న ఏలాలకాంబ యనెడు నుత్సవమూర్తులు యొకస్థలములోనున్నది. లలితా సహస్ర నామములయందున్న, (శ్లో॥ సచామరరమావాణీసవ్యదక్షిణసేవితా)॥ యను నామమున కీమూర్తి నిదర్శనంబుగానే యున్నది. దీని కుపష్టంభక మైన పూర్వవృత్తాంత మెట్లన్నను. పూర్వమం దొకప్పుడు వా భర్తర్త్మ

యెక్కువ యని గౌరియు, నా భర్తయే యెక్కువ యని లక్ష్మియు సరస్వతి మధ్యవర్తినిగా వివాదపడి యెవ్వరికిని దెలియని పూర్వకథ, నెవ్వరు చెప్పుదురో, వారే యెక్కువయని సమయము జేసికొని తమభర్తల నడుగగా నందు శివుం డట్టికథను చెప్పగా విని, పార్వతి సంకేతస్థలమునకు వచ్చునంతలో, నారాయణుం డట్టి కథ నెఱుంగకున్నను తననిర్బంధమ్మునన్నైగమేయు డనెడు శివసన్నిధాన వర్తిని రావించి కపటముగా వానివలనదత్కథ నెఱింగి తన కెఱింగింపగావిని లక్ష్మియును రాగా సరస్వతిసాక్షిగా గౌరి యాకథ జెప్పుచుండగా లక్ష్మి యిది నే నెఱుంగనాయని తదనంతర కథాపూర్తి సేయసాగె.

నిట్లు 3౨ దినములు ముప్పదిరెండుకథలు జరిగినపై నొకనాడు గౌరి కోపించి మంచి ప్రాచీనకథ జెప్పుమని బహుగానిర్బంధించగా శివుండు విష్ణుమాయా మగ్నుడైన నైగమేయునివలన బయలుపడుచుండుట దివ్య దృష్టిచే గాంచి వాని నింకొకపనికై దూరంబుగా బనిచి రహస్యంబుగా మునుపటివలె నొక యపూర్వ కథ గౌరి కెఱింగింపగా విని యాగౌరి నెప్పటి యట్ల సంకేతస్థలంబునకు వచ్చియుండగా నారాయణునకు దత్కథ దెల్పువారు లేమింజేసి యీదినంబున నీకు పరాభవంబగునని జెప్పగావిని దిగులు పడుచు లక్ష్మియును వచ్చి కథానభిజ్ఞతచేత గౌరీపరాజిత యయ్యెననియు బిమ్మట గౌరియు శివునివలన విష్ణుకపటవ్యాపారమెఱింగి కినిసి నైగమేయుండును నారాయణుండును, మనుష్యు లగుదురు గాక యని శపింపగా క్షేమకవియను పేర నైగమేయుండును, వేదవ్యాసుండను పేరున నారాయణుండును మనుష్యులైరనియు క్షేమకవి మున్ను శివసన్నిధిలో వినెరి.

ఇట్లుముప్పదిరెండు కథలను బృహత్కథామంజరియను పేరుగలగ్రంథముగా రచియించెననియు తద్గ్రంథ చమత్కారమునకు లోబడి జనులు వ్యాసరూప నారాయణ కృతాష్టాదశ పురాణములయం దనాదరులుకాగానతండు శ్రీకాశీ విశ్వేశ్వరునితో విన్నవించి బృహత్కథా మంజరిని మణి కర్ణికలో

చారవైప నియమింపించి తత్ప్రతినిధిగా ముప్పదిరెండు శ్లోకములుగల మహిమ్న స్తుతిని, క్షేమకవివలన నంగీకరించి స్వీకరించెననియు, నిట్లుస్కాందపురాణమునందలి కేదారఖండమునం దుదాహరింపబడియున్నది. గావునపరాజితమైన లక్ష్మీదేవియు, సాక్షియయ్యెను, కపటముగా నూరకున్న సరస్వతియు బూర్వోక్త సమయప్రకారము పార్వతికిరుగెలంకుల నిలిచి చామర హస్తులై సేవింపుచుండుట సరిగానే యున్నది.

—※ శ్రీ కాంచీ మహా క్షేత్రము. ※—

మరియు శ్రీ కామాక్షి మందిరములో పరివార దేవత లనేకులు గలరు. గణపతి కుమారులును స్థాపకులైన శ్రీ శంకర భగవత్పాదాచార్యులవారి విగ్రహంబును, గల్గుటయేగాక. సౌందర్యగర్వముగల లక్ష్మికి గౌరి శాపము రాగా కురూపమునొంది తొల్లింటి చక్కదనమునుగురించి చిరకాలము తపస్సుచేయుచున్న లక్ష్మికి ప్రసన్నురాలై పార్వతి వరమిచ్చెనట. అట్టి లక్ష్మి కురూప మొకపార్శ్వమందున్నది.

పూర్వము శ్రీ కామాక్షి నిశీథమందు యోగినీ పరివృతయై గుడి నుండి బయలుదేరి కంచిలో నున్న పంచ జనులను బలవంతముగా భక్షింపుచుండగా, కొంత కాలమునకు శ్రీ శంకరాచార్యులవారు వచ్చి ఒకరాత్రి యావికారముజూచి స్వతపోమహిమచేత దేవికళాకర్షణ మొనరించినందున శాంతమూర్తియైన కామాక్షి సదా యీ చొప్పున శాంతమూర్తిగానే యుండునట్లనుగ్రహింపుమని కాంచీ పురవాసులుచేసిన ప్రార్థనపైని శ్రీ గురుస్వాములవారు సహస్రకలశావాహనము చేసి యుండగా, కొందరు కర్మఠులు నిరాకరింపగా వారికి విశ్వాసము గలుగుట కొక కలశములోనున్న మంత్ర పూత జల మొక మూక బాలున కభిషేకింపగా, నాతడు సకల విద్యాప్రవీణుడై యుండెను.

పిమ్మట మూకత్వముబాసి తత్క్షణమందే మూకపంచశతి యనెడు స్తవముచే శ్రీకామాక్షిదేవిని ప్రార్థించెనట ఆగ్రంథ మచ్చుపడే యున్నది. అపైని పురజనులు నమ్మినందున సహస్రకలశాభిషేకముచేసి తొంటి

కళల నావేశింపజేసి యొక శ్రీ చక్రమును శ్రీ కామాక్షి కెదురుగా స్థాపించి యుంచిరట. ఆచక్రమందే పూజలు జరుగుచున్నవి.

(మఱియొక విశేషము వింటిమి ఎట్లన్నను.)

ఏలాలకాంబ భోగశక్తి. కామాక్షి వీరశక్తి, ఈమె చతుర్భుజ మనోన్మణి యోగశక్తి. ఈమె ద్విభుజ, తంజావూరు మహారాజు పూర్వ మందు వరదరాజోత్సవ మూర్తిని కామాక్షిని జుల్వన గొంపోయి యుండగా వైష్ణవులు వెంటనేపోయి యర్చకవేషంబున ప్రవేశించి వర దరాజమూర్తిని పాడెపైని గట్టి శవమని యేడ్చుచు కోటపైకి తోడ్చుకొని వచ్చి యంచలుమీద మరల కంచిలో వెంచేపుచేసి యిప్పటియట్లు పూజిం పుచుండిరనియు పిమ్మట తంజావూరు మహారాజు కామాక్షినిగురించి దిట్ట పరిచినందున తోడ్చుకురా శక్యముగాక భక్తులు లలితాదేవిని కామాక్షి స్థానమందు ప్రతిష్ఠించిరనియు ప్రసిద్ధిగానున్నది.

ఇదిగాక అయోధ్యాది సప్త పురములలో మూడు విష్ణుస్థానములు మూడు శివస్థానములు కాంచిశివకేశవోభయస్థానమై యర్ధనారీశ్వరరూప మైనందునను శివుడు కామాక్షి కఠినస్తనాంకితుడైనందునను దీని నేకాంత క్షేత్రమనియు నందురు, శ్రీకామాక్షికాజ్ఞేయముగా గర్భాలయములోనే రహస్యబిలమని యొక గుహగలదు. అది నాగ లోకమువరకు నున్నదట. దానిలో క్షీరాభిషేకము చేయుచుందురు.

శ్రీ యేకామ్రేశ్వర ధ్యానశ్లోకములు.

శ్లో. మూలేచూతమహీరుహస్య నివసన్నాలం జగత్సంపదామ్।
మోహాపాయరసాయనం ప్రణమతాం ముగ్ధేందుచూడామణిః।
కామాక్ష్యాఃఠిన స్తనాంకితవపుర్వ్యాఖ్యాతకామాగమః।
కళ్యాణం సతతంకరోతుభగవాన్ కాంచీపురీనాయకః॥

—✻శ్రీ కామాక్షి ధ్యానశ్లోకము. ✻—

శ్లో. క్వణత్కాంచీదామాకరికలభ కుంభ స్తనభరా।
పరిక్షీణామధ్యేపరిణత శరశ్చంద్రవదనా।

ధనుర్బాణాన్ పాశం సృణి మపి రధానా కరతలైః।
పురస్తాదాస్తాన్నః పురమథితు రాహో పురుషికా॥ ౧.

అరుణాం కరుణాతరంగితాక్షీం ధృతపాశాంకుశపుష్పచాపబాణామ్.
అణిమాదిభిరావృతాం మయూఖై రహమిత్యేవ విభావయే భవానీమ్॥౨।

చతుర్భుజే చంద్రకళావతంసే కుచోన్నతే కుంకుమరాగశోణే।
పుండ్రేక్షుచాపాంకుశ పుష్పబాణహస్తే నమస్తే జగదేకమాతః॥ 3.

ఆపదకింకణీయం స్మరణీయం చరణయుగళమంబాయాః।
తత్స్మరణం కింకురుతే బ్రహ్మాదీనపిచ కింకరాన్కురుతే॥ ౪.

(అని దేవీమహిమగా చెప్పుదురు.)

ఇచ్చటికి రెండుమైళ్ళ దూరమున దక్షిణంగా నున్న చిన్నకంచి శ్రీ వరదరాజస్వామివారు వేంచేసియున్న దేవళము, గోపురములు, ప్రాకారములు, సుందరముగా నున్నవి, బంగరు గిల్టుచేసిన గరుడవాహనములు రెండు గజవాహనములు, హనుమద్వాహనములు, బంగరు పల్లకీ యొకటియు, నివి పదియారుకాళ్ళ మంటపములో నున్నవి.

౧౦౦ కాళ్ళ మంటపమొకటి ౧౦౦౦ కాళ్ళ మంటప మొకటి కలవు. అనంత సరస్సు, ఒకపుట్ట, ఒక రావిచెట్టు గ్రంథోక్తరీతిగా నున్నవి. పన్నిద్రా ళ్వారు మొదలయిన వారి ప్రతిమలు ప్రాకారాను స్యూతములుగా నున్నవి.

శ్రీ రామానుజాచార్యులవారు, పన్నిద్రాళ్వారు, నొకభాగమందున్న చిన్నమంటప తుల్యమందిరములో ప్రతిష్ఠింపబడి యుండిరి. మరి కొందరు బ్రహ్మాది పరివార దేవతలుండిరి. బ్రహ్మదేవుడు చిత్తస్థైర్యమును గురించి ఈ సత్యవ్రత క్షేత్రమం దశ్వమేధ యాగము సేయుచుండగా వపాభక్షణము సేయుచునుదయించిన వరము లిచ్చెగనుక యీస్వామికి వరదరాజ స్వామి యనెడు పేరువచ్చినది.

ఇది కరిగిరిని గొట్టి సమీకరించి కట్టినందున కించ దున్నతముగా నున్నది, వేరొక మందిరములో పెరిందేవితాయారనెడు పేరుగలిగి యమ్మవారు ప్రకాశింపుచున్నారు.

—※ ధ్యానము. ※—

శ్లో॥ వపా పరిమిళోల్లాస వాసితా ధరపల్లవమ్।
ముఖం వరదరాజస్య ముగ్ధస్మిత ముపాస్మహే॥ ౧.

శ్లో॥ సత్యవ్రతే ద్విరదభూభృతి కాంచికాయాం।
బ్రహ్మాశ్వమేధక చితోత్తర వేదికాయామ్॥ ౨.

శ్లో॥ ఆవిర్బభూవ వరదః ప్రణార్తి హారీయః।
పూర్వమధ్య తమహం శరణం ప్రపద్యే॥-

శ్రీ వరదరాజస్వామివారి యావిర్భావమును గురించినపురాణ గాథ యట్లున్నది.——

పూర్వమందు లక్ష్మీభక్తులయిన కొందరు మునులును, సరస్వతీభక్తులయిన కొందరు మునులును, తమతమయుపాస్య దేవతలయొక్క యుత్కర్షాపకర్షములను గురించి, వివాదపడి, తగవుదీర్చికొనుటకు, సత్యలోకమందున్న బ్రహ్మదేవుని సన్నిధికిబోయి సభికులతోడను వచ్చిన కారణం బెరింగింపగా విని వారేమియు ననజాలక యూరకున్నం జూచి వారి ప్రతివాదులు దన్నడుగకయున్నను వారిం గోరి పిలిచి బ్రహ్మ యోమునులారా సకల జగజ్జననీజనకులై ప్రకృతి పురుషులైనలక్ష్మీనారాయణులకన్న నధికముగల స్త్రీపురుషజీవులు వేరుగావున, లక్ష్మీకన్న సరస్వతి యధికురా లెట్లగుననిన విని, సరస్వతి చిన్నబోయి నదులలో నైనను నాకు శ్రేష్ఠత్వము గలిగింపుమని ప్రార్థింపగా, విష్ణు పాదోద్భవనై విశ్వపావనియైన గంగానదికన్న శ్రేష్ఠములైన నదులు లేనేలేవని బ్రహ్మయనగా, విని యవమానంబునకు సిగ్గుపడి దిగ్గునలేచి సరస్వతీనదియందంతర్ధానమునొందె, నంతపై గొంతకాలమునకు వాణీకాంతుండు చంచలస్వాంతుండై విన్ననైయున్న సమయంబున నో విరించీ హరినిగురించి సహస్రాశ్వమేధయాగంబులొనరించినం గాని, నీకీచిత్తచాంచల్యంబు సాకల్యంబునం బోనేరదనియు, నేనిన్నిజన్మంబులొనరింపగలనాయని విచారింపక సత్యవ్రత క్షేత్రింబునకరిగి కరిగిరియం దొక యశ్వమేధయాగంబునా నియోగంబున గావించితివేనిసహస్రాశ్వమేధయాగఫలంబు సులభంబుగా సంభవించునని, గంభీరస్వరంబున నశరీరవాణి వాణీ భర్తకు విని

పించిన విని డెందంబునం దమందానందంబు నొంది సత్య సంధు డైన సత్య లోకేశ్వరుండు సత్యవ్రత క్షేత్రంబునకు వచ్చి యచ్చటికి విశ్వకర్మను రావించి యరణ్యచ్ఛేదన పూర్వకంబుగా హస్తి శైలం బంతయు సమీకరింపించి యందు సకలవస్తు సంపన్నంబైన యొక పురంబునిర్మింపించి యింద్రాది బృందారకులు శేషాద్యశేష నాగలోక వాసులు, మానవులు, దానవులు, వశిష్ఠాది ముని శ్రేష్ఠులు, మొదలుగాగల సజ్జనులను బిలి పించి వారికెదగిన యుపచారంబులు గావించుటకు బ్రాహ్మణులను నియ మించి సుముహూర్తంబున యాగ సంకల్పం బొనరించునప్పుడు నిజమానస పుత్రుండైన వసిష్ఠమహామునిం బిల్చెను.

అంత నాధర్మపత్నియైన సరస్వతి యొకానొక కారణంబున నల్గి, సరస్వతీ నదిలో నంతర్భవించియున్నదిగావున నీవిప్పుడ చని యథోచిత సం భాషణంబుల బ్రసన్నం గావించుకొని దోడ్కొనిరమ్మనుడు. నతండట్లనే చని యంతప్రార్థించినను వినకిపూర్వోక్తస్వపరాభవంబుగ్గడించి, సరస్వతి రాను పొమ్మనిన, మరలవచ్చి వసిష్ఠుండీ వృత్తాంతంబు పరమేష్ఠి కెరింగించిన నతండు భర్తనతిక్రమించిన భార్యను విడుచుట పరమధర్మంబనియు సూర్యపుత్రియైన సావిత్రిని ధర్మపత్నిగా నంగీకరించి శ్రద్ధాదులైనయుపభార్యల తోడంగూడి, సంకల్పించి యాగంబు గావింపుమనెను.

తర్వాత నంగీరసుండు మొదలయిన సభికులు విన్నవించిన చందంబున హయోత్సర్జన పూర్వకంబుగా, భగవత్ప్రీతికరంబుగా యాగంబుగావింపు చుండం జూచి యింద్రాదిదేవతలులేచి యోపితామహా మాపేరు లుగ్గడిం పుచున్నే హవిర్భాగంబులు మాకు దొరుకకున్నవి, ధర్మంబుదప్పుటన్యాయ మాయని విన్నవింపం బ్రసన్నవదనుండై యన్నలువ యిట్లనియె.

ఓసురలారా స్వర్గాదిఫలార్థులొసంగుహవిర్భాగంబులిమ్మిం జెం దునేకాని కేవలమోక్షార్థులయినయస్మదాదులొసంగుహవిర్భాగంబులుభగవ దర్పితంబులగుటం జేసి, మిమ్ము జెందవని జెప్పుటయేకాక, కర్మ జ్ఞానంబుల తారతమ్యంబును, పుణ్యాపుణ్య స్వరూపంబును, తత్ఫల భూతంబులయిన స్వర్గనరకంబుల తెరంగును భక్తిమార్గంబున సవిస్తరంబుగా నెఱిం గించి యప్పటియట్లు జన్నం బొనరింపుచుండె.

నది యట్లుండ మున్ను పరిచారకులుగా నియమింపంబడిన బ్రాహ్మణులు విశేషాకథ పూర్వకంబుగా గీర్వాణుల నారాధింపుచుం బూర్వ సుపర్వులయెడ ననాదరంబుగానుండుటచే గల్గిన యవమానంబునకుసహింపక నిలింపవైరులు మునివేషంబున సరస్వతీ నదీతీరంబునకేగి ఘోరంబుగా గైవారంబుసేయఁజూచి, ప్రసన్నయైన సరస్వతీదేవి మీరువచ్చిన కార్యం బెఱింగింపుడనిన విని యమ్మా మిమ్ము వినాకరించి మీభర్త తగులాటకత్తెల తోగూడి యశ్వమేధంబు గావింపుచుండగ మేము మీపక్షంబుగ వాదించినం గినిసి ఋత్విక్కులుం దానును మమ్ము నిరసించి యుచ్చాటనంబుగా వించిరి కావుననియ్యుదంతంబంతయు విన్నవింపవచ్చితిమి. తగిన ప్రతీకారంబుశక్తి గలదేని చేసికొనుము. మావచ్చినకార్యంబిదియయని యుపాయంబునంబురి కొల్పి నిజనివాసంబులకు జనిరి.

సరస్వతి నత్యంతకుపితయై సహ్యాగిరి శిఖరంబెక్కి యందుండి నదీరూపంబున బ్రళయకాల సముద్రంబు వడువున ఘూర్ణిల్లుచు సత్యవ్రత క్షేత్రాభిముఖంబుగ, ఘోరాకారంబున బ్రవహింపుచువచ్చుచుండ యజమానుండగు చతురాననుండుదక్కఁ దక్కిన ఋత్విగాది సకలజనంబులు నందంద పాఱిగియుండిరి. పుండరీకాక్షనుండు బుండరీకాక్షైకశరణుండైయుండె.

నంతలో బీతాంబరుండు దిగంబరుండై యథోక్తకాదినామంబున దత్ప్రవాహంబున కడ్డంబుగ బవ్వళించి యుండ, సరస్వతి సిగ్గువడి నిల్చి ౧ స్రంప. ౨ కంప, ౩ పంప, ౪ అసమంజస, ౫ శుక్తిక, ౬ కనక, ౭ చండవేగ యనునామములచే సప్త ప్రవాహములై యా యథోక్తాది స్వామి కిరుగెలంకులం బ్రవహించె.

మొదట తమకంబున వేగంబుగ వచ్చినది వేగవతి యనం బ్రసిద్ధి కెక్కె. నింతలో బరమేష్ఠిమరల వసిష్ఠుం బంపి భగవత్ప్రీతిపాత్రంబయిన యీసత్యవ్రత క్షేత్రంబున వేగవతియను పేరుగల నీవు సకల నదీ శ్రేష్ఠ మగునట్లు వరం బిచ్చితి నని చెప్పించి రప్పించిన నప్పటికుల వెలంది యానందించివచ్చె. నిట్లువచ్చిన యచ్చపలాక్షిం గూడి యచ్చతుర్ముఖుండు యాగశేషంబు నిర్వర్తించి వపాహోమము సేయుచుండ వపాభక్షణంబు

చేయుచు, శ్రీమన్నారాయణుం డావసాపరిమళముతో పరిమళించుచున్న యుధరపల్లవముతోడ ప్రత్యక్షమై యాసరస్వతీదేవితోడి బ్రహ్మకును, ఆకామాక్షీ దేవితోడి యేకామ్రేశ్వరునకును కోరినవరములిచ్చి తాను వరదరాజమూర్తియై పెరుందేవికి తాయారుతోడ అప్పుడు మొదలుకొని యిప్పటివఱకునుభక్తులగుతన యమందానందప్రదర్శన దర్శనము కలుగఁజేయుటకై కాంచీపట్టణమున తానునిత్యోత్సవ పక్షోత్సవవసంతోత్సవ మహోత్సవాదులలో తిరుపల్లకి ఆళుంపల్లకి ఆళివాహన హంసవాహన అశ్వవాహన గరుడవాహనములతోను మఱి చంద్రప్రభ సూర్యప్రభలతోను తోరణాలపట్ట ఛత్రచామరాదులతోనుగూడ తిరువీధులు మాడవీధులు మండపాలు క్రీడావనములు మొదలైన వానియందు ఢక్కాఢమరు డిండిమ పటహాది నానావిధ నాగసర మేళతాళములువాయింప, కాపుగొలుసు గెజ్జగొలుసు అందెలగొలుసు మొదలగు సొగసుగల సొమ్ములతోడి రూపరేఖాను గుణగణకలు శ్రోతృజనమనోనురాగజనకములైన రాగవిశేషములాలాపింప, ముందును వెనుకను అధ్యాపకులు గోష్ఠితో అనుసంధించెడి ద్రావిడవేద సామవేదములుఘోషింప నేత్రానంద శ్రోత్రానందములు గలుగజేయు భగవన్నామ గుణానుభవ స్తోత్రములతోడి భాగవత భజనలు ప్రకర్షణంబుగ ప్రహర్షణంబుగను వేంచేయుచు సామాన్యులను సైతము పవిత్రజన్ములనుగజేయుటకునై చిత్రవిచిత్రముగ సేవసాయించుచుండును.

ఈకాంచీపట్టణము అయోధ్యా, మధురా, మాయా, కాశీ, కాంచీ, అవంతికా, పురీద్వారవతి, చైవసప్తైతా మోక్షదాయికాః, అనియీయేడుపట్టణములును ముక్తిప్రదములేయైనను, యీకాంచీపట్టణముయీప్రాంతమున భుక్తిముక్త్యుభయప్రదాయకమని శిష్టులువచియించెదరు.

ఇందు మహాదేవ మహావిష్ణు దేవోభయ దేవాలయములును, తక్కిన యాయీఅు ముక్తిప్రదపట్టణములేయైనను, మూడు అయోధ్యా, మధురా, ద్వారవతీ, పట్టణములు ప్రసిద్ధములైన విష్ణుదేవాలయములతోను మాయావంతికా కాశీపట్టణములు మూడును ప్రసిద్ధములైన శివదేవాలయములతోనునుండునవి అంతప్రశస్తము.

యీపట్టణము పద్మాకాశబిలముతోను తత్స్వరూపిణియైన కామాక్షీదేవి దివ్యాలయముతోను ఏకామ్రనాథుండనెడి పరమశివమూర్తి దివ్యాల

యములోను నారాయణమూర్తియైన వరదరాజస్వామి పుణ్యకోటివిమాన మునతోను, మఱియు పదునెనిమిది విష్ణ్వాలయములతోను నూటనాలుగుశివాలయములతోను ప్రళయబృందాది మొదలగు శక్త్యాలయములతోను విఘ్నేశ్వర కుమారస్వామి శాస్త్రాద్యాలయములతోను మఱితొమ్మిది మహానదులతోను ఇరువదియొక్క మహాతీర్థములతోను మఱియు ననేకదేవమునులచేత ఏర్పఱుపఁబడిన తీర్థభేదములతోను ప్రసిద్ధమైయున్నది.

ఇదిగాక అందుమందటికరాకాశ బిలముతో దివ్యకాంచనవృక్షమును, దానివాయుదిక్కున వేదైకామ్రవృక్షమును, ఆమూలమున జ్యోతిర్లింగమును, ఆబిలమున కాగ్నేయదిక్కున శ్రీమన్నారాయణమూర్తికి నిత్యనివాసమైన దివ్యవల్మీకము నొకటిగనుండెను.

అదిగాక, ఆజగత్కారణ కర్తయైన శ్రీమన్నారాయణమూర్తి ఆపరాకాశ బిలమునొద్ద తాను నారాయణ, సంకర్షణ, వాసుదేవ, ప్రద్యుమ్న అనిరుద్ధులఅను అయిదురూపములు ధరియించి తమతమపేరిటతీర్థంబొక్కొక్కటినిర్మించి ఆయైదుతీర్థములు నొక్కచోటసదోషముగా యేర్పఱచినందున అది పంచతీర్థమనఁబడియె.

ఇట్టియీపట్టణము, భూలోక భువర్లోక స్వర్లోకములు మూఁటిలోను శ్రేష్ఠమౌటవలన భువనత్రయసారపురమనియు, అచటతపసుచేయువారికి సకలాష్టసిద్ధులను గలుగుచుండుటసు వసిద్ధికరపురమనియు, బ్రహ్మవిష్ణుమహేశ్వరులు వాసముచేయుటవలన త్రిమూర్త్యావాసపురమనియు, పరాశక్తికన్యారూపముదాల్చి అంధకాసురునిసంహరించి యీపురమును రక్షించెను, గనుక, యిది కన్యాగతుపురమనియు బ్రహ్మచేతపూజింపఁబడినదికాఁబట్టి కాంచీపురమనియు, అ నామము లేక యుండునదిగనుక నిరపాయస్థిరపురమనియు; అచటతపసుచేయువారికి సకలసిద్ధులును గలుగుటవలన తపస్సిద్ధిపురమనియు, ప్రళయకాలమందును నాశము లేకయుండునదిగనుక ప్రళయజిత్పురమనియు, ఇందు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు నివసించియుండుటవలన బ్రహ్మపురము విష్ణుపురము శైవపురమనియు, ఆపరాశక్తి నివాసస్థానముగా నుండుటవలనశక్తిపురమనియు, ప్రసిద్ధపడియున్న పేర్లతోడఁగూడిన పుణ్యక్షేత్రము.

శ్రీ కాంచీ మహా క్షేత్రము
సంపూర్ణము.

పక్షితీర్థము వేదగిరియు రుద్రకోటీశ్వరక్షేత్రము.



చెంగల్పట్టు రైల్వేస్టేషనుకు సమీపమందున్న పక్షితీర్థవిశేషము లెట్లనన్న.

కృతయుగాదియందు మహర్షులైనయెనమండ్రు భోగేచ్ఛగలిగి శివునిగురించి చిరకాలము తపస్సుచేయగా శివుడు ప్రత్యక్షుమైనంతలో వారు తమభోగేచ్ఛనువిడచి ముక్తినిమ్మని వరమడుగగా సర్వజ్ఞుడైన శివుడు వారి ప్రథమసంకల్పమెరింగి యోగానులాగా మీరు యుగమున కిద్దరిద్దరుగా నాలుగుయుగములకు మీరెనిమిదిపక్షులై ప్రతిదినమందు గంగాసేతుస్నానములుగావించివచ్చి నాప్రసాదమును భక్షించుచూ పవిత్రులైనపిమ్మట మీరుకోరిన రెండవవరమిచ్చెదనని నిర్ణయించి చతుర్వేదాత్మకమైన యీవేదగిరియందు లింగరూపముగా వేంచేసియుండిరట.

తరువాతరుషులు,

౧, కృతయుగమందు పూష, విధాత యనెడు పేళ్ళుగల పక్షులైరి.

౨, త్రేతాయుగమందు, సాంపతి, జటాయువనెడు పేళ్ళుగలపక్షులైరి.

3, ద్వాపరయుగమందు, శంభుగుప్త, మహాగుప్తులనెడు పేళ్ళుగల పక్షులైరి.

౪, కలియుగమందు, శంబర, శంబరాక్షులనెడు పేళ్ళుగలపక్షులైరి.

నిత్యమును గంగా సేతుస్నానము లొనరించి రెండుయామములకు యిచ్చటికివచ్చి స్వామిప్రసాదమును భక్షించి ఘృతపానముచేసి పోవుచుండును, పక్షిదర్శనార్థమై పోవువారు శంఖతీర్థములో స్నానముచేసుకొని ఫలపుష్పాదులు తీసుకొని వుదయము కొండయెక్కి స్వామిపూజ గావించి కనిపెట్టియుండగా పక్షి పండారంవచ్చును. పదిఅణాలు మొదలు పదిరూపాయలవరకును శక్త్యానుసారం మెచ్చెదరు, ఆపండారం స్నానముజేసి శర్కరతో పొంగలివండి ఘృతపాత్ర సహితంబుగా మంటపమునకువచ్చి అచ్చటప్రజలను గూర్చుండనియమించి తాను సాష్టాంగ నమస్కారపూర్వకంబుగా పీటమీద గూర్చుండి జపించుచుండగా తెల్లనిపక్షులు రెండునువచ్చును, వెంటనేపొంగలి ఘృతము యిచ్చిన నవిభక్షించి తృప్తిపొంది మరలపోవును, తత్ప్రసాదమని శర్కరాదులిచ్చును.

—[వేదగిరియందున్న రుద్రకోటీశ్వర క్షేత్రము.]—

పన్నెండేండ్లకొకనాడు యీస్థానాధికారికి స్వప్నగోచరమైనదినాడున్ను నిరీక్షింపుచుండగా సుశబ్దంబుగను, వెంటనే శంఖతీర్థములోమునిగివెదకగా మహాశంఖమొకటి దొరుకును నదియు బంగరుతొట్లలోనునిచి సోత్సవంబుగా తోడితెచ్చి వేదగిరిమీద వేంచేసియున్న శ్రీవేదగిరీశ్వరస్వామిసన్నిధిలోనునిచి పూజింపుచుందురు, యిట్లుదయించిన శంఖములనేకములున్నవి, యిందునుంచి యీతీర్థమునకు శంఖతీర్థమని యందరు వింటిమి.

పన్నెండేండ్లకొకసారే ఫాల్గుణమాసములో నొకనాడు అకస్మికంబుగానురిమి యుల్కాప్రాయముగా సుశబ్దముగా తేజఃపిండము (పిడుగు) ధ్వజస్తంభమునకు దక్షిణపార్శ్వమందుపడి గుడిలోనికిపోయి స్వామికిప్రదక్షిణంబుగా మరల ధ్వజస్తంభమున్న చోటికివచ్చి యంతర్ధానమగుట గలదనియు రేఖాచిహ్నమప్పుడు గనంబడుననియు దీనినే యింద్రపూజ యనిచెప్పుదురనియు పిడుగుబడినప్పుడు గుడిలోనున్న యర్చకులు మూర్ఛనొంది శీతలోపచారములవల్ల తెప్పిరిల్లుదురనియు నెన్నడు నెవరికిని నపాయము లేదనియు వింటిమి, స్థలపురాణమునందుదీనిమహిమ పెక్కుతెరంగులవర్ణింపబడినది.

ఒక శెట్టికూతురైన బొక్కమ్మయనుకన్య మిక్కిలిభక్తురాలైతపస్సుచేసి ప్రసన్నులైనస్వామినే భర్తనుగా వరించినందున తదిష్టప్రకారము గా స్వామి జరిగించగా త్రిపురసుందరియను నమ్మవారికి నసూయాకోపము లుదయించి వేద

గిరివిడచి దిగువనే నివసింపగా శివుండున్నవారికి సహాయముగా నొకభక్తుని పంగా నతండామెతో నచ్చటికివచ్చి తత్పార్శ్వమందుండెననియు పదదినములకొకసారి కొండపైనుండి స్వామివారమ్మవారికడకు వచ్చుచుందురనియు దిగువతిరుపతిలోనున్న పెద్దగుడిలో భక్తవత్సలేశ్వరుడనుపేర వేంచేసియుండెననియు చొక్కమ్మ చొక్కనాయకి యనుపేరు గలిగియుండెననియువింటిమి

ప్రతిచైత్రమాసములో బ్రహ్మోత్సవంబున యావన్మూర్తులను వేదగిరికి ప్రదక్షిణంబుగా తిరువీధులేగించెదరు, వుత్సవముచూడవేడుకగానుండెను. యీకొండమీద సంజీవిని మొదలైన మహౌషధములున్నవియనియు వర్షాకాలములో వాటిమొదటినుండు మన్ను నీటితోకరిగివచ్చుననియు దీనిసధరించువారికి బ్రహ్మహత్యాది పాపములున్ను కుష్ఠాదిరోగములున్ను పోవుననియుకొందరనిరి, యీమట్టి సంగ్రహించితెచ్చుట శిష్టాచారమై యున్నది.

పక్షితీర్థము రుద్రకోటీశ్వర క్షేత్రము
సంపూర్ణము.

శ్రీచిదంబరమహాక్షేత్రము.





పుండరీకపురమనియు, తిల్వవనమనియు, వ్యాఘ్రపురమనియు, అభ్రి
సభయనియు, ఇత్యాది నామంబులుగల యీచిదంబరక్షేత్రము విరాట్పురు
షునకు దహరాకాశాఖ్య హృదయస్థానమని యుపనిషత్ప్రసిద్ధమైయున్నది.

శ్లో॥ శ్రీపర్వతం శిరస్థానే వేదారణ్యంతు లలాటకే।
అవిముక్తం భ్రూవోర్మధ్యే హృదయేతు చిదంబరం॥

మిత్యాది శ్రుత్యుక్తరీతిగా మహాయోగులు ధ్యానము శేయవలయున
ని యోగశాస్త్ర రహస్యముకలదు, యీక్షేత్రమహాత్త్వము బహుపురాణము
లలోనున్నది, నాలుగుగోపురములు అయిదు ప్రాకారములుగలవు, ప్రథమ
ప్రాకారమనగా గర్భప్రాకారములో జ్ఞానసభ, హేమసభయని నామాం
తరములుగల చిత్సభయొకటిగలదు, దీనివిశేషంబు లెట్లన్నను.

౧॥ పంచాశద్వర్ణములు, అస్త్రిఖారముగానడుగున చేర్చబడినవి,
౨॥ చతుర్వేదములను నాల్గుపెద్దస్తంభములుగా నిల్పిరి.
౩॥ షట్శాస్త్రములను నారు చిన్నస్తంభములుగానుంచిరి.
౪॥ యిరువదియెనిమిదిశివాగమములు క్రిందిపీఠముగా వేయబడినవి.
౫॥ తొంబదియారుతత్త్వములు గవాక్షులుగానుంచబడినవి.
౬॥ శ్రీశివపంచాక్షరిమహామంత్రము సన్నిధియందైదుమెట్లుగానుంచిరి.
౭॥ చతుష్షష్టికళలనగా అరువదినాలుగువిద్యలుకమ్ములుగానమర్చబడెను.
౮॥ పదునాలుగులోకములుగా మీదిపలకలుంచబడెను.
౯॥ నవశక్తులతోవిఘ్నికకలశములుగావిమానోపరిభాగమందుంచబడినవి.
౧౦॥ డెబ్బదిరెండువేలనాడులు వాడుబిళ్ళలకు మేకులుగా తాచబడినవి.

ఇట్టి యీచిత్సభలో శ్రీచిదంబరపరమానంద తాండవమూర్తి దక్షి
ణాభిముఖముగా,

శ్లో॥ ప్రథమంవహ్నిహస్తంచ ద్వితీయంచరణంతథా।
తృతీయంలంబహస్తంచ చతుర్థం డమృగంస్మరేత్।
అభయంపంచమంవిద్ది తాండవంభావయేత్సదా॥

అనునట్లు వెంచేసి విరాజమానమగుచుండె, శ్రీశివకామసుందరియను
యమ్మవారు దక్షిణాభిముఖముగానే యుండి శివతాండవమును క్రేగంటజూ
చుచున్నట్లున్నారు, యీయమ్మవారిమూర్తి సువర్ణమయము, యీమొదటూ
ర్పుగా స్వర్ణభైరవుడున్నాడు, ఏకమందిరములో వీరందరుండిరి. చిదంబర

మూలమూర్తికి పడమరగా నుత్తరమువైపు పరదాలోగోడమీద చిదంబరచక్రము మొదలైన సువర్ణమయములైన చిదంబరరహస్యములున్నవి, స్వామిసన్నిధిలో ప్రాఙ్ముఖముగా తిల్లగోవిందరాజస్వామివారును పుండరీకవల్లియను పేరుగల లక్ష్మీదేవియును నున్నారు, యిదిచిత్సభయందురు, దీనిపైని సువర్ణమయములైన పోడుబిళ్లలనగా పెంకులు స్థాపించిన విమానము, గృహాకారముగానున్నది, యీయుగమందు తామ్రాకారముగా గనంబడుచున్నదందురు. పాకభాగమునకు బోయిచూచితే స్వామికిసరిగా మీదను సువర్ణమయములైన యోడుబిళ్లలు కనంబడును.

యీస్వామితుల్యముగానే అనాదికాలమునుబట్టి మూర్తీభవించినస్ఫటికలింగంబును, మరకతమణి మయమైన యానందనటేశమూర్తియును కనకసభయనెడు సన్నిధిమంటపములో నిత్యమును షట్కాలములయందు యథావిధిగా వ్యాఘ్రపాదపతంజలి నిర్దిష్టసూత్రప్రకారముగా నారాధింప బడుచునవి. యీచిదంబర సభానాయక మూలవిగ్రహమునకు సంవత్సరములో ఆరుమార్లు జ్యేష్ఠాభిషేకముగనుక శ్రీచిత్సభలోనుండి కనకసభమును తమ్మవారితో స్వామివారిని వేంచేయజేసి యభిషేకించు కాలములు.

౧॥ చైత్రమాసములో శ్రవణనక్షత్రమందున
౨॥ శ్రావణ శు ౧౪ కి
౩॥ భాద్రపద శు ౧౪ కి
౪॥ మాఘ శు ౧౪ కి
౫॥ జ్యేష్ఠమాసములో బ్రహ్మోత్సవమందున
౬॥ మార్గశీర్షమాసములో బ్రహ్మోత్సవమునందున

౧॥ చిత్సభ } శ్రీచిదంబరతాండవమూర్తియు శ్రీకామసుందరియమ్మవా
౨॥ కనకసభ } [రుండునవి.
౩॥ రాజసభ, వేయిగాళ్లమంటపములోనేయున్నది.
౪॥ నర్తనసభ, ఊర్ధ్వతాండవేశ్వరులున్నారు.
౫॥ దేవసభ, సోమాస్కందమూర్తి, శివానందనాయకి, సుబ్రహ్మణ్యస్వామి, వినాయకుడు, భిక్షాటనమూర్తి, చండికేశ్వరుడు. యీ ఆర్గురుత్సవమూర్తులున్నారు.

ఇచ్చటితీర్థములు.

౧, శివగంగాతీర్థము ♦ ౨, పరమానందతీర్థము ♦ ౩, గుహ్యాతీర్థము ♦ ౪, వ్యాఘ్రతీర్థము ♦ ౫. యవ్వనతీర్థము ♦ ౬, నాగతీర్థము ♦ ౭, శివతీర్థము ♦ ౮, క్షీరాబ్ధితీర్థము ♦ ౧౦, బ్రహ్మతీర్థము ♦

౧॥ కైలాసశైలభువనే త్రిజగజ్జనిత్రీం గౌరీంనివేశ్యకనకాచితరత్నపీఠే। నృత్యంవిధాతుమభివాంఛతిశూలపాణౌ దేవాఃప్రదోషసమయే నుభజంతిసర్వే

౨॥ మహేశంసురేశంసురారాతినాశంవిభుంవిశ్వనాథంవిభూత్యంగభూషమ్ విరూపాక్షమింద్వర్కవహ్నిత్రినేత్రంసదానందమీడేప్రభుంపంచవక్త్రమ్ ♦

౧॥ కంచిలోనేకామ్రస్వామివారు పృథ్వీలింగము

౨॥ జంబుకేశ్వరములో జంబుకేశ్వరస్వామివారు అప్లింగము

3॥ తిరుణామలలో యరుణాచలేశ్వరస్వామివారు తేజోలింగము

౪॥ కాళహస్తిలోని కాళహస్తీశ్వరస్వామివారు వాయులింగము


చిదంబరములోని చిదంబరేశ్వరస్వామివారు ఆకాశలింగము

ఇటుల క్షేత్రమహాత్వములయందలి గ్రంధములలో నుదహరింపబడియున్నది ♦

చిదంబరక్షేత్రమహిమ

సంపూర్ణం.

చియ్యాలిక్షేత్రము.




శ్రీస్వామిపేరు బ్రహ్మపురీశ్వరుఁడు, అమ్మవారిపేరు త్రిపురసుందరి, వీరు ప్రత్యేకాలయములలో నున్నారు. గుడివద్దనే బ్రహ్మతీర్థమున్నది. గుడిచుట్టు ననేక దేవతా మందిరములు, లింగములు, భక్తవిగ్రహ శ్రేణులును గలవు. వృషభవాహనులు గుడిలోనే యున్నారు. స్వామివారిగుడికి ప్రదక్షిణముగా నుత్తర పార్శ్వమునకుఁ బోఁగా అచ్చటనున్న పెద్దగుడి మెట్లెక్కిబడి నిప్రాగ్దక్షిణముగా మెక్కిపోఁగా ప్రాఙ్ముఖముగా మహోన్నతములై యుమామహేశ్వరవిగ్రహములు రెండు తత్తత్పరివార దేవతాసహితములై యున్నవి, అచ్చటనుండి పశ్చిమాభిముఖముగా మరికొన్ని మెట్లు మెక్కిపోఁగా, దక్షిణాభిముఖముగా వేంచేసియున్న [చట] శరనాథుఁడనెడు దేవుని దర్శనమగును, శరభావతారము యొక్క మహోగ్రతను సహింపజాలక బ్రహ్మాదిదేవతలు ప్రార్థింపగా దిగంబరముగా శాంతమై వెల్సిన శరభవిగ్రహ మిదేనని స్థలజ్ఞులనిరి, కాలభైరవుడని కొందరనిరి, యీయనకు ప్రతిశుక్రవారము రాత్రి, పునుగు, జవ్వాదితో నభిషేకించి పూజింతురు, అలంకారములు, వాహనములు, వుత్సవములు, భోగరాగములు అనుకూలముగానున్నవి.

జగన్నాథమన్నాథగౌరీసనాథ ప్రసన్నానుకంపిన్విపన్నార్తిహారిన్।
మహఃస్తోమమూర్తే సమస్తైకబంధో నమస్తే నమస్తే పునస్తే నమోఽస్తు॥

నివాసః కైలాసే విధిశతమఖాద్యాః స్తుతికరాః కుటుంబం త్రైలోక్యం కృతకరపుటః సిద్ధినికరః- మహేశః ప్రాణేశస్తదవనిధరాధీశతనయా న తే సౌభాగ్యస్య క్వచిదపి మనాగస్తి తులనా॥

చియ్యాళిక్షేత్రము సంపూర్ణము.

వైద్యనాథక్షేత్రము.



శ్రీవైద్యనాథేశ్వరస్వామివారిగుడికి మూడు ప్రాకారములు, నాలుగు గోపురములుకలవు. రెండుప్రాకారములలో మట్టను మందిరములున్నవి. స్వామి వారుపశ్చిమాభిముఖముగాను, దక్షిణాభిముఖముగానున్నది. అమ్మవారుబాలాంబి కయుండెను. దండనాథస్వరూపమూర్తియున్నది, దానికెదురుగా శ్రీరాములవారు జటాయువునకు దహనముచేసిన గుండమున్నది. సిద్ధామృతతీర్థముకలదు. కుమార స్వామివారికికార్తీకమాసములో కృత్తికానక్షత్రమందువిశేషోత్సవముచేయు చుందురు. అనేకులువచ్చి సేవించి అభీష్టసిద్ధినొందుచుందురు.

శ్లో॥ బాలేశ వైద్యనాథేశ మహాపాపహరేతిచ।
పఠేత్సామత్రయంనిత్యం భవరోగనివారణమ్॥

అనిస్వామివారిమహిమను దెల్పుదురు.


ప్రణమామ్యథయామిచాపరంశరణంకంకృపణాభయప్రదమ్
విరహోపవిభోప్రియామయాంపరిశిష్యామిభవన్మయంజగత్॥
ఆపత్సుమగ్నఃస్మరణంత్వదీయం కరోమిదుర్గేకరుణార్ణవేశి।
నైతచ్ఛఠత్వంమమభావయేథాః క్షుధాతృషార్తాజననీంస్మరంతి॥

వైద్యనాథక్షేత్రము సంపూర్ణము.

మాయూరక్షేత్రము.







కావేరీశాఖకుదక్షిణభాగమందు మాయూరేశ్వరనామముగలస్వయం వ్యక్తశివస్థలమున్నది, అమ్మవారు అభయాంబిక, గణపతి,కుమారస్వామి,సభాపతిమొదలైనయనేకదేవతలయొక్క మందిరములున్నవి, అనుకూలముగానే పూజాదులుజరుగుచున్నవి.

హరివిరించిసురాధిపపూజితంయమజనేశధనేశనమస్కృతమ్।
త్రినయనంభువనత్రితయాధిపంభజతరేమనుజాగిరిజాపతిమ్॥
శరణంతరుణేందుశేఖరఃశరణంమేగిరిరాజకన్యకా।
శరణంపునరేవతావుభౌశరణంనాన్యదుపైమిదైవతమ్.

విధాత్రీధర్మాణాంత్వమసిసకలామ్నాయజననీత్వమర్థానాంమూలధనదననీయాంఘ్రికమలే. త్వమాదిఃకామానాంజననికృతకందర్పవిజయేసతాంముక్తేర్బీజంత్వమసిపరమబ్రహ్మమహిషీ॥

కావేరీశాఖకుత్తరభాగమందున్నతిరువందళూరిలో శ్రీపరిమళరంగనాయకులవారిమందిరమున్నది, స్వామివారికినాలుగుభుజములున్నవి, శిరోభాగమందు,సూర్యుడు-నాభియందు,బ్రహ్మ-పాదములయందు,చంద్రుడుయుండిరి, శ్రీదేవి,భూదేవి,గంగా, కావేరీవిగ్రహములుసుందరముగానేయున్నవి, పూజాదులనుకూలముగానేజరుగుచున్నవి.

ఉ॥ జనసుతభక్తహృత్సరసిజాతదివాకరపుండరీకలో।
చలహరినీలదేహదితిజప్రకరాచలదేవకాం।
చనశుభపత్త్రభావభవశాసనమిత్రమహాహితల్పచం।
దనకలితాంగభూరిభవరోగనివారకరంగనాయకా.

మా॥ జలరుహనిభపాదా సత్యమార్గానుమోదా।
బలదనిభశరీరా శక్రవైరిప్రహారా।
సలలితశుభభావా సర్వవంద్యప్రభావా।
కలితదరరథాంగా కౌస్తుభాశోభితాంగా॥

గ్రామము, కోనేరు, సత్రము, అనుమూఁడునుగానుండెడిన॥

మాయూరక్షేత్రము సంపూర్ణము.

రాజమన్నారుగుడియనుమహాక్షేత్రము.



నేడామంగళపుష్పేపడకటకుదక్షిణముగా ౮ మైళ్ళదూరములో చంపకారణ్యమనియు, దక్షిణద్వారకయనియు ప్రసిద్ధికెక్కిన రాజమన్నారుగుడియను క్షేత్రము. ౨-౩ మైళ్ళవిడివిగలిగి బ్రాహ్మణ, వైష్ణవ, బృందభూయిష్ఠమైన గ్రామమున్నది॥

౧ హరిద్రాతీర్థము
౨ శంఖతీర్థము
౩ చక్రతీర్థము
౪ క్షీరాబ్ధితీర్థము
౫ గోపీనాథతీర్థము

ఈతీర్థములలో హరిద్రాతీర్థము ముఖ్యము, చోళదేశే చంపకారణ్యక్షేత్రే-దక్షిణద్వారకాయాం-శ్రీరుక్మిణీసత్యభామాసమేత శ్రీరాజగోపాలస్వామిసన్నిధౌ-హరిద్రాతటినీస్నానమహంకరిష్యే - అని యిచ్చట సంకల్పము చెప్పుదురు॥

౬ అగ్నితీర్థము
౭ లక్ష్మీతీర్థము
౮ కృష్ణతీర్థము
౯ గజేంద్రమోక్షతీర్థము

ఈమహాక్షేత్రమునందు గొప్పగోపురములుగ లసుందరమైనదేవతామందిరముకలదు, అందు లోధృవులుగా శ్రీపరవాసుదేవులును, ఉత్సవులుగా రాజమన్నారుస్వామివారును, చంపకలక్ష్మి యనునమ్మవారును, శేషవటపత్రశాయియైనసంతానగోపాలమూర్తియును, రజితధేనువును, పంచభైరవులును వెంచేసియుండుటయేగాక, యాళ్వారాదులునుంగలరు, అమ్మవారిమందిరము దీనికిదక్షిణంబుగానున్నది, తక్కినవారు స్వామిసన్నిధిలోనేయున్నారు, స్వామికిరుప్రక్కలను శ్రీదేవియు, భూదేవియు నుండిరి, మంచివిలువగలయలంకారములున్నవి.

పూర్వమందు గోభిలమహర్షి చిరకాలము శ్రీకృష్ణునిగురించి యీచంపకారణ్యమందు తపంబుసేయుగా శ్రీకృష్ణుడు ప్రత్యక్షమై సకేమి కావలయునో వేడుమనిన నతండు మీరిచ్చట వెంచేసియుండవలయుననియు, దక్షిణద్వారకయని యిది ప్రసిద్ధికెక్కి ద్వారకలో జరిగిన చిన్నిలీలలు జరుగుచుండవలయుననియు ప్రార్థింపగా నట్లనేయనుగ్రహించెనని స్థలపురాణజ్ఞులుచెప్పిరి.

క్షేత్రమును గురించినసారశ్లోకములు.

శ్రీచంపకవనంనామ ప్రసిద్ధంభువనత్రయే।
అమృతోద్భవబీజేభ్య స్సముత్పన్నంవనంశుభం॥
నానాపక్షిసమాకీర్ణం నానామృగనిషేవితం।
నానామునిజనాకీర్ణం నిర్వైరంలోకపూజితమ్॥
కనకకమలవల్లీ రాతో రాజగోప స్సకలభువన హ్లాదీకృతో వాసుదేవః హరి।
కనకవిపినమధ్యే దక్షిణద్వారకాయాం వసతిసతతజనానాం కామితార్థప్రదాతా॥
శింజన్మంజీరనూపురరంజితాంఘ్రియుగలం జంఘాద్వయాలంకృతం।
జానుభ్యాంలసదూరుకాండమనఘద్యావత్తనాభ్యుజ్జ్వలం।
లక్ష్మ్యాధిష్ఠితవక్షసంకరలసద్వేత్రంప్రసన్నాననమ్।
నానారత్నవిరాజమానమకుటం శ్రీరాజగోపంభజే॥
గోపికాంసనిహితైకబాహవే హేమవేత్రమితరేణబిభ్రతే।
రాజగోపవపుషేనమోస్తుతే చంపకాటవినివాసినే హరే॥
భుక్తిముక్తిమకరందపూరితం భక్తచిత్తకలహంససేవితం।
గోభిలాదిమునిబృందపూజితం చంపకేశపదపంకజంభజే॥

౨ ఉత్సవమూ త్యాగరాజస్వామివారుయీయనభార్య నీలోత్పలాంబ
3 కమలాంబ యీమెయాదిశక్తి

సప్తఋషులు బ్రహ్మయొక్క చిత్తస్వాస్థ్యముకొఱకుకోరించి యిచ్చటత పస్సుచేయగా కమలాలయతీర్థములోనుండి ప్రత్యక్షమైనవారు యీ మూడవ మహాయుగములనుండి స్వామిని పెండ్లాడుటకిచ్చట తపస్సుచేయుచున్న కన్యదియట యీమెసమీపమందు సరస్వతీతీర్థమని యొకబావి దక్షిణముగానున్నది

అందులోని నీరుద్రావినవారికి చిత్తచాంచల్యముపోవునట ♦

౧ ఈతిరువారూరుదక్షిణ శ్రీకాశీక్షేత్రము ♦

౨ గయేకరేయనగు దక్షిణగయ దీనికి ౨ మైళ్ళు తూర్పుగానున్నది ♦

3 తిరుకణ్ణ మంగై భక్తవత్సలస్వామి విష్ణ్వాలయము 3 మైళ్ళు తూర్పుగా నున్నది ♦

౪ దక్షిణభాగమందు ౨ మైళ్ళలో వందోంబాలే గ్రామమున్నది, ఇదియుత్తరగోకర్ణమట, యీ వొప్పునది పంచక్రోశాన్మక మహాస్థలమని ౨౮ అధ్యాయములుగల స్థలపురాణములోనున్నదని వింటిని ♦

పూర్వమందు దుర్వాసమహర్షి తపస్సుసేయగా స్వామివారు పుట్టలోనుండి యావిర్భవించి ప్రత్యక్షమైనారుగనుక వల్మీకేశ్వరులని స్వామికిపేరు వచ్చినది గ్రామ సమీపమందే దూర్వాససమాధిగుడియున్నది, ఇది స్వయం వ్యక్తస్థలముగనుక శ్రీజగన్నాథ భువనేశ్వర మహాక్షేత్రములలోవలెనే నిచ్చట తీర్థప్రసాదములు పండితపామర సాధారణముగా స్వీకరింపుచుందురు, ఈదేవస్థానమునకు రు ౫౦౦౦౦౨ యాబైవేలు నగదుసాలుకు వచ్చునుగనుక అనుకూలముగా వుత్సవాదులు సంతతము జరుగుచుండును, కమలాలయతీర్థము విశాలముగాను పెక్కుఘట్టములు మంటపములు గలదిగానున్నది, గుడిప్రాకారములో ౧౦౮ ఆలయములున్నవి, ప్రథమప్రాకారములో వేయుకాళ్ళమంటపమున్నది ♦

పూర్వమందు ముచికుందమహారాజు రాక్షసయుద్ధములో దేవేంద్రునకుసహాయుడై రాక్షసులజయించినందున దేవేంద్రుడుసంతసించి స్వర్గాధిపత్యామృతపానాది కతిపయ దేవర్త్నములువెలిగా వరియించుమిగోరినసెచ్చెదననిమొట నుంచికుందుడంనువ కానలంచి యుద్ధశ్రమగలిగియున్నవాడ గావున నేడునోరను కేవుకోయుదననని బసకువచ్చి నిద్రించియుండగా దేవేంద్రప్రు

జితుఁడగుచున్న త్యాగరాయస్వామి ముచికుందునకు బ్రత్యక్షమై నీవుమహారాజువుగనుక సంపదలుగోరబనిలేదు. నన్నుగోరుకొంటివేని భూలోకప్రజలను నిన్నును దరింపజేయుచుండుమని యానతీయుగా మేల్కనిలేచి సంతసించి మరుమరునాఁడింద్రునివీటికేగి నీపూజలోనున్న త్యాగరాయస్వామివారి నిమ్మనుమని ప్రార్థింపగా దేవేంద్రుఁడు డీదేవుని సైతము మినహాయించుకొనని తనపొరపాటునకు తానేనిందించుకొని యింటిలోనికేగి మఱినాఁడు ఖిన్నుఁడై త్యాగరాయమూర్తులను బహుసుందరముగా సంకల్పమాత్రంబుననే సృజించి పొంకముగానలంకరించి దీనిలో తన త్యాగరాయమూర్తిని నిరాలంకారంబుగాను సంస్కారవిహీనముగాను కనుబడునట్లుచేర్చి సభలోకతెప్పించి యిందులోని యిష్టమైనమూర్తిని స్వీకరింపుమని తనతోననగా ముచికుందుఁడు భ్రాంతిపడి కల్పితమూర్తులు సుందరముగానుండుటజూచి నందులో నొకదానినిస్వీకరించి బసకుబోయెనట.

అటుపై నింద్రుఁడు తనపురాతన త్యాగరాయమూర్తి తనకుదక్కెనని నందుకు సంతసించెనట, నాటిరాత్రి యాకృత్రిమము స్వామివారు ముచికుందునికెఱింగింపగా మరునాఁడువచ్చి విధేయుఁడుగా మున్నుపట్టిమూర్తి నింద్రునకిచ్చివేసి పురాతనమూర్తినే నిర్బంధముచేసి కోరుకొనెనట, దానికింద్రుఁడుకటకటంబడి తనకుపకారముచేసిన మేలునుబట్టి యేమియునననజాలక యిది భగవత్తంత్రముగా గ్రహించి తనమూర్తినేగాక యీకల్పితమూర్తులను సైతముముచికుందునకిచ్చివేసెనట.

అప్పైని ముచికుందుఁడు భూలోకమునకువచ్చి యిక్కమలాలయక్షేత్రము దివ్యంబుగా నుండుటంబట్టియు పురాణములవల్ల దీనిమహిమ వినుటంబట్టియు నిచ్చట నుత్సవములు లేకుండుటంబట్టియు,

౧ ఈతిరువాలూరులో దేవేంద్రపూజిత ప్రథమమూర్తియు
౨ ఇచ్చటికి నైఋత్యముగా ౭ మైళ్లలోనున్నతిరువాంబూరులో నొకమూర్తియు
౩ దక్షిణనైఋత్యముగా ౧౦ మైళ్ళలోనున్నతిరుకోవిలలో నొకమూర్తియు
౪ ఈశాన్యముగా ౨౦ మైళ్ళలోనున్నతిరునల్లూరులో నొకమూ[illegible]
౫ దక్షిణముగా ౮ మైళ్లలోనున్నతిరుకారాయలో నొ[illegible]
౬ ఆగ్నేయముగా ౨౩ మైళ్ళలోనున్న తిరుమలకాడులో నొకమూర్తియు
దీనినితిరువట్టూరనికొందరనిరి. ఇది చెన్నపురికుత్తరముగా ౫ మైళ్ళలోనున్నది.
౭ ఆగ్నేయముగా ౨౦ మైళ్ళలోనున్న వేదారణ్య[illegible]

శ్రీవేదగిరీశ్వరస్వామిసన్నిధిలో నొకమూలయందు.

ఇటుల ముచికుందుడు ప్రతిష్ఠించెనని చెప్పెదరు. ఈతిరువలూరులోని మహాలింగము స్వయంభువు, యీయనకే వల్మీకేశ్వరుడని పేరు. 3 ప్రాకారములు, 8 గోపురములున్నవి, ఈతిరువాలూరికీశాన్యముగా 2 మైళ్ళదూరములో

శ్లో॥ వాయుభక్షేణయస్తిష్ఠేత్ తావద్వర్షశతత్రయం।
తత్ఫలంఘటికార్ధేనగయాశీర్షే తులదత్తనే|
క్షీరపుష్కరిణీస్నానంరామపాదాబ్జదర్శనం|
యఃకుర్యాత్తర్పణంసోపికోటియజ్ఞఫలంలభేత్॥

ఇత్యాదిమహాత్మ్యమును కాటపట్టియు హాటకక్షేత్రాంతర్గతమై సూతాశ్రమమనియు దక్షిణగయయనియు రామకేకరనియు ప్రసిద్ధికెక్కిన గయవేక రనెడు శ్రీరామగయాక్షేత్రమొకటిగలదు, అచ్చట శ్రీరామపూజితులైన శ్రీవిశ్వనాథాన్నపూర్ణలును, గణపతికుమార చండికేశ్వరాదులు నున్నవారు, ఇదిగాక శ్రీరుద్రపాదములు శ్రీరామపాదములు కోవిలమంటపమందున్నవి, ఇచ్చట గయలోవలెనే పిండదానములు చేయుచుందురు, దానికిపడమర ప్రక్కనే శ్రీరామమందిరమున్నది. దానిలో హనుమత్సీతాలక్ష్మణవిగ్రహసహిత శ్రీరామవిగ్రహమున్నది, యీదక్షిణగయామహిమయెట్లనగ:

శ్రీరాములవారు సీతాలక్ష్మణసహితులై వనవాసముచేయుచు నిచ్చటికివచ్చియున్నప్పు డొకనాటిరాత్రి దశరథాదిపితృదేవతలు రాములవారికి కలలో గనబడగా రాములవారిచ్చటి శ్రీవిశ్వనాథాన్నపూర్ణల సన్నిధిలో శ్రీరుద్రపాదములయందు పిండప్రధానంబును క్షీరపుష్కరిణితర్పణంబును చేసిరనియు, గయలోనైనను పోసదత్తాపహరణ కృతఘ్నత్వాది మహాపాతకములు సైతమిచ్చట నశించిపోవుననియూపించిరి, క్షీరపుష్కరిణి పూర్వమందు క్షీరపుష్కరిణిగానే యుండెనట, యిటీవల చోళదేశమహారాజుగారలూరు పశువుల కాపరియైన యొకగొల్లవాడు పశువులను మేపుటకై పొంచెమునకు తోలుకొనిరాగా నందొక యావుమందనువిడిచి యీస్థలమునకువచ్చువరకు దాని పొదుగులోని పాలన్నియు తనంతటతామే కారిపోయినందున వట్టి యావుమాత్రమే మరల మందలోగలసి రాజమందిరమునకుపోగా వారు దానికె పాలులేకుండుటచూచి కాపరిత్రాగివేసినాడని శిక్షించిరట.

ఒకనాడాకాపరి శిక్షనుసహింపలేక యీయావును వెంబడించిపోయి యథాప్రకార మిచ్చటికదివచ్చి యెప్పటివలెనే పాలుకారి వట్టిపొదుగుతో వ

ష్ప్రచుండుట నిదానించిచూచి యీసంగతి చోళమహారాజుతో వాడువిన్నవిం చినవిని యతండాశ్చర్యపడి యిచ్చటికివచ్చిచూచి యీస్థళమందు భగవత్ప్రేరి తుండై త్రవ్వింపగా సదరువిశ్వనాథాన్నపూర్ణలు స్వయంభువులై ప్రత్యక్ష మైనంగని యపరాధక్షమాపణ పూర్వకంబుగా ప్రార్థించి వారికిగుడికట్టించి పూజరాగమములేర్పరించి తనయావుపాలు కారినస్థళమునకు క్షీరపుష్కరిణియ ను పేరుపెట్టిరనియు క్షీరపుష్కరిలో ౧ గంగ ౨ యమున ౩ సరస్వతి ౪ గో దావరి ౫ కృష్ణ ౬ తుంగభద్ర ౭ కావేరి ౮ తామ్రపర్ణి ౯ సరయువున ను నీనవగంగలున్నవనియు స్థలపురాణములో యీవన్నివిశేషములుండెను, తిర వాలూరు క్షేత్రమహాత్మ్యములో నాగరఖండమునందు దీపంచక్రోశమహిమగల దట, క్షీరపుష్కరిణీత్వ, రక్తపుష్కరిణీత్వ కారణంబులును, తత్సన్నిరూపక క థావిశేషంబులు నందులోనేకలవట.

※ హాటకక్షేత్రే, ప్లక్షవృక్షచ్ఛాయాయాం, గయాయాం, శ్రీవిశ్వ నాథాది దేవతాసన్నిధౌ, అని యిచ్చట సంకల్పము. గయలో నక్షయవట మువలెనే మఱ్ఱిచెట్టున్నది. అందువలన దానిని ప్లక్షవృక్షచ్ఛాయాయాం అందురు.

౧ ధ్యాయేదాజానుబాహుంధృతశరధనుషంబద్ధపద్మాసనస్థం
పీతంవాసోవసానంనవకమలదలస్పర్థినేత్రంప్రసన్నమ్।
వామాంకారూఢసీతాముఖకమలమిలల్లోచనంనీరదాభం
నానాలంకారదీప్తందధతమురుజటామండలంరామచంద్రమ్॥
౨ ధ్యాత్వానీలోత్పలశ్యామంరామంరాజీవలోచనం।
జానకీలక్ష్మణోపేతం జటాముకుటమండితమ్॥
౩ సాసితూణధనుర్బాణ పాణింనక్తంచరాంతకం।
స్వలీలయాజగత్త్రాతు మావిర్భూతమజంవిభుమ్॥

శ్రీవిశ్వనాథాన్నపూర్ణలధ్యానము.

౧ హేవిశ్వనాథశివశంకరదేవదేవ గంగాధరప్రమథనాయకనందికేశ
బాణేశ్వరాంధకరిపోహరలోకనాథ సంసారదుఃఖగహనాజ్జగదీశరక్ష
౧ కైలాసాచలకందరాలయకరీ గౌరీఉమాశంకరీ
కౌమారీనిగమార్థగోచరకరీ ఓంకారబీజాక్షరీ

※ ప్లక్షవృక్షమనగా – మఱ్ఱిచెట్టు అందురు.

మోక్షద్వారకపాటపాటనకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాందేహికృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ

కపాలాలయక్షేత్రమందు వల్మీకేశ్వర ధ్యానము.

౧ యామ్యే సదంగే నగరే తిరమ్యే విభూషితాంగం వివిధైశ్చ భోగైః
సద్భక్తిముక్తిప్రదమీశమేకం శ్రీనాగనాథం శరణం ప్రపద్యే

౨ శంభో మహేశ కరుణామయ శూలపాణే గౌరీపతే పశుపతే పశుపాశనాశిన్
కాశీపతే కరుణయా జగదేతదేక స్త్వం హంసి పాసి విదధాసి మహేశ్వరోసి

౩ హే నీలకంఠ వృషభధ్వజ పంచవక్త్ర లోకేశ శేషవలయ ప్రమథేశ శర్వ
హే ధూర్జటే పశుపతే గిరిజాపతే మాం సంసారదుఃఖగహనాజ్జగదీశ రక్ష

౪ స్ఫురన్నానారత్నస్ఫటికమయభిత్తి ప్రతిఫలత్వదాకారంచం
చచ్ఛశధవిలాసౌఘశిఖరమ్ ముకుందబ్రహ్మేంద్ర ప్రభృతి
పరివారం విజయతే తవాగారం రమ్యం త్రిభువనమహారాజగృహిణీ

దక్షిణగయయనెడు శ్రీరామగయాక్షేత్రము సంపూర్ణము.

శ్రీకుంభఘోణమహాక్షేత్రము.

ఇచ్చటిదేవస్థాన విశేషములు.

౧ కుంభఘోణేశ్వరుడు	మంగళాంబిక
౨ శ్రీరామస్వామివారు హనుమదాదిన హితులు సాలగ్రామశిల	సీతాదేవి
౩ శార్ఙ్గపాణిస్వామి	కోమలవల్లి
౪ చక్రపాణిస్వామి	విజయావల్లి
౫ నాగేశ్వరుడు	జ్ఞానప్రసూనాంబ
౬ సోమేశ్వరుడు	సోమసుందరి
౭ బాణపురీశ్వరుడు	బాలాంబ
౮ అవిముక్తేశ్వరుడు	అమృతవల్లి
౯ శ్రీకాశీవిశ్వేశ్వరుడు వీరిగుడిలో నవగంగా విగ్రహములున్నవి	అన్నపూర్ణాదేవి
౧౦ ఐరావతేశ్వరుడు	అభయాంబ

౧౧ గౌతమేశ్వరుడు — త్రిపురసుందరి

౧౨ భూవరాహస్వామి — అమ్మవారిపేరు తెలియలేదు

ఇందులో ౮ శివాలయములు.

నాల్గువిష్ణ్వాలయములు అయియున్నవి వీటికి అన్నింటికి నాలుగు అరు వదివేల రూపాయీలువరకును వచ్చుచుండునట.

౧ అమ్మవారు మంగళాంబ చతుర్భుజములుగల్గిన వ్యవహారమునున్నారు

౨ చక్రపాణిస్వామి అష్టభుజుడు త్రినేత్రుడు - జటామకుటధారి - బ్రహ్మాగ్నిసూర్యసహితుడు - నైయుండెను - తొల్లి బ్రహ్మాగ్నిసూర్యులకు ప్రత్యక్షమయ్యెనట - యీస్వామివారికి రత్నకవచాదులున్నవి.

సూతుడు చెప్పుచున్నాడు.—ఋషులందరువినదగినది, పాపములబోగొట్టునదియు, భోగమోక్షముల నిచ్చునట్టిదియు, ఉత్తమోత్తమమైనదియు నైనది కుంభఘోణక్షేత్రము, ఇందుకు పురాతనమైనదియు శ్రీమహావిష్ణువు చేత చంద్రునికి చెప్పబడినదియునైన యీ యితిహాసమిచ్చట నుదాహరించుచున్నారు.

పూర్వము సంపత్తునుకోరి చంద్రుడు సమస్తసిద్ధుల నిచ్చునట్టి శ్రీరంగక్షేత్రమందు శ్రీరంగనాథస్వామిని హృదయకమలమందు ధ్యానించియథావిధిగా పూజించగా భగవంతుండైన శ్రీమహావిష్ణువతనికి ప్రసన్నుడుకాగా చంద్రుడు ఆప్రసన్నుడైన శ్రీమహావిష్ణువును చూచి ముందునిలిచి చేతులుజోడించుకొని దేవదేవుడవు జగన్నాథుడవు ప్రణతార్తిభంజనుడవునైన యోయచ్యుతుండా, అసాధారణమైనదియు, నాశములేనిదియునైన ఐశ్వర్యమును యివ్వవలయునని యుత్తమోత్తమమైన వరము వేడగా నదివిని భగవంతుడును కృపానిధియునైన శ్రీమహావిష్ణువు మహాభాగుడా, ఇప్పుడు లోకమాతయైన మహాలక్ష్మి భూలోకమందున్నది. ఆమెను సేవించుము సంపత్తును ఆమెయిచ్చును, సంశయములేదు. అని సెలవియ్యగా చంద్రుడిట్లనియె. లోకనాథుడవు ప్రభువునయినయోస్వామీ. నిర్మలయు నీభార్యయునయిన ఆ మహాలక్ష్మి యెచ్చటనున్నది. ఆకారణమును ఆనతీయవలయునని ప్రార్థించిన భగవంతుండిట్లనియె. ముందు నేను దుష్టనిగ్రహశిష్టపరిపాలన ధర్మసంస్థాపనముకొరకు, మత్స్యకూర్మాద్యవతారముల నెత్తుచుండగా, ఆనావిరహమును సహించలేక, సర్వదాలోకనాథుడనయిన నాతో కూడా నా సేవ సేయుచుండవలయునని, సర్వసిద్ధిసమన్వితంబును, మహాక్షేత్రమునయిన కుంభఘోణము

నందు లక్ష్మీసరోవరమునంగల స్వర్ణపంకజాదివియందు సర్వమంగళనై నమహాలక్ష్మి యెల్లప్పుడు నన్ను ధ్యానించుచున్న దాని పరితాపమును సహింపలేక నేనుమందు అచ్చటనే యుంటిని. కాబట్టి ఆ యుత్తమమను క్షేత్రరాజమునయిన ఆ కుంభఘోణ క్షేత్రము గురించి పొమ్ము నీకు క్షేమమగునని చెప్పగా, చంద్రుండిట్లనియె. ఒకమలాపతి వైనస్వామీ అది యెంతదూరమందున్నది యా క్షేత్రమునకు ఫలమేమి దానిం దెలిసికొన నిచ్చటగలిగియున్నది యిచ్చటనే సెలవివ్వవలయునని ప్రార్థించిననతనికి శ్రీమహావిష్ణునిట్లనియె. ఇచ్చటికి నాలుగు యోజనదూరము తూర్పున ఉత్తమోత్తమమైన కుంభఘోణమను క్షేత్రమున్నది, అందుసరస్తీరమందు స్వర్ణపంకజాదివియందుం శ్రీమహాలక్ష్మియున్నది, ఆసరస్సులక్ష్మిచేత పరిశుద్ధహృదయముగా తపస్సుచేసి నిర్మింపబడినందున దానికి లక్ష్మీసరోవరమనిపేరు మొనటగూడ ఆ క్షేత్రము దేవగణములచేతను ఋషిగణములచేతను సేవింపబడినది, ఆ క్షేత్రమును బుధులు కర్మవృద్ధికరమైనదిగా జెప్పుదురు, కుంభఘోణ క్షేత్రమందు మరణమునుబొందినవానికి నాలోకమే సర్వదావాసమగును, తొల్లి బ్రహ్మచే యీకుంభఘోణ క్షేత్రము లోకసృష్టికై సేవించబడినది, పూర్వము శ్రీమహాలక్ష్మిచేత లోకరక్షార్థము గంగాదిసమస్తతీర్థములను సంగ్రహించి అపవిత్రతరమైన సరోవరమునిర్మింపబడినది, అందు ప్రతివర్షము బ్రహ్మమొదలైన దేవతలు ఋషివరులును వచ్చి స్నానముచేసి వారి వారిస్థానములకు వెళ్ళుచున్నారు, ఓ నిశాకరుడా! ఒకదినమయినను అచట స్నానముచేసినవాడు సర్వపాపములచే విడబడినవాడై స్వర్గలోకమును బొందుచున్నాడు, సురాశ్రయమయిన యీ కుంభఘోణ క్షేత్రమందు మూడురాత్రులు వాసము చేసినవారలకు ప్రళయపర్యంతము బ్రహ్మలోకవాసమగును, ఏమనుష్యుడు భక్తియుక్తుడై లక్ష్మీసరోవరమందు స్నానముచేసి యేదానముచేసినను అదిపితృదేవతలకు ముక్తిప్రదము. ఓ చంద్రుడా! పుణ్య క్షేత్రములన్నియు బహుతీర్థములును పుణ్యమును కోరినవై యెల్లప్పుడు నచ్చట వాసము చేయుచున్నవి, ముల్లోకములందును దానికిసరియైన క్షేత్రములేదు, ఇతర క్షేత్రమందు చేసినపాపము పుణ్యక్షేత్రమందు నశించును. పుణ్యక్షేత్రమందు చేసినపాపము వారాణసియందు నశించును, వారాణసియందు చేసినపాపము కుంభఘోణమందు నశించును, కుంభఘోణమందు అర్ధక్షణమైన వాసముచేయువానిపుణ్యమింతయని చెప్పుటకు చతుర్ముఖుడైన బ్రహ్మచేతకూడ శక్యముకాదు. మహాదేవు

మును గిరిజాపతియు నైన కుంభేశ్వరుం డచ్చటవుంటున్నాడు, మహానుభావుం డైన చంద్రుడా నీవచ్చటికింబొమ్ము నియిష్టసిద్ధి కాగలదు. అనివరమిచ్చెను. నూతుండిట్లనియె. ఇట్లు దేవదేవుండైన శ్రీమహావిష్ణువు చంద్రునికి వరమునిచ్చి యచ్చటనే యంతర్ధానము నొందెను, ధర్మాత్ముడైనచంద్రుడును అచ్చటికి బోయి లక్ష్మీసరోవరమందు స్నానముజేసి నీశ్వరియైన మహాలక్ష్మినిచక్క గాపూజించితన చేతం గోరబడినదియు శుభకరమైనదియు నైన యిష్టసిద్ధిని పొందెను, ఇదిగాక దేవగురువైన బృహస్పతియు నచ్చటనేయుత్కృష్టమైన మంగళముగలదియు మిక్కిలి సౌందర్యముగలదియు, తామర రేకులవంటికన్ను లుగలదియు, చంద్రుని చేత నపహరింపంబడినదియు, భార్యయునయిన తార నున్ను పరమేశ్వరివల్ల మృతసంజీవనవిద్యయును పొందెను సూర్యపుత్రుడైన శనీశ్చరుడు, రాహువు, కేతువు కుజుడు మొదలైనవారందరు యిచ్చటబహుకాలముతపస్సుచేసి గ్రహములయెన్నికకువచ్చిరి, హరిశ్చంద్రుడు, నలుడు పురుకుత్సుడు, పురూరవుడు, నగరుడు, కార్తవీర్యుడు, ఈ ౬ చక్రవర్తులున్ను యిచ్చటనే యీశ్వరునిగురించి మంచివ్రతముగలవారై తపస్సుజేసి అతనికృప జేతలోకమందు ఖ్యాతినిన్ని సత్త్వమును న్ను ధర్మశ్రద్ధలనున్ను మహాధనమును న్ను పొందిరి, యీక్షేత్రమందు సమస్తదేవతలును, సమస్తతీర్థములును వుంటున్నవనుటకు నిదర్శనముగాయిప్పటికిని కుంభేశ్వర, సోమేశ్వర, నాగేశ్వర. కాళహస్తీశ్వర, బాణపురీశ్వర, విశ్వేశ్వర, అభిముక్తీశ్వర, గౌరీశ్వర, నామములు ప్రసిద్ధివడసిన యెనిమిది యీశ్వరదేవాలయములును, శార్ఙ్గపాణి, చక్రపాణి, రామస్వామి శతనారాయణ గోపాల, వరాహ నామములచే ప్రసిద్ధివడసిన ఆరువిష్ణుదేవాలయములున్ను మరియొక కావేరియు, లక్ష్మీసరస్సు మహోత్తామరకోలను. మహామఘుకోలనును ప్రసిద్ధములుగావున్నవి, సింహరాశియందు బృహస్పతియుండగా మాఘమాసమందు మఘానక్షత్రమునాడు గంగమహామఘుకోలనులో అవిర్భవించుటచేతనప్పుడు ఆక్షేత్రమందుగలసర్వ దేవతలకును బ్రహ్మోత్సవము జరిగించబడి ఆదినము ఆకోలనులో తీర్థమిచ్చి అవభృథస్నానము నేయుటచేత నాదినమునందు నాకోలనులోను లక్ష్మీసరస్సులోను కావేరిలోను స్నానముజేసి దానాదులు జేయువారలకు యిహమందు సకలభోగానుభవమును, పరమందు శాశ్వతబ్రహ్మలోక వాసమును కలుగును, ఇదినిశ్చయము, పుణ్యకరంబును, సర్వపాపాపహరంబును, శ్రేష్ఠమునయినయీ యుపాఖ్యానమును విన్నవారలకును, చదివినవారలకున్ను చ

దివించినవారలకును, దానముచేసినవారలకును, నిశ్చయముగా నదేప్రకార ముసంభత్తికలుగును.

శ్రీరంగమహిమయెటన్నను.

శ్లో॥ మాతృభూతేశ్వరోదేవో మాతృవత్పాలయేత్ప్రజాః ।
మాతృగర్భనివాసో న్తిన పున స్తస్యదర్శనాత్ ॥
శ్లో॥ శరణదంసుఖదంశరణాన్వితంశివ శివేతిశివేతినతంన్నణాం ।
అభయదంకరుణావరుణాలయం భజతరేమనుజాగిరిజాపతిమ్ ॥
శ్లో॥ జగదంబవిచిత్రమత్రకింపరిపూర్ణా కరుణాస్తిచేన్మయి ।
అపరాధపరంపరావృతం నహిమాతా సముపేక్షతేసుతమ్ ॥

అని యిత్యాదిమహిమలుగలవు, వీరికేపటాలపూజలుగావింపుచు నిత్యముసేవింపుచు, త్రిశిరుడనేడురాక్షసు డొకజన్మమందేతరించెనట, త్రిశిరోవరదానార్థమైయావిర్భవించిన యీమూర్తులకతండుపునఃప్రతిష్ఠగావించెనని వింటిమి.

శ్రీమన్నారాయణమూర్తివలన సృష్ట్యాదియందు బ్రహ్మకును, బ్రహ్మవలన మనుచక్రవర్తికిని, మనువువలన నిక్ష్వాకునకును, త్రేతలో శ్రీరాములవారివలన విభీషణునకును, సంప్రాప్తమై విభీషణుడులంకలోకిగొనిపోవుచుండగా నుభయకావేరీమధ్యభాగమందు విభీషణుడు మలమూత్ర విసర్జనార్థమయి పోవునపుడు కపటబ్రాహ్మణ వేషధారియైన గణపతిచేతికివ్వగా నతడు పరతుప్రకార మువ్మారుపిలచి విభీషణుడురానందున దిగువనుదేవతాసంపుటము నిలిపిపోయినవెంటనే విభీషణుడువచ్చి సజ్జపైకెత్తి అవకదలనందున భీతిల్లి ప్రార్థింపగా గంగకన్న నదికురాలనగుదుగాకయని తపస్సుచేసినకావేరికివరదానకాలమయినందున నేనిచ్చటనిలిచితిగావున విషాదముమాని నీవులంకకుబోయి నిత్యమువచ్చిసేవింపుచుండుమని శ్రీస్వామివారానతిచ్చిరి, గనుకయీవిమానము యీస్వామి అప్రాకృతమూర్తులని స్థలపురాణమునందున్నదని క్షేత్రవాసులనిరి, తీర్థప్రయుక్తవపన పురస్సరముగా శ్రీకావేరీస్నానంబు జేసి నాలుగు ప్రదక్షిణంబులుగా గుడికిబోయి గరుడాదిపరివార సహితంబుగా మూలవిరాట్టయిన శ్రీరంగనాయకులను అయిదోప్రాకారములో నాకమంటపంబునందే వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి, రంగనాయకీ దేవీత్రయంబును సావధానముగా సేవించవలయును.

శ్లో॥ సప్తప్రాకారమధ్యేసరసిజముకుళోద్భాసమానేవిమానే
కావేరీమధ్యదేశేమృదుతరఫణిరాడ్భోగపర్యంకభాగే
నిద్రాముద్రాభిరామంకటినికటశిరః పార్శ్వవిన్యస్తహస్తం
పద్మాధాత్రీకరాభ్యాంపరిచితచరణంరంగనాథంభజామి.

అనుశ్లోకమునం దుదహరింపబడినరీతిగానే దరిశనమగును.

శ్లో॥ కావేరీవిరజాతోయం వైకుంఠంరంగమందిరం
పరవాసుదేవోరంగేశః ప్రత్యక్షంపరమంపదమ్.

ఇదంహిరంగంత్యజతామిహాఙ్గం పునర్నచాఙ్గంయదిచాఙ్గమేతి
పాణౌరథాఙ్గంశయనేభుజాఙ్గం యానేవిహఙ్గంచరణేమ్బుగాఙ్గమ్.

అనియిట్లుపఠించి భావింపుచూ జనులుస్వామిదర్శనము జేయుచుందురు.

౧ ప్రథమప్రాకారమధ్యమందే ఆజానుబాహువుగా పశ్చిమశిరస్సుగా శేషశాయిగా సాలంకారముగా శ్రీరంగనాయకులవారు కంచదున్నైతమైన చతుఃకలశాలంకృత శిఖరమైనవిమానములో లంకాభిముఖముగా శయనించియుండిరి, యుత్సవులు విభీషణగరుడులు, సన్నిధిలోనుండిరి.

౨ ద్వితీయప్రాకారమునకు ప్రదక్షిణప్రాకారమని యొకపేరుగలదు. అందులో శ్రీవిష్వక్సేనులు పెంచేసియున్నారు, యీప్రాకారములో తూర్పుశ్రేణియందు ఉత్తరపుపద్మమున్నచోట నిలువబడి రంగనాథవిమానమునుదర్శించునప్పుడు పరవాసుదేవుండదర్శనమగును. ముఖ్యముగాదర్శింపవలెను. ఇందులోనే యుత్తరమందు వేసవిలో శ్రీస్వామివారికి శీతలోపచారములకై తీర్థముతోడితెచ్చు నుయ్యియున్నది, దీనికలిపి ప్రదక్షిణముగానేపోవలెను, యీనూతికి నాలుగుబారలదూరం యీశాన్యముగా పోయి యుత్తరపుచక్రమున్నచోట నిలువంబడిచూచినచో నాలుగుకలశములుగల శ్రీరంగనాయకమందిరశిఖరము కనంబడునుగనుక దర్శనము చేయవలెను.

శ్లో॥ విమానంప్రణవాకారం వైకుంఠంరంగమందిరం
పరవాసుదేవోరంగేశః ప్రత్యక్షపరమంపదమ్.

ఇటులపఠించి మ్రొక్కెదరు.

3 తృతీయప్రాకారములో విజయరంగచొక్కనాథాదుల ప్రదక్షిణము, దీనినే మధ్యమతస్థులు పఠావాహప్రదక్షిణమందురు.

౪ చతుర్థప్రాకారమున గరుడమంటపమున్నది. స్వామికెదురుగా చేతులుజోడించినట్లు గరుత్మంతుని గారతో తయారుచేసి నాగాభరణములం

చి రంగుపూరించి ప్రతిష్ఠించిరిగావున వారిని సేవించవలెయును, యిందులో కొటారికి ప్రదక్షిణముచేయవలెను, యిందులోనే చంద్రపుష్కరిణియు విష్ణు పాదములుగల పొన్నచెట్లునుంగలవు, నిచ్చట హిరణ్యశ్రాద్ధము చేయుదురు.

౫ పంచమప్రాకారములో శ్రీరంగనాయకియను నమ్మవారి మందిర ము ఆళ్వారాచార్యులసన్నిధియు వేయుకాళ్ళమంటపము మహాబలిపీఠము, బిల్వ వృక్షము దక్షిణముగా శ్రీరామానుజులవారి సమాధిస్థలము అచ్చటనేపిళ్ళలో కాచార్యులవారి పతిమయుగలవు, యీమైదవప్రాకారమునే అయిదుగంట ల మూముమాకిలియుండును, అందులోనే యమ్మవారొకప్పుడు తననైదుప్రవే ళ్ళతో గుంటలుతీసిన పద్మాకారపు శిలయున్నది, అశిల కుత్తర సన్నిహిత పా ర్శ్వమందు అమ్మవారు దక్షిణముఖముగా నిలువంబడి అకడికెదురుగా ద క్షిణముఖముగానున్న (మోక్ష) పరమపదద్వారమందు వేంచేసియున్న శ్రీరం గనాయకులవారిని ముక్కోటియేకాదశినాడు తొంగిచూతురట, ముక్కోటి యేకాదశిమొదలు పదిదినంబు లప్పరమపదద్వారము తెరచియుంచుచు తక్క నకాలములో మూసియుంతురు, ముక్కోటియేకాదశియనగా ప్రతిసంవత్సర

౬ యారవప్రాకారము ఉత్తరవీధి మనవాళమహాముని ప్రదక్షిణ మందురు.

౭ ఏడవప్రాకారము చిత్రవీధియందురు, దీనిప్రదక్షిణమును భూ ప్రదక్షిణమందురు.

౮ నూతనకల్పితమైనది దీనిలో శూద్రాదులుందురు.

వీనిలో నైదుప్రాకారములు శ్రీరంగనాయకసంబంధముకలదు, ఆరవ ప్రాకారములో ద్రావిడులు, ఏడవప్రాకారములో దేవార్చకాది శ్రీవైష్ణవు లు, యెనిమిదవప్రాకారములో శూద్రగృహములు అంగళ్ళుగలవు, శ్రీరంగ మహాక్షేత్రము వినుతిపాత్రమైయున్నది.

ప్రతిదినపూజకాలములు,

౧ ఉదయాది యేడుఘంటలలోపల విశ్వరూపదర్శనమగును, అనగా శ్రీరంగనాయకులవారు రాత్రిశయనించిలేచునపు డొకవైణికుడు వీణవాయిం పుచుండును, తరువాత వరుబడియర్చకులు సోత్సాహముగా కావేరీతీర్థము దె చ్చియుంచి గుడితలుపులు కొంచెము తెఱచి లోపలికేగి స్వామివారికి దర్పణ దర్శనము దంతధావనము ముఖప్రక్షాళనము, దీపారాధనము, నవనీతభోగ ము చెల్లించి సన్నిధిమంటపములో కట్టియుంచిన తెఱలో నొకకలికిగియున్న

గోపురముయొక్క పృష్ఠభాగము స్వామివారికి కనబడునట్లు సంఘటించియుంచిత తాకాలమం దారతియిచ్చును, గుడితలుపులు తెఱచియుండగా భక్తులుపద్దుకొలుదీర్చి చేతులుజోడించుకొని నిలువంబడి ముందుగా గోపృష్ఠమునుజూచి పవిత్రులై వెంటనే శ్రీరంగనాయకుల పాదదర్శనము చేయుచుందురు. దీనినేవిశ్వరూపదర్శనమందురు.

౨ తొమ్మిదిఘంటలకు బాలభోగారాధనము పాలు, రొట్టె, వెన్న పప్పు నివేదింతురు.

౩ పదిఘంటలకు పొంగలి, దోసెలు, అతిరసము మొదలగునవి నివేదింతురు.

౪ పన్నెండుఘంటలకు పెద్దయవసరమందురు. ఇదే రాజభోగావసరము ౧౫౦ శేర్ల బియ్యపుచన్నము, కూరలు, పప్పు, పులుసు, క్షీరాన్నము పిండివంటలతోను ఆరగింపుచేతురు, శ్రీఅమ్మవారిసన్నిధిలోనుకూడానివేదింతురు.

౫ ఆరుఘంటలకు క్షీరాన్నమారగింపుచేయుదురు.

౬ పదిఘంటలరాత్రికి శలశంబాయని పట్టిప్రసాద మారగింపు చేయుదురు.

౭ పదకొండుఘంటలరాత్రికి ఆరణియనగా పొంగలి మొక్కతోటకూర అమ్మవారిసన్నిధిలో నారగింపుచేయుదురు.

౮ పదకొండుఘంటల రాత్రిపైని శయనావసరములో పాలారగింపుచేయుచుందురు.

శ్రీరంగనాయకులవారికి సాలు ౧ కి రు ౧౦౬౦౦౦ ం లక్షాఆరువేల రూపాయలు నగదువచ్చుచుండును, దీనినంతను ఖర్చుచేయుచుందురు.

నిత్యము శ్రీస్వామివారికి కస్తూరితోనే తిలకముంచుచుందురు.

భక్తులుచేయించుచుండు భోగములనేకముగా చెల్లించబడుచుండును.

ఇచ్చటి సంకల్పము.

పాండ్యదేశే శ్రీరంగక్షేత్రే భాస్కరక్షేత్రే రంగనాయకీసమేత శ్రీరంగనాయకసన్నిధౌ అఖిలాండేశ్వరీసమేత శ్రీజంబుకేశ్వరస్వామిసన్నిధౌ కావేరీస్నాన మహంకరిష్యే యనిచెప్పుదురు॥

౧ శా॥ శ్రీవైకుంఠమురంగమందిరముగా శ్రీభూసతుల్గొల్వన
కావేరీతటమందు శేషఫణిభోగంబూని తాయోగని
ద్రావిభ్రాజితుడై పుణ్యపురుషున్ రాజీవనేత్రున్ మహా
త్సేవాప్రీతుమహానుభావుగొలుతున్ శ్రీరంగనాథున్ విభున్.

శ్లో॥ నమస్తేஉస్తు మహామాయే శ్రీపీఠే సురపూజితే।
శంఖచక్రగదాహస్తే మహాలక్ష్మి నమోஉస్తుతే॥
సర్వజ్ఞే సర్వవరదే సర్వదుష్టభయంకరి।
సర్వదుఃఖహరే దేవి మహాలక్ష్మి నమోస్తుతే॥

శ్రీరంగమహాక్షేత్రము
సంపూర్ణము.

శ్రీరంగమునకు ప్రాగాగ్నేయగా రెండుమైళ్ళదూరములోనున్న శ్రీ జంబుకేశ్వరములో వెంచేసియున్న శ్రీజంబుకేశ్వరస్వామివారికి భార్యయైన శ్రీమదఖిలాండేశ్వరియను నమ్మవారిని ముందుగా సేవించుకొని తర్వాత శ్రీ స్వామివారిని సేవించుట యాచారమైయున్నది. యీజంబుకేశ్వరుడు పంచభూతలింగములలో అప్లింగమందురు, దానికి నిదర్శనముగా గర్భాలయములోను యెంతవేసవిలోనైనను నీరూరుచుండును, నాలుగుగోపురములు ప్రాకారములున్నవి. వెలిప్రాకారములో వేయికాళ్లమంటపమున్నది, ఫాల్గుణ శు ౧ మొదలు చైత్రశుద్ధపౌర్ణమివరకును బ్రహ్మోత్సవమనియు మండలోత్సవమనియు ధ్వజారోహణోత్సవమనియు పేరుగల మహోత్సవము జరుగుచుండును.

దిక్పాలక, పంచపాండవ, పంచకన్యాది శిలావిగ్రహములు ప్రాకారపార్శ్వవేదికా మందిరములయందు పూజలపొందుచున్నవి.

౧ అగస్త్యతీర్థము
౨ కాశీతీర్థము
౩ బ్రహ్మతీర్థము
౪ జంబూతీర్థము
౫ సీమతీర్థము
౬ రామతీర్థము
౭ సూర్యపుష్కరిణి
౮ చంద్రపుష్కరిణి
౯ విష్ణుతీర్థము

అనునవి నిచ్చట తొమ్మిదితీర్థములున్నవి, ఇందులో పూర్వమందు పార్వతీదేవి తపస్సుచేయుచుండగా గ్రీష్మకాలములో నీరులేకపోయెనట. అప్పుడు కావేరీసైకతమందు చెలమత్రవ్వి యాజలములో స్వామికభిషేకించినదట, అదే సీమతీర్థమని యిప్పుడుప్రసిద్ధముగా వ్యవహరింపబడుచున్నది, అది గుడిలోలింగముచుట్టును నిత్యమును బహుగా జలమూరుచుండును.

జంబుక్షేత్రమును గురించినకథ.

కైలాసపర్వతమునందు శివుడు తాండవముసేయుచుండగా పార్వతీదేవి నిండుసభలోనవ్వెనట, దానికి శివుడుకోపించి యీనవ్విన యపరాధము

పోవుటకు భూలోకములో దండకారణ్యమునందు తపస్సుచేయుమని పార్వ
తికి శాపంబిచ్చెనట, పార్వతియు దండకారణ్యములోనున్న యియ్యుభయ
కావేరీమధ్యద్వీపమునందుగల జంబూవనమందు మహోగ్రతపస్సుచేయుచు
నిత్యారాధననిమిత్తమొక సికతాలింగ మొనరించుకొని పూజింపుచుండగా మరి
కొంతకాలమున నుభయకావేరులు గలసివచ్చి నంత ప్రవాహము రాగా స్వ
ప్రతిష్ఠిత సికతాలింగమునకు భంగమువచ్చునన్న భీతిచేత లింగమును కౌగలిం
చుకొని బోరగిలగావంగి పార్వతిధ్యానింపుచుండెనట, అంతలో శివుడు పా
ర్వతిభక్తికిమెచ్చి యాసికతాలింగమునందే ప్రసన్నుడయ్యెనట, ఇటీవలకలి
యుగములో, చోళదేశాధీశ్వరుడు జంబూవనమందున్న యీశివునకు జంబుకే
శ్వరుడనియును పార్వతికి అఖిలాండేశ్వరి యనియు పేళ్లుపెట్టి పునఃప్రతిష్ఠగా
వించి వారిద్దరికిని గోపురప్రాకారమంటప మందిరాదులుకట్టించి భోగరాగ
ములకు తగినదేశము సమర్పించెనట, చిరకాలవియోగజనితపరస్పరప్రీతివిశే
షముచే నీజంబుకేశ్వరుడనెడు శివుడియ్యఖిలాండేశ్వరియును నన్నిహారియం
దు యావద్వ్యజమాన్యము నిలిపి పంచప్రాకారపరివేష్టితమైన యీదేవళమం
దు ప్రతిచైత్రమునకు రూపవినిమయము గలిగి అనగా శివవేషము పార్వతి
పార్వతీవేషము శివుడుధరించి విహరింతురు, గనుక తాదృశవేషములు పార్వ
తీపరమేశ్వరులకు తారుమారుగా వేయించి మహోత్సవము జరిగింపుచుందురు
ఒకయేనుగు నిత్యము తుండముతో జలము తెచ్చి యీశివున కభిషేకింపుచున్నం
దున శివుడనుగ్రహించి దానికిచ్చుటనే ముక్తినిచ్చెను గనుక యీక్షేత్రమును గ
జారణ్యమందురు.

మునిపొకని తపస్సుచేయుచుండగా నతనిచేతిలో నొకనేరేడుపండు ప
డెనట, దానినతడు భగవదర్పితముచేసి తానుభక్షింపుచుండెనట, నిత్యము ని
ట్లుజరుగుచుండగా తానొకనాటిఫలమును శివునికర్పింపగా శివుడు ప్రత్యక్ష
ముగాభక్షించి గింజనుమింగక నుమ్మిన యాగింజను క్రిందపడకుండబట్టుకొ
ని శివప్రసాదమని భక్షింప నుద్యుక్తుడగుచుండగా వలదని శివుడువారించెన
ట, వారించిననుమానకముని దానిమ్రింగెనట, శివునకు దానివలన నిగ్రహా
నుగ్రహములు రెండునుగలిగి నాయాజ్ఞనుల్లంఘించితివి గావున నేరేడుచెట్టు
నీకడుపులోబుట్టును, కాబట్టి రఘాముపరకును దానిభారమును నీవుమోయుము
నియు తర్వాత తత్సాదాత్మ్యమునొంది అనగా నేరేడుచెట్టుపై నీవై నాలో
క్యమునొందుమనియు నానతిచ్చెనట, అందువలన నీస్థలము జంబూవనమయ్యె

తిరిగిమధురకు చేరవలయును, యిచ్చటనుంచి రైలుమీదుగా తాంబ్ర పర్ణీతీరమందున్న తిన్నెవెల్లి (తిరునల్వేలిలో) ప్రవేశించి ప్రాగ్వాహినిగా నున్న తాంమ్రపర్ణీమహానదిలో స్నానము జేసి హిరణ్యశ్రాద్ధము మొదలగు నవి జరిగించుదురు, నదిలో మంటపములు చప్టాలు ౧౦ గలవు.

పూర్వకాలమందు దూరదేశభక్తుడు తనతల్లిదండ్రుల యస్థికలు కాశీ గంగలో వైచుటకుగా బైలుదేరి దేహశక్తియు ద్రవ్యశక్తియు గలిగియుండ జాలక చాలాకించబడి ధ్యానించుచుండగా గంగ ప్రసన్నురాలై వోభక్తుడా నీ వీతాంమ్రపర్ణీ నదీతీరమందే నిల్వుము నేనువచ్చి నీ తెచ్చినయస్థికలనుస్వీక రింతునని స్వప్నమందుచెప్పగా వాడట్లె నిల్చి నిరీక్షించుచుండగా గంగ తాం మ్రపర్ణీలో మిళితముగవచ్చి యీభక్తుడున్నచోట ప్రవాహమధ్యమునుండి కంకణము ద్రికాలంకృతమైన తనచేతితో వాడు తెచ్చిన యస్తికలను స్వకీయ ముగా స్వీకరించి నేటినుండియు నెవ్వరస్థికల నీతాంమ్రపర్ణీలో వైతురో వా రిపితృదేవతలును వారును శాశ్వతపదవి నొందుదురనియు నేనిందు సన్నిహిత నాయై యుందుననియు గంగయానతిచ్చెనట, కావున నేటివరకు సదాచారమై యున్నదనియు యిటుల స్థలపురాణములో నున్నదనియు నిచ్చట పెద్దలనిరి.

శ్రీగంగామాహాత్మ్యమ్.

౧ గంగామాహాత్మ్యమాఖ్యాస్యే సేవ్యాసాభుక్తిముక్తిదా
యేషాంమధ్యేయాతిగంగా తేదేశాపావనావరాః॥

౨ గతిర్గంగాతుభూతానాం గతిస్స్వేషతాంసదా
గంగాతావతుతేచోభా పంశానిత్యంహిసేవితా॥

౩ చాంద్రాయణసహస్రాచ్చ గంగాంభఃపానముత్తమం
గంగాంమాసంతుసంసేవ్య సర్వయజ్ఞఫలంలభేత్॥

౪ సకలాఘహరీదేవీ స్వర్గలోకప్రదాయినీ
యావదస్థిగంగాయాం తావత్స్వర్గేసతిష్ఠతి॥

౫ అస్తాదయస్తుతాంసేవ్య దేవైర్గచ్ఛంతితుల్యతాం
గంగాతీర్థసముద్భూత మృద్ధారీసోఘహార్కవత్॥

౬ దర్శనాత్స్పర్శనాత్పానా త్తథాగంగేతికీర్తనాత్
పునాతిపుణ్యపురుషాంచ శతశోథసహస్రశః॥

ఇత్యాదిమహిమాస్పదంబైయున్నది॥

తాంమ్రపర్ణీ - సంపూర్ణము.

తామ్రపర్ణీ యుత్తరతీరమందున్న అఱంవవల్లీసహితా కైలాసనాథేశ్వరమందిర మొకగోపురముతో నొకప్రాకారముతో సాధారణముగానున్నది, యిదిబహు పురాతనమని చెప్పుదురు, గొప్ప తేరు తగుమాత్రపువాహనములున్నవి, అప్పుడప్పు డుత్సవములుజరుగుచుండును, నదికిదక్షిణ నైఋతిగా పాలెంకోటయను జిల్లాస్థలమన్నికచ్చేరీలతోనున్నది, యిక్కడనుండి నడచిగాని బండ్లతో గాని అనంతశైలమును అయిదుదినములకు చేరవచ్చును, అనంతశైలము నుండి సముద్రపువొడ్డునగుండా అయిదుదినములుపోగా నచ్చట ఖరాసురప్రతిష్ఠితములైన మూడులింగములుగల దివ్యస్థలములున్నవి, గొప్పమహిమ నేటికి నికనపడుచున్నవి, రెండుచేతులతోను రెండులింగములు నోటిలో నొకలింగము, ఏకముహూర్తమందు ఖరాసురుడు ప్రతిష్ఠించెనట. అందులో కుడిచేతితో ప్రతిష్ఠించినస్థలము వెక్కాము, యెడమచేతితో ప్రతిష్ఠించినస్థలము ఏర్వనూరు, నోటితో ప్రతిష్ఠించినస్థలము కడుత్తురి, యనిచెప్పుదురు, యీతిరుణాపల్లి ష్టేషనుదరినున్న యోరొకుత్తాముగా రెండుమైళ్లదూరములో తిరునల్వేలియనియొకపట్న మున్నది, ఇక్కడ నన్లెపారే తిరునల్వేలేశ్వరుడు, శ్రీవేణువనేశ్వరుడని మూడుపేరులుగల స్వయంవ్యక్తశివునిస్థలము, 9 గోపురములు 9 ప్రాకారములు పెక్కుమంటపములు గలిగియున్నది, ఆచెంతనే శ్రీకాంతిమతీదేవియొక్కమందిరము మూడుప్రాకారములతోనున్నది, అందొకప్రాకారములో పుష్పవనమందున్న వసంతోత్సవమంటపము విశాలరమణీయముగానున్నది, యీవనమందే 3 కి-8 కు దళములుగల బిల్వవృక్షములున్నవి, రెండవప్రాకారములో స్వర్ణతీర్థమని చిత్రతీర్థమని సరస్సులునిర్మలముగానున్నవి, వీటిలో స్నానముచేసి తత్సమీపశతస్తంభ మంటపమందున్న గణపతిని కాంతిమతిని కుమారస్వామిని తత్పరివారదేవతలను సేవించి నెల్వాతస్వామివారిని సహగిరీశముగా సేవించుట యిక్కడియాచారమట.

ఇచ్చట గూడా నిత్యయాచారముగలదు వుత్సవాదులనుకూలముగా జరుగుచున్నవి, మిథునమాసములో స్వామివారికిని తులామాసములో అమ్మవారికిని బ్రహ్మోత్సవములు దివ్యముగా జరుగును, స్వామిగుడికి పడమరనాపూర్వమందు స్వామి యావిర్భవించినచోటికి బహుసన్నిహితమైన వెదురుపొదయున్నట్లా వున్నది. యీస్వామివారిమహిమ పాండ్యప్రభుకాలమందొకగొల్లవాడు రాజునకు రోజును పాలుతెచ్చియిచ్చుచున్నకాలములో నొక వెదురుపొద యెదుటనుండుటవలన కాలికిదెబ్బతగిలి పాలొలికిపోవుచుండగా వెదురు

గా మూడుదినములుచూచి నాల్గవనాడచ్చటికివచ్చి స్వప్నము పదేశించినగనుచెప్పినప్రకారము అట్లనే పాలొలికిపోవుటయేగాక కాలుకు కఠినమైనదెబ్బతగిలి రక్తము కట్టుకుండా స్రవించుట చూచి నీస్థలమందేమోయియున్నదని చూచుటకు త్రవ్వచుండగా రక్తమూర్తుడు లింగాకారముగా స్వామియావిర్భవించినంగాంచి కొలుగంది యీసంగతిపాండ్యరాజుతో విన్నవించగా నతండుమిగులనాశ్చర్యపడివచ్చి దర్శించి భక్తుడగునుక యీగోపురప్రాకారమంటపారామపుష్కరిణీసంపన్నములుగా నీమందిరములుకట్టించి వేణువనేశ్వరుడను నానొక శివలింగమును కాంతిమతీదేవిని పరివారదేవతలను భక్తులను ప్రతిష్ఠించి నూంచిరాబడిగలతాలూకా స్వామికిని అమ్మవారికిని సమర్పించెనని యిట్టివిశేషములు అనేకముగా స్థలపురాణమందున్నదనియు క్షేత్రవాసులనిరి.

౧ జయశంకర పార్వతీపతే మృడశంభో శశిఖండమండన
మదనాంతకభక్తవత్సలప్రియ కైలాసదయాసుధాంబుధే
౨ మహాదేవ దేవేశ దేవాదిదేవా స్మరారే పురారే యమారే హరేతి
బ్రువాణస్స్మరిష్యామి భక్త్యా భవంతం తతో మే దయాశీలదేవ ప్రసీద
౩ త్వదన్యశ్శరణ్యః ప్రపన్నస్య నేతి ప్రసీదస్మరన్నేవ హన్యాస్తు దైన్యమ్
నచేత్తే భవేద్భక్తవాత్సల్యహాని స్తతో మే దయాళో దయాం సన్నిధేహి
౪ అయం దానకాలస్త్వహం దానపాత్రం భవానేవ దాతా త్వద
న్యం నయాచే
భవద్భక్తిమేవస్థిరాం దేహిమహ్యం కృపాశీలశంభో కృతార్థోస్మితస్మాత్

తిరుచనాపల్లిజిల్లాస్థలము అనేకయాత్రికులు పోవుచు మొదలగువియున్నవి, యుకోండ్రైలుదిగి కొండపైని త్రిశిరఃప్రతిష్ఠితులైన శ్రీగణపతిని శ్రీమాతృభూతేశ్వరస్వామిని శ్రీసుగంధికుంతలాంబను సేవించుకొనిసమీపముగానున్న శ్రీరంగములో ప్రవేశించవలయును.

వేణువనేశ్వర తిరునల్వేలి క్షేత్రము.

సంపూర్ణము.

శ్లో॥ తస్మింశ్శృగౌతమక్షేత్రే ద్వీపమధ్యేమరుద్వృధాం
సేతేరంగేశ్వరస్సాక్షాత్సంతోషాద్దక్షిణాశిరః
స్వయంవ్యక్తంచదివ్యంచ తథార్షంసైద్ధమేవచ
మానుషంచేతిపంచైతే స్థానభేదాఃప్రకీర్తితాః॥

అన్నట్లు శ్రీరంగపట్టణము గౌతమక్షేత్రము.

ఇదేమధ్యరంగమట, అంత్యరంగమనంతశయనమట, ఆదిరంగము శ్రీరంగమట, యీమధ్యరంగము కావేరీమధ్యమందేయున్నది, కోవిలగోపుర ప్రాకారము లపకూలముగానున్నవి, అమ్మవారు శ్రీరంగనాయకి యీమెకు మంచి అలంకారములున్నవి, శ్రీవేంకటేశ్వరు లొకభాగమందున్నారు, ఆళ్వారులున్నారు, పూజాదికములు యథావిధిగానే జరుగుచున్నవి.

ఇచ్చటను మైసూరులోను చందనదారుఖండములు విక్రయింతురు.

వాటిభేదములు.

౧ మయూరియనునది కోసినభాగమందు నెమలిపురివంటి రేఖలుగలిగి మిక్కిలి పరిమళముతో నుండును, సీదిసీమకు రవానా చేయుదురు.

౨ పిశంగియనునది గంధమాతిగియున్నపుడు పచ్చనైయుండును ఇది మైసూరు మొదలైన మహారాజులకు పంపబడును.

౩ పతంగియనునది సర్వసాధారణముగా నానాదేశములకు వ్యాపించుచున్నదట.

౪ అగరుచందనము }
౫ రక్తచందనము } ఇవిన్నిసర్వత్రా వ్యాపించియున్నవనుట.

చందనందశభేదేన చతుర్విధముదాహృతం
శ్రేష్ఠంమలయజంతత్ర మధ్యమంయావనోద్భవం॥
అధమంబర్బరోద్భూతం దుష్టంపాంచాలసంభవం

చతుర్విధలక్షణములు.

మధువర్ణాంకటుశీతలంమలయజం శ్రేష్ఠంచతద్గ్రాధికం
ఆపీతచ్ఛవితిక్తశీతలగుణం తద్యావనంమధ్యమం
శ్వేతంచాద్రకవర్ణతాంకలయతే తచ్చాధమంబర్బరం
దుష్టంక్లిష్టవిగంధముష్ణమధురం పాంచాలదేశోద్భవం
యస్యచ్ఛేదేరుణస్నిగ్ధం శ్రాజేతిక్తంసుగంధిచ
పీతంఘర్షేసితంశోషే తచ్ఛ్రేష్ఠంచందనస్మృతం

శాకేతి క్తంశి సేవితం ఖండేక్తం తులాంగుళిః
గ్రంథికోటర సంయుక్తం షడ్వేధం గంధముత్తమమ్॥
ఇత్యాదివిశేషములన్నియు నున్నగల చందనము లిచ్చుటనుండెను॥
యాత్రాదర్పణము సర్వంబును సమాప్తము.
సర్వసన్మంగళాని భవంతు.



సత్యజ్ఞానానంద స్వరూపుడున్ను సర్వపరిపూర్ణుడున్ను అయిన

శ్రీ సర్వేశ్వరార్పణమస్తుమస్తు శ్రీరస్తు॥

౧ కాయేన వాచా మనసేంద్రియైర్వా బుద్ధ్యాత్మనా వా ప్రకృతేస్స్వభావాత్।
కరోమి యద్యత్సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామి॥
౨ యదక్షర పదభ్రష్టం మాత్రాహీనంతు యద్భవేత్।
తత్సర్వం క్షమ్యతాం దేవ నారాయణ నమోస్తుతే॥

సుజనవిధేయుండగు,

నా॥ సుబ్రహ్మణ్యముచే వ్రాయబడినది.

